# లోకల్ గైడ్

జాతీయ దినపత్రిక

LOCAL NEWS GOBAL FOCUS

LGTV

తెలంగాణ www.localguidenews.com RNI No:APBIL/2013/50718 ఆంధ్రప్రదేశ్



లోకల్ గైడ్ www.localguidenews.com తెలంగాణ

విలేకరులు కావలెను

సరికొత్త హంగులతో నూతన ఒరవడితో వెలువడుతున్న లోకల్ గైడ్ జాతీయ తెలుగు దినపత్రికలో పని చేయుటకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో జిల్లా ఇన్చార్జ్‌లు, స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గాల ఆర్సీలు మరియు మండలాల వారిగా రిపోర్టర్లు కావలెను. ADVERTISEMENT మేనేజర్లు కావలెను అనుభవము ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును సంప్రదించండి

8977761499/9110308094



ప్రచురణ :, తెలంగాణ | సంపుటి 12, | సంచిక 355, | పేజీలు -12 | బుధవారం - 29 - అక్టోబర్ - 2025 | వెల రూ.2/-

PUBILSHED FROM RANGAREDDY, HYDERABAD, circulated by Adilabad,Bhadradri Kothagudem,Hanumakonda. Jagtial,,Jangoan,Jayashankar Bhupalapally,Jogulamba Gadwal, Kamareddy,Karimnagar,Khammam, Kumuram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak ,Medchal Malkajgiri, Mulugu, Nagarkurnool,Nalgonda, Narayanpet, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal,


### 2016 లో ఒబామా హయాంలోనే
## ఈ ఒప్పందం నిలిపివేసిన పుతిన్

తాజాగా ఈ ఒప్పందాన్ని శాశ్వతంగా రద్దు చేస్తూ సంతకం



ఉక్రెయిన్ తో యుద్ధం విషయంలో పుతిన్ పై ట్రంప్ ఆగ్రహం

ట్రంప్ కు పుతిన్ షాక్..

ప్లుటోనియం ఒప్పందం రద్దు

2లో

### భారత్‌లో ఎస్‌జే-100 ప్యాసింజర్
## విమానాల తయారీకి ఒప్పందం

ఇక మన దేశంలోనే ఎస్‌జే-100 విమానాల తయారీ..



- రష్యా కంపెనీతో హెచ్ఏఎల్ చారిత్రక డీల్
- రష్యా విమానయాన సంస్థతో చేతులు కలిపిన హెచ్ఏఎల్
- మాస్కోలో ఎంఓయూపై సంతకాలు చేసిన ఇరు కంపెనీలు
- దేశీయంగా విమానయాన రంగానికి భారీ ఊతం లభించనుందని అంచనా

ఉడాన్ పథకానికి ఈ ఒప్పందం గేమ్ ఛేంజర్ అవుతుందని వెల్లడి

2లో

## ఘోర విమాన ప్రమాదం.. 12మంది దుర్మరణం



2లో

- విమాన ప్రమాదంలో మరణించిన 12 మంది ప్రయాణికులు పర్యాటకులు
- ప్రమాదానికి ఖచ్చితమైన కారణం ఇంకా నిర్ధారించబడినప్పటికీ, ప్రతికూల వాతావరణ పరిస్థితుల కారణంగా ఈ విషాదం చోటు చేసుకుందని స్థానిక మీడియా కథనాలు వెలుగులోకి



### మాజీ మంత్రి హరీశ్‌రావుకు
## పితృవియోగం

### సీఎం రేవంత్ సంతాపం

- బావతో అనుబంధాన్ని గుర్తుచేసుకున్న కేసీఆర్
- సోదరి లక్ష్మిని, ఇతర కుటుంబసభ్యులను ఓదార్చిన కేసీఆర్

2లో

# జూబ్లీహిల్స్ లో పోరు హోరాహోరీగా

## మూడు ప్రధాన పార్టీలు గెలుపు పైన ఫోకస్

- ★మంత్రులకు రేవంత్ బిగ్ టాస్క్, కొత్త టెన్షన్..!!
- ★సీటు నిలబెట్టుకొనేందుకు బీఆర్ఎస్ కొత్త వ్యూహాలను అమలు
- ★జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో గెలుపు ఇప్పుడు కాంగ్రెస్ కు ప్రతిష్ఠాత్మకంగా మారింది
- ★ప్రతీ ఇంటికి వెళ్లి ప్రచారం చేసే విధంగా మంత్రులను రంగంలోకి




హైదరాబాద్: ముఖ్యమంత్రి రేవంత్ కీలక నిర్ణయం తీసుకున్నారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో గెలుపు ఇప్పుడు కాంగ్రెస్ కు ప్రతిష్ఠాత్మకంగా మారింది. సీటు నిలబెట్టుకొనేందుకు బీఆర్ఎస్ కొత్త వ్యూహాలను అమలు చేస్తోంది. అటు బీజేపీ నేతలు నియోజకవర్గంలో పాదయాత్ర చేస్తున్నారు. ఈ ఎన్నిక వేళ సర్వే నివేదికలతో రేవంత్ తానే ప్రచారంలోకి దిగాలని డిసైడ్ అయ్యారు. కాగా.. మంత్రులకు కీలక బాధ్యతలు అప్పగించారు. బిగ్ టాస్క్ ఫిక్స్ చేసారు. ఈ నిర్ణయం ఇప్పుడు సంచలనంగా మిగతా..2లో

### రైతుల ఖాతాల్లో 5రోజుల్లోనే
## డబ్బులు జమ.. తీపి కబురు!

- పత్తి రైతులకు శుభవార్త చెప్పిన మంత్రి కొండా సురేఖ
- నాణ్యమైన పత్తిని తీసుకువచ్చి గరిష్ఠ ధర పొందాలన్న మంత్రి
- రైతులకు నేరుగా అకౌంట్ లో డబ్బులు
- రైతులకు ఇబ్బంది కలిగిస్తే చర్యలు





హైదరాబాద్: తెలంగాణ రాష్ట్రంలోని పత్తి రైతులకు శుభవార్త. కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ద్వారా తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పత్తి కొనుగోలు చేయడానికి పత్తి కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఇక పత్తి రైతులు కపాస్ కిసాన్ యాప్ ద్వారా నమోదు చేసుకొని స్లాట్ బుక్ చేసుకుని పత్తిని విక్రయించాలని, కేంద్ర ప్రభుత్వం పత్తికి మంచి గిట్టుబాటు ధరను ఇస్తుందని ఇప్పటికే రాష్ట్రంలో మిగతా..2లో



## మూసీ నది సుందరీకరణ ప్రాజెక్ట్ లో కీలక ముందడుగు

- 734.07 భూమిని మూసీ రివర్‌ఫ్రంట్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ కు బదలాయించేందుకు సిద్ధం
- ప్రభుత్వ నిర్ణయంతో మూసీ రివర్‌ఫ్రంట్ డెవలప్ మెంట్ ప్రాజెక్ట్ పనులు మరింత వేగవంతం
- మూసీ నది సుందరీకరణతోపాటు రివర్ ఫ్రంట్ కారిడార్ అభివృద్ధిని చేపట్టనుంది రాష్ట్ర ప్రభుత్వం

2లో

### జిల్లాల విభజనను
## సరిదిద్దాల్సిన అవసరం ఉంది

- ➢జిల్లాల పునర్విభజనపై సీఎం చంద్రబాబు సమీక్ష.. సరిదిద్దాలని నిర్ణయం
- ➢గత ప్రభుత్వ నిర్ణయాన్ని మార్చనున్న కూటమి సర్కారు
- ➢జిల్లాల పునర్విభజనపై కసరత్తు
- ➢గత ప్రభుత్వ విభజన అశాస్త్రీయంగా జరిగిందన్న ముఖ్యమంత్రి
- ➢ఇప్పటికే ప్రజాసంఘాల నుంచి వినతులు స్వీకరించిన ఉప సంఘం

అమరావతి: ఆంధ్రప్రదేశ్‌లో జిల్లాల పునర్ వ్యవస్థీకరణ ప్రక్రియపై రాష్ట్ర ప్రభుత్వం దృష్టి సారించింది. గత ప్రభుత్వ హయాంలో జరిగిన జిల్లాల విభజన అశాస్త్రీయంగా ఉందని భావిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు, దానిని సరిదిద్దే చర్యలకు ఉపక్రమించారు.



ఈ అంశంపై మంగళవారం ఆయన మంత్రివర్గ ఉప సంఘంతో ఉన్నత స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ కీలక సమావేశానికి ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌తో పాటు, జిల్లాల పునర్విభజనపై ఏర్పాటు చేసిన మంత్రివర్గ మిగతా..2లో

### లీడర్ల నుంచి కేడర్ వరకు ప్రతి ఒక్కరూ
# ప్రజలకు అందుబాటులో ఉండాలి

- మంత్రులు, ఎమ్మెల్యేలతో చంద్రబాబు సమీక్ష.. సహాయక చర్యలకు పిలుపు
- మొంథా తుపానుపై ఎన్డీయే నేతలతో సీఎం చంద్రబాబు టెలికాన్ఫరెన్స్
- నేడు ప్రజలకు అండగా ఉండాలని పార్టీ శ్రేణులకు పిలుపు
- రాత్రికి మచిలీపట్నం-కళింగపట్నం మధ్య తీరం దాటే అవకాశం
- కృష్ణా, పశ్చిమ గోదావరి, కోనసీమ, ఏలూరు జిల్లాల్లో భారీ వర్ష సూచన
- సహాయక చర్యల కోసం ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ బృందాల మోహరింపు





వివరాలు 2లో..

అమరావతి: రాష్ట్రంపైకి దూసుకొస్తున్న మొంథా తుపాను నేపథ్యంలో ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రభుత్వ యంత్రాంగాన్ని, ఎన్డీయే కూటమి శ్రేణులను అప్రమత్తం చేశారు. ఆయన ఎన్డీయే కూటమికి చెందిన మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఇతర ముఖ్య నేతలతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. తుపాను ప్రభావిత ప్రాంతాల్లో నేడు, నేడు అప్రమత్తంగా ఉండి, ప్రజలకు అన్ని విధాలా సహాయ సహకారాలు అందించాలని ఆయన పిలుపునిచ్చారు. లీడర్ల నుంచి కేడర్ వరకు ప్రతి ఒక్కరూ ప్రజలకు అందుబాటులో ఉండాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ప్రస్తుతం ఉన్న సమాచారం ప్రకారం మొంథా తుపాను కాకినాడకు 270 కిలోమీటర్ల దూరంలో కేంద్రీకృతమై ఉందని, గంటకు 15 కిలోమీటర్ల వేగంతో తీరం వైపు పయనిస్తోందని సీఎం వివరించారు.



### అప్రమత్తమైన ప్రభుత్వం..

- ఆర్టీజీఎస్ నుంచి మంత్రి లోకేశ్ సమీక్ష
- మొంథా తుపానుపై ఆర్టీజీఎస్ నుంచి మంత్రి లోకేశ్ సమీక్ష
- సమీక్షలో పాల్గొన్న హోంమంత్రి అనిత, ఉన్నతాధికారులు
- ఎలాంటి పరిస్థితినైనా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలని ఆదేశం
- తుపాను ప్రభావంతో పలు జిల్లాల్లో కురుస్తున్న వర్షాలు
- సహాయక చర్యల్లో పాల్గొనాలని కూటమి శ్రేణులకు పిలుపు

2లో

## కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు గుడ్ న్యూస్..

- ఈ వేతన సంఘం 18 నెలల్లోపు తన సిఫార్సులను కేబినెట్ ముందు పెట్టనుంది
- జనవరి 1, 2026 నుంచి అమలు చేసే దిశగా ప్రయత్నాలు
- 5 మిలియన్ల కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు, 6.9 మిలియన్ల పెన్షనర్లకు ప్రయోజనం చేకూరుతుంది

### 8వ వేతన సంఘానికి
## కేబినెట్ ఆమోదం



వివరాలు 2లో..

ఢిల్లీ: కేంద్ర ప్రభుత్వం ఉద్యోగులకు గుడ్ న్యూస్ చెప్పింది. తాజాగా కేంద్ర కేబినెట్ 8వ వేతన సంఘానికి ఆమోదం తెలిపింది. 8వ వేతన సంఘం అమలు కోసం ఇప్పటికే కేబినెట్ ఛైర్‌పర్సన్‌ను ఎంపిక చేసింది. దీనికి ఛైర్‌పర్సన్‌గా సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి రంజనా ప్రకాష్ దేశాయ్ నియమితులయ్యారు. అలాగే 8వ కేంద్ర వేతన సంఘం అన్ని నిబంధనలను మంత్రివర్గం ఆమోదించింది. ఈ వేతన సంఘం 18 నెలల్లోపు తన సిఫార్సులను కేబినెట్ ముందు పెట్టనుంది. దీని ఆధారంగా 8వ వేతన సంఘం అమలు చేస్తారు.

### తరుముకొస్తున్న
## 'మొంథా' తీవ్ర తుపాను..

### పవన్ కల్యాణ్ తో కలిసి సీఎం చంద్రబాబు సమీక్ష

- ప్రభావిత ప్రాంతాల్లో నిరంతర పర్యవేక్షణకు అధికారులకు ఆదేశాలు
- అర్ధరాత్రి కాకినాడ సమీపంలో తుపాను తీరం దాటే అవకాశం
- డ్రోన్ల ద్వారా ముంపు ప్రాంతాలను గుర్తించి తక్షణ చర్యలు చేపట్టాలని సూచన
- ఇప్పటికే 43 వేల హెక్టార్లలో పంట నీట మునిగినట్లు అంచనా
- రహదారులకు అడ్డంకులు లేకుండా చూడాలని అధికారులకు పవన్ కల్యాణ్ ఆదేశం



అమరావతి: బంగాళాఖాతంలో ఏర్పడిన మొంథా తీవ్ర తుపాను కోస్తాంధ్ర తీరంవైపు దూసుకొస్తున్న నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం సహాయక చర్యలపై పూర్తిస్థాయిలో మిగతా..2లో

# రైతుల ఖాతాల్లో 5రోజుల్లోనే డబ్బులు జమ.. తీపి కబురు!

మొదటి పేజి తరువాయి

పత్తి రైతులకు శుభవార్త చెప్పిన మంత్రి కొండా సురేఖ

ఇదే క్రమంలో తాజాగా రాష్ట్ర అటవీ పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ కూడా పత్తి రైతులకు శుభవార్త చెప్పారు. వరంగల్ ఎనుమాముల వ్యవసాయ మార్కెట్లో సోమవారం నాడు పత్తి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఆమె రైతులు సిసిఐ ద్వారా ఏర్పాటు చేసిన పత్తి కొనుగోలు కేంద్రంలో పత్తిని విక్రయించుకోవాలని సూచించారు.పత్తిని విక్రయించిన ఐదు రోజుల్లోనే రైతులు ఖాతాలలో డబ్బులు జమ అవుతాయని కొండా సురేఖ తీపి కబురు చెప్పారు.

నాణ్యమైన పత్తిని తీసుకువచ్చి గరిష్ట ధర పొందాలన్న మంత్రి

రైతు సంతోషంగా ఉంటేనే దేశం సంతోషంగా ఉంటుందని పేర్కొన్న ఆమె, రైతులు నాణ్యమైన పత్తిని తీసుకువచ్చి గరిష్ట ధరను పొందాలని మంత్రి కొండా సురేఖ సూచించారు. ఎనుమాముల మార్కెట్ కు వచ్చిన ప్రతి పత్తిబస్తాను కొనుగోలు చేస్తామని, రైతులు ఎటువంటి ఆందోళన చెందవలసిన అవసరం లేదని మంత్రి కొండా సురేఖ సూచించారు. తేమను దృష్టిలో పెట్టుకొని ధర నిర్ణయించడం వల్ల, ప్రేమ కారణంగా రైతులు నష్టపోకుండా ఉండేవిధంగా కమిటీ వేసినట్టు ఆమె తెలిపారు.

రైతులకు నేరుగా అకౌంట్ లో డబ్బులు

పత్తిని విక్రయించే రైతుకు మూడు నుండి ఐదు రోజుల్లోనే సంబంధిత రైతు బ్యాంకు అకౌంట్ లో నేరుగా డబ్బులు అవుతాయని కొండ సురేఖ అన్నారు. రైతు సంక్షేమం కోసం రాష్ట్రంలో 24 గంటలు నాణ్యమైన విద్యుత్ సరఫరా చేస్తున్నామన్నారు. రేవంత్ రెడ్డి సారధ్యంలో రైతు రుణమాఫీ చేసిన ఘనత తమ ప్రభుత్వానికి దక్కుతుందని కొండా సురేఖ అన్నారు.

రైతులకు ఇబ్బంది కలిగిస్తే చర్యలు

సన్న వడ్లకు 500 రూపాయల బోనస్ ఇస్తున్నామని, వడ్లు కొనుగోలు చేసిన 48 గంటల్లో రైతులకు డబ్బులు జమ అవుతున్నాయని మంత్రి కొండా సురేఖ అన్నారు. అటు అధికారులకు కూడా రైతులకు ఇబ్బంది కలుగకుండా ఉండేలా పత్తి కొనుగోలు చేయాలని సూచించారు. ఇక తేమ పేరుతో రైతులను ఇబ్బందులు పెట్టాలని చూస్తే ప్రభుత్వ ఉపేక్షించదని, రైతులు కూడా పొలాల వద్దనే తేమశాతం పరిశీలించుకునేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎవరైనా రైతులకు నష్టం చేయాలని చూస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# జిల్లాల విభజనను సరిదిద్దాల్సిన అవసరం ఉంది

మొదటి పేజి తరువాయి

ఈ కీలక సమావేశానికి ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌తో పాటు, జిల్లాల పునర్విభజనపై ఏర్పాటు చేసిన మంత్రివర్గ ఉప సంఘం సభ్యులు హాజరయ్యారు. మంత్రులు అనగాని సత్యప్రసాద్, నారాయణ, నాదెండ్ల మనోహర్, సత్యకుమార్ యాదవ్, వంగలపూడి అనిత, నిమ్మల రామానాయుడు, బీసీ జనార్థన్ రెడ్డి ఈ భేటీలో పాల్గొన్నారు. గత ప్రభుత్వం చేపట్టిన జిల్లాల విభజన అశాస్త్రీయ పద్ధతిలో జరిగిందని, దానివల్ల పరిపాలనాపరమైన ఇబ్బందులతో పాటు ప్రజలు కూడా అసౌకర్యానికి గురవుతున్నారని ముఖ్యమంత్రి చంద్రబాబు అభిప్రాయపడ్డారు. ఈ విభజనను తక్షణమే సరిదిద్దాల్సిన ఆవశ్యకత ఉందని ఆయన స్పష్టం చేశారు. ఇప్పటికే ఈ అంశంపై మంత్రివర్గ ఉప సంఘం పలుమార్లు సమావేశమైంది. జిల్లాల సరిహద్దుల మార్పులకు సంబంధించి వివిధ వర్గాలు, ప్రజాసంఘాల నుంచి వచ్చిన వినతులను, అభ్యంతరాలను స్వీకరించి నివేదిక సిద్ధం చేస్తోంది. ఈ సమావేశంలో ఉప సంఘం ఇప్పటివరకు జరిపిన కసరత్తును ముఖ్యమంత్రికి వివరించినట్లు సమాచారం. ప్రజాభిప్రాయాన్ని గౌరవిస్తూ, శాస్త్రీయంగా, పరిపాలనకు సౌలభ్యంగా ఉండేలా కొత్త సరిహద్దులను నిర్ణయించాలని సీఎం సూచించినట్లు తెలుస్తోంది. ఉప సంఘం నివేదిక ఆధారంగా ప్రభుత్వం త్వరలోనే జిల్లాల పునర్విభజనపై తుది నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది.

# తరుముకొస్తున్న 'మొంథా' తీవ్ర తుపాను..

## పవన్ కల్యాణ్ తో కలిసి సీఎం చంద్రబాబు సమీక్ష

మొదటి పేజి తరువాయి

రాష్ట్ర ప్రభుత్వం సహాయక చర్యలపై పూర్తిస్థాయిలో దృష్టి సారించింది. తుపాను ప్రభావిత ప్రాంతాలను నిరంతరం పర్యవేక్షిస్తూ, ఎలాంటి ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా చూడాలని ముఖ్యమంత్రి చంద్రబాబు మంత్రులను, అధికారులను ఆదేశించారు. భారీ వర్షాల కారణంగా వాగులు ఆకస్మికంగా పొంగిపొర్లే ప్రమాదం ఉన్న ప్రాంతాల్లో మరింత అప్రమత్తంగా ఉండాలని స్పష్టం చేశారు. మంగళవారం అమరావతిలోని ఆర్టీజీఎస్ కేంద్రం నుంచి డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌తో కలిసి మొంథా తుపాను ప్రభావం, ప్రభుత్వ సన్నద్ధతపై ఆయన ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు.

తీరం దాటే ప్రాంతంపై ప్రత్యేక దృష్టి

ప్రస్తుతం మొంథా తుపాను అత్యంత వేగంగా తీరానికి సమీపిస్తోందని, ఈ అర్ధరాత్రికి కాకినాడకు దక్షిణంగా తీరాన్ని దాటే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. ఇప్పటికే కాకినాడ, మచిలీపట్నం, విశాఖపట్నం సహా పలు తీర ప్రాంతాల్లో భారీ వర్షాలు, తీవ్రమైన గాలులు వీస్తున్నాయని తెలిపారు. దీనిపై స్పందించిన చంద్రబాబు, తుపాను తీరం దాటే అవకాశం ఉన్న కాకినాడ పరిసర ప్రాంతాలకు తక్షణమే మరిన్ని ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ బృందాలను తరలించాలని ఆదేశించారు. మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా యంత్రసామాగ్రి, కమ్యూనికేషన్ పరికరాలు, అత్యవసర బృందాలను సిద్ధంగా ఉంచుకోవాలని సూచించారు. గడచిన అనుభవాలను, ముఖ్యంగా హుద్‌హుద్ తుపాను సృష్టించిన విధ్వంసాన్ని గుర్తుచేసుకుంటూ, అప్పటి స్ఫూర్తితో కేవలం నాలుగు రోజుల్లోనే ప్రజలను గట్టెక్కించామని, అదే పట్టుదలతో ఇప్పుడు పనిచేయాలని పిలుపునిచ్చారు.

గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు ఎంత విస్తీర్ణంలో నీరు నిలిచింది, ఏయే వాగులు పొంగే ప్రమాదం ఉందో కచ్చితమైన అంచనాలు రూపొందించాలని సీఎం ఆదేశించారు. గ్రామ, వార్డు సచివాలయాల ద్వారా క్షేత్రస్థాయి నుంచి ఎప్పటికప్పుడు సమాచారం తెప్పించుకుని, లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని సూచించారు. ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాలో సోమవారం నుంచి భారీ వర్షాలు నమోదవుతున్నందున ఎర్రకాలువకు ఎగువ నుంచి ఆకస్మిక వరద ప్రవాహం వచ్చే ప్రమాదం ఉందని, ఆ ప్రాంతంలో అధికార యంత్రాంగం పూర్తి సన్నద్ధంగా ఉండాలని స్పష్టం చేశారు.

డ్రోన్లతో పర్యవేక్షణ, తక్షణ పునరుద్ధరణ

తుపాను ప్రభావంతో ఇప్పటివరకు రాష్ట్రవ్యాప్తంగా 43 వేల హెక్టార్లలో పంట నీట మునిగిందని అధికారులు సీఎం దృష్టికి తీసుకెళ్లారు. ముఖ్యంగా కోనసీమ, ప్రకాశం, నంద్యాల, కడప, తూర్పుగోదావరి జిల్లాల్లో పంట నష్టం ఎక్కువగా ఉందని వివరించారు. ఈ సందర్భంగా పంట నష్టం వివరాలను రైతులు నేరుగా ప్రభుత్వానికి పంపేలా వ్యవసాయ శాఖ రూపొందించిన యాప్‌లో మార్పులు చేయాలని సీఎం సూచించారు. డ్రోన్ల ద్వారా ముంపు ప్రాంతాలను, గాలుల కారణంగా కూలిపోయిన చెట్లు, విద్యుత్ స్తంభాలు, టవర్లను గుర్తించి తక్షణమే పునరుద్ధరణ చర్యలు చేపట్టాలని ఆదేశించారు. తుపాను ప్రభావిత జిల్లాల్లోని 1.92 కోట్ల మందికి మొబైల్ ఫోన్ల ద్వారా హెచ్చరిక సందేశాలు పంపామని, 2,703 జనరేటర్లను సిద్ధం చేశామని అధికారులు తెలిపారు. అత్యవసర కమ్యూనికేషన్ కోసం పోలీస్ శాఖ 81 టవర్లతో వైర్‌లెస్ వ్యవస్థను ఏర్పాటు చేసిందని వివరించారు. ఈ సందర్భంగా ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ మాట్లాడుతూ.. తుపాను కారణంగా రోడ్లపై చెట్లు, స్తంభాలు కూలిపోయి గ్రామాలకు రాకపోకలు నిలిచిపోకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. మరోవైపు... అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలతో తాను ఎప్పటికప్పుడు మాట్లాడుతున్నానని, యంత్రాంగమంతా క్షేత్రస్థాయిలో ఉందని మంత్రి నారా లోకేశ్ సీఎంకు తెలిపారు. రాయలసీమలో ప్రస్తుతం వర్షాలు లేనందున కృష్ణా నది ప్రవాహాలను అక్కడి చెరువులకు మళ్లించి, ఒక్క టీఎంసీ నీటిని కూడా వృథా చేయవద్దని జలవనరుల శాఖ అధికారులకు చంద్రబాబు సూచించారు. ఈ సమీక్షలో మంత్రులు అనిత, నారాయణ, అనగాని సత్యప్రసాద్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్, డీజీపీ హరీశ్ కుమార్ గుప్తా, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# అప్రమత్తమైన ప్రభుత్వం.. ఆర్టీజీఎస్ నుంచి మంత్రి లోకేశ్ సమీక్ష

అమరావతి: మొంథా తుపాను తీవ్రత దృష్ట్యా రాష్ట్ర ప్రభుత్వం అప్రమత్తమైంది. విద్యా, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ సచివాలయంలోని ఆర్టీజీఎస్ (రియల్ టైమ్ గవర్నెన్స్ సొసైటీ) కేంద్రం నుంచి పరిస్థితిని సమీక్షిస్తున్నారు. ఈ సమీక్షలో హోంమంత్రి వంగలపూడి అనిత, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. తుపానును ఎదుర్కొనేందుకు తీసుకోవాల్సిన చర్యలపై మంత్రి లోకేశ్ అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేశారు. మొంథా తీవ్ర తుపాను ప్రభావంతో రాష్ట్రంలోని పలు జిల్లాల్లో వర్షాలు కురుస్తున్నాయని అధికారులు మంత్రి లోకేశ్‌కు వివరించారు. తుపాను ఏ ప్రాంతంలో తీరం దాటే అవకాశం ఉందనే వివరాలను లోకేశ్ ఆరా తీశారు. అలాగే, నిన్నటి నుంచి వివిధ జిల్లాల్లో నమోదైన వర్షపాతం లెక్కలను అడిగి తెలుసుకున్నారు. పరిస్థితిని ఎప్పటికప్పుడు అంచనా వేస్తూ, ఎలాంటి విపత్కర పరిస్థితులనైనా ఎదుర్కొనేందుకు యంత్రాంగం సర్వసన్నద్ధంగా ఉండాలని మంత్రి లోకేశ్ అధికారులను ఆదేశించారు. తుపాను ప్రభావిత ప్రాంతాల్లో కూటమి నేతలు, కార్యకర్తలు ప్రజలకు అందుబాటులో ఉంటూ అవసరమైన సహాయక చర్యలు చేపట్టాలని ఆయన పిలుపునిచ్చారు. తుపాను వల్ల పంటలకు వాటిల్లే నష్టంపై కూడా మంత్రి ఆరా తీశారు. ముఖ్యంగా కోనసీమ జిల్లాలో ఉద్యాన పంటలకు తీవ్ర నష్టం వాటిల్లే ప్రమాదం ఉందని అధికారులు మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. ప్రభుత్వ యంత్రాంగం పూర్తి అప్రమత్తంగా ఉండి, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని లోకేశ్ స్పష్టం చేశారు.

# 8వ వేతన సంఘానికి కేబినెట్ ఆమోదం

మొదటి పేజి తరువాయి

జనవరి 1, 2026 నుంచి అమలు

8వ వేతన సంఘానికి సంబంధించి కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ మాట్లాడుతూ.. ఈ సిఫార్సులు జనవరి 1, 2026 నుంచి అమలు చేసే దిశగా ప్రయత్నాలు జరుగుతున్నాయి. దీనివల్ల 5 మిలియన్ల కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు, 6.9 మిలియన్ల పెన్షనర్లకు ప్రయోజనం చేకూరుతుందని చెప్పారు. 8వ కేంద్ర వేతన సంఘం తాత్కాలిక సంస్థగా ఉంటుంది. ఇందులో ఛైర్‌పర్సన్, పార్ట్‌టైమ్ సభ్యుడు, సభ్య-కార్యదర్శి ఉంటారు. కమిషన్ ఏర్పడిన తేదీ నుంచి 18 నెలల్లోపు తన నివేదిక, సిఫార్సులను కేబినెట్‌కు సమర్పిస్తుంది. ఈ సిఫార్సుల ఆధారంగా 8వ వేతన సంఘం దేశవ్యాప్తంగా అమలు చేస్తారు.

### వేతన సంఘం ఏం చేస్తుందంటే..

8వ కేంద్ర వేతన సంఘం తన నివేదికను సమర్పించేటప్పుడు అన్ని విషయాలపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటుంది. దేశ ఆర్థిక పరిస్థితి ఎలా ఉంటుంది, అభివృద్ధి వ్యయం, సంక్షేమ చర్యలకు తగిన వనరులు అందుబాటులో ఉన్నాయా, నాన్-కంట్రిబ్యూటరీ పెన్షన్ పథకాలకు నిధులు ఎన్ని ఖర్చు అవుతున్నాయి, కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థలు, ప్రైవేట్ ఉద్యోగులకు లభించే జీత భత్యాలు, ప్రయోజనాలు పని పరిస్థితులు వంటి అంశాలపై దృష్టి పెడుతుంది. ప్రస్తుతం దేశంలో 7వ వేతన సంఘం అమలులో ఉంది. దీని ఆధారంగా సంవత్సరానికి రెండుసార్లు కరువు భత్యం చెల్లిస్తున్నారు. కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు కరువు భత్యం ప్రస్తుతం 58 శాతంగా అమలులో ఉంది. సాధారణంగా వేతన కమిషన్ల సిఫార్సులు ప్రతి 10 ఏళ్లకు ఒకసారి అమలు చేస్తారు. అందువల్ల 8వ వేతన కమిషన్‌ను జనవరి 2026 నాటికి అమలు చేయవచ్చని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. జనవరి నాటికి సిఫార్సులు అమలు అవుతాయని కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ ఆశాభావం వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల జీతాలు, ఇతర ప్రయోజనాలలో అవసరమైన మార్పులను సమీక్షించి సిఫార్సు చేయడానికి ప్రభుత్వం 2025 జనవరిలో 8వ కేంద్ర వేతన కమిషన్ ఏర్పాటును ప్రకటించింది.

# లీడర్ల నుంచి కేడర్ వరకు ప్రతి ఒక్కరూ ప్రజలకు అందుబాటులో ఉండాలి

మొదటి పేజి తరువాయి

రాత్రికి తీవ్ర తుపానుగా బలపడి మచిలీపట్నం - కళింగపట్నం మధ్య తీరం దాటే అవకాశం ఉందని తెలిపారు. దీని ప్రభావంతో ముఖ్యంగా కృష్ణా, పశ్చిమ గోదావరి, కోనసీమ, ఏలూరు జిల్లాల్లో అతి భారీ వర్షాలు కురిసే ప్రమాదం ఉందని హెచ్చరించారు. ప్రభుత్వం అన్ని రకాల చర్యలు తీసుకుంటోందని చంద్రబాబు భరోసా ఇచ్చారు. "ప్రాణ నష్టాన్ని పూర్తిగా నివారించడంతో పాటు, ఆస్తి నష్టాన్ని తగ్గించడమే మన లక్ష్యం. పరిస్థితి తీవ్రతను బట్టి ప్రజలకు రియల్ టైంలోనే మొబైల్ ఫోన్లకు సందేశాలు పంపిస్తున్నాం. పంటలను ముంపు నుంచి కాపాడేందుకు తీసుకోవాల్సిన చర్యలపై అధికారులకు ఇప్పటికే సూచనలు చేశాం" అని ఆయన తెలిపారు. ఎన్డీయే కార్యకర్తలు స్వచ్ఛంద సేవకులుగా ముందుకు వచ్చి ప్రభుత్వ సహాయక చర్యల్లో భాగస్వాములు కావాలని కోరారు. తుపాను సహాయక చర్యల కోసం ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ బృందాలను క్షేత్రస్థాయిలో మోహరించినట్లు సీఎం వెల్లడించారు. వైద్య శిబిరాలు ఏర్పాటు చేస్తున్నామని, ఎక్కడైనా చెట్లు, విద్యుత్ స్తంభాలు కూలినా యుద్ధ ప్రాతిపదికన తొలగించేందుకు ఏర్పాట్లు చేశామన్నారు. సముద్రంలోకి వేటకు వెళ్లిన మత్స్యకారులందరినీ వెనక్కి రప్పించామని, వృద్ధులు, గర్భిణులు, చిన్న పిల్లలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని ఆదేశించారు. గతంలో తిత్లీ, హుద్‌హుద్ వంటి పెను తుపానులను సమర్థవంతంగా ఎదుర్కొన్నామని, అదే స్ఫూర్తితో ఇప్పుడు కూడా పనిచేయాలని సూచించారు. అవసరమైతే కేంద్ర ప్రభుత్వం సహాయం కూడా కోరతామని చంద్రబాబు స్పష్టం చేశారు.

# జూబ్లీహిల్స్ లో పోరు హోరా హోరీగా

మొదటి పేజి తరువాయి

ఈ నిర్ణయం ఇప్పుడు సంచలనంగా మారింది. జూబ్లీహిల్స్ లో ఇప్పుడు పోరు హోరా హోరీగా మారుతోంది. మూడు ప్రధాన పార్టీలు గెలుపు పైన ఫోకస్ చేసాయి. ఎప్పటికప్పుడు గ్రౌండ్ రిపోర్ట్స్ తెప్పించుకుంటూ.. అవసరమైన మార్పులను చేసుకుంటూ ముందుకు వెళ్తున్నాయి. తాజాగా సీఎం రేవంత్. కాంగ్రెస్ పార్టీ నేతలతో జూబ్లీహిల్స్ బై పోల్ పైన కీలక భేటీ నిర్వహించారు. ఎక్కడా ఎలాంటి పొరపాటు లేకుండా ప్రతీ డివిజన్.. ప్రతీ ఇంటికి వెళ్లి ప్రచారం చేసే విధంగా మంత్రులను రంగంలోకి దించారు. ఈ మేరకు డివిజన్ల వారీగా మంత్రులకు బాధ్యతలు అప్పగించారు. ఒక్కో డివిజన్ కు ఇద్దరు మంత్రులను బాధ్యులను చేసారు. అందులో భాగంగా యూసఫ్ గూడా కు ఉత్తమ్, పొన్నంకు బాధ్యతలు కేటాయించారు. షేక్ పేట- వివేక, కొండా సురేఖ.. రహ్మత్ నగర్ - కోమటిరెడ్డి, పొంగులేటి.. సోమాజీగూడ- శ్రీధర్ బాబు, అడ్లూరి లక్ష్మణ్, ఎర్రగడ్డ- దామోదర్ రాజనర్సింహ, జూపల్లి.. వెంగళరావు నగర్ - తుమ్మల, వాకిటి శ్రీహరి.. బోరబండ - సీతక్క, ఎంపీ మల్లురవిని బరిలోకి దించారు. అదే విధంగా పలు కార్పోరేషన్ల ఛైర్మన్లు ప్రచారం నిర్వహిస్తున్నారు. రేవంత్ సైతం రోడ్ షోల్లో పాల్గొననున్నారు. రెండేళ్ల కాంగ్రెస్ పాలన తరువాత గ్రేటర్ పరిధిలో జరుగుతున్న ఎన్నిక కావటంతో గెలిచి తమ బలం నిరూపించుకోవాలని రేవంత్ భావిస్తున్నారు. అదే విధంగా మంత్రులకు తమకు కేటాయింపు చేసిన డివిజన్లలో మెజార్టీ బాధ్యతలు అప్పగించటంతో వారిలో టెన్షన్ పెరుగుతోంది. మంత్రులకు అప్పగించిన టాస్క్ ఆధారంగా వారిపైన భవిష్యత్ నిర్ణయాలు ఉండే అవకాశం ఉందని పార్టీ నేత ల సమాచారం. జూబ్లీహిల్స్ తరువాత స్థానిక సంస్థల ఎన్నికలు..గ్రేటర్ ఎన్నికలు ఉండటంతో ఇప్పుడు రేవంత్ టీం ఇక్కడ ఎలాంటి ఫలితం సాధిస్తుందనేది ఉత్కంఠగా మారుతోంది.

## సుందిళ్ల, అన్నారం, మేడిగడ్డ బ్యారేజీల పరిస్థితిపై సీఎం సమీక్ష..

హైదరాబాద్: తుమ్మిడిహట్టి దగ్గర చేపట్టాల్సిన ప్రాజెక్టుపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి (మంగళవారం) రాష్ట్ర సచివాలయంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమీక్షలో అధికారులకి సీఎం పలు కీలక సూచనలు చేశారు. తుమ్మిడిహట్టి నుంచి సుందిళ్ల వరకు 80టీఎంసీల నీటిని తరలించేందుకు.. ప్రణాళికలు సిద్ధం చేయాలని ఆదేశించారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాకు సాగు, తాగు నీరు అందించాలని మార్గనిర్దేశం చేశారు. తుమ్మిడిహట్టి దగ్గర పాత పనులను ఉపయోగించుకుంటూ.. అంచనాలను తయారు చేయాలని సీఎం సూచించారు. సుందిళ్లకి రిపేర్ చేసి వినియోగంలోకి తీసుకొచ్చి శ్రీపాద ఎల్లంపల్లికి నీటిని తీసుకువచ్చేందుకు అవసరమైన ప్రణాళికలు, అంచనాలు సిద్ధం చేయాలని ఆజ్ఞాపించారు సీఎం రేవంత్‌రెడ్డి.

### సీఆర్ పాటిల్ లేఖపై చర్చ..

అలాగే, కేంద్ర జలశక్తి శాఖ మంత్రి సీఆర్ పాటిల్‌కి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఇటీవల లేఖ రాశారు. ఈ లేఖపై జరిగిన సమీక్షలో ఉన్నతాధికారులతో రేవంత్‌రెడ్డి చర్చించారు. సీఆర్ పాటిల్‌కి తాను రాసిన లేఖలో ప్రస్తావించిన అంశాలను అధికారులకు వివరించారు సీఎం. తుమ్మిడిహట్టిపై ఏ విధంగా ముందుకెళ్లాలనే అంశంపై అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ లేఖలో పేర్కొన్న ప్రాజెక్టులకు సంబంధించి ప్రాజెక్టుల వారీగా అధ్యయనం చేసి పూర్తిస్థాయి నివేదికలను తయారు చేయాలని అధికారులను ఆదేశించారు సీఎం రేవంత్‌రెడ్డి. తెలంగాణ రాష్ట్రంలోని అన్ని డ్యామ్‌లపై స్టేటస్ రిపోర్ట్ తయారు చేయాలని సూచించారు. సుందిళ్ల, అన్నారం, మేడిగడ్డ బ్యారేజీల పరిస్థితిపైనా సీఎం చర్చించారు. బ్యారేజీల రిపేర్లకు అవసరమైన ప్రణాళికలు సిద్ధం చేయాలని, ఇందుకు సంబంధిత ఏజెన్సీలే బాధ్యత వహించేలా చూడాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఆయా ప్రాజెక్టుల వారీగా పూర్తిస్థాయి నివేదికల ఆధారంగా తదుపరి తీసుకోవాల్సిన చర్యలపై నవంబర్ రెండో వారంలో మరోసారి సమీక్షా సమావేశం నిర్వహించాలని సీఎం రేవంత్‌రెడ్డి నిర్ణయించారు.

## నిర్వాసిత రైతులకు ఎకరాకు రూ. 25 లక్షలు ఇవ్వాలి: కవిత

జడ్చర్ల: ఉదండాపూర్ నిర్వాసిత రైతులకు ఎకరాకు రూ. 25 లక్షలు ఇవ్వాలని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత డిమాండ్ చేశారు. పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టులో భాగమైన ఉదండాపూర్ రిజర్వాయర్ ను మంగళవారం ఆమె సందర్శించారు. ఈ సందర్భంగా ఉదండాపూర్ నిర్వాసిత రైతులతో ఏర్పాటు చేసిన సమావేశంలో కవిత పాల్గొని మాట్లాడారు. భూ నిర్వాసితులకు ఏ రోజు ప్రభుత్వం పరిహారం చెల్లిస్తుందో ఆనాటి రేటు కట్టి ఇవ్వాలని చెప్పారు. 2021 నాటికే కటాఫ్ పెట్టటం సరికాదని.. పరిహారం ఇచ్చే నాటికి 18 ఏళ్లు నిండిన వారందరికీ ఇవ్వాల్సిందేనని అన్నారు. తప్పు బీఆర్ఎస్ చేసిందా? కాంగ్రెస్ చేసిందా? అని కాదని.. ఇక్కడ ప్రజలు నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజలకు మంచి జరగాలని మాత్రమే తాను ఆలోచిస్తున్నట్లు చెప్పారు. ఇప్పటికే 80 శాతం పనులు పూర్తయ్యాయని.. మిగతా పనులు ఈ ప్రభుత్వం చేస్తుందా? లేదా? చెప్పాలని ప్రశ్నించారు. జనంబాటలో భాగంగా పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టులో భాగమైన ఉదండాపూర్ రిజర్వాయర్ నిర్వాసితులతో మాట్లాడారు. తెలంగాణ రాకముందు మహబూబ్ నగర్ లో నీళ్ల కరువు ఎలా ఉండేదో అందరికీ తెలుసని చెప్పారు. వందల ఎకరాలు ఉన్న వారు కూడా నీళ్లు లేక వలస పోయారని ఆనాటి రోజులను గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక కాళేశ్వరం ప్రాజెక్టు, మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ ద్వారానీటి సమస్యలను అధిగమించామని చెప్పారు. కృష్ణా నది నీళ్లను వినియోగించుకోవాలని పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్ట్ ను కేసీఆర్ చేపట్టారని తెలిపారు. ఉదండాపూర్ రిజర్వాయర్ సహా అన్ని పనులు 80 శాతం వరకు అప్పుడే పూర్తయ్యాయని అన్నారు. ఆ తర్వాత కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని.. రేవంత్ రెడ్డి గెలిచి కూడా రెండేళ్లు అయ్యిందని చెప్పారు. ఇప్పటి వరకు ప్రాజెక్ట్ పనులను పూర్తి చేయటం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రాజెక్ట్ కోసం భూములు ఇవ్వటానికి ఇక్కడి ప్రజలు పెద్ద మనసు చేసుకొని ఒప్పుకున్నందుకు కృతజ్ఞతలు తెలిపారు.

## 2016 లో ఒబామా హయాంలోనే

# ఈ ఒప్పందం నిలిపివేసిన పుతిన్

రష్యా: అగ్రరాజ్యం అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కు రష్యా ప్రెసిడెంట్ వ్లాదిమిర్ పుతిన్ గట్టి షాకిచ్చారు. ఉక్రెయిన్ తో యుద్ధాన్ని ఆపేయాలన్న తన సూచనను పెడచెవిన పెట్టాడని పుతిన్ పై ట్రంప్ ఇప్పటికే ఆగ్రహంగా ఉన్నారు. ఈ క్రమంలోనే అమెరికాతో గతంలో రష్యా కుదుర్చుకున్న ప్లుటోనియం ఒప్పందాన్ని పుతిన్ రద్దు చేసుకున్నారు. దీనికి సంబంధించిన చట్టంపై తాజాగా పుతిన్ సంతకం చేశారు. ఈ పరిణామం మళ్లీ అణు ఉద్రిక్తతలకు దారితీస్తుందనే ఆందోళన సర్వత్రా వ్యక్తమవుతోంది.

ఒబామా హయాంలోనే.. 2000 సంవత్సరంలో అమెరికా, రష్యాల మధ్య ప్లుటోనియం నిర్వహణపై ఒప్పందం కుదిరింది. ఆ తర్వాత 2010లో ఈ ఒప్పందాన్ని సవరించారు. దీని ప్రకారం.. రష్యా తమ వద్ద నిల్వ ఉన్న 34 మెట్రిక్ టన్నుల ప్లుటోనియంను అణ్వాయుధాల తయారీకి వాడకూడదు. ఈ నిల్వలను పౌర అణు విద్యుత్ తయారీ కోసం వినియోగించుకోవాలని ఇరు దేశాల మధ్య అంగీకారం కుదిరింది. దీంతో దాదాపు 17 వేల అణ్వాయుధాల తయారీని అడ్డుకున్నట్లు అప్పట్లో అమెరికా అధికారులు పేర్కొన్నారు. అయితే, ఒబామా హయాంలో 2016 సంవత్సరం అమెరికా, రష్యాల మధ్య సంబంధాలు దెబ్బతిన్నాయి. దీంతో ప్లుటోనియం ఒప్పందాన్ని పుతిన్ నిలిపివేశారు. తాజాగా ఈ అగ్రిమెంట్‌ను పూర్తిగా రద్దు చేసుకుంటూ చట్టంపై సంతకం చేశారు.

## భారత్‌లో ఎస్‌జే-100 ప్యాసింజర్

# విమానాల తయారీకి ఒప్పందం

ఢిల్లీ: 'మేకిన్ ఇండియా' కార్యక్రమానికి భారీ ఊతమిస్తూ, భారత ప్రభుత్వ రంగ సంస్థ హిందుస్థాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్ (హెచ్ఏఎల్) ఒక చారిత్రక ముందడుగు వేసింది. ప్రయాణికుల విమానాల తయారీ కోసం రష్యాకు చెందిన పబ్లిక్ జాయింట్ స్టాక్ కంపెనీ యునైటెడ్ ఎయిర్‌క్రాఫ్ట్ కార్పొరేషన్ (పీజేఎస్‌సీ-యూఏసీ)తో కీలక అవగాహన ఒప్పందం (ఎంఓయూ) కుదుర్చుకుంది. ఈ ఒప్పందం ప్రకారం, ఎస్‌జే-100 సివిల్ కమ్యూటర్ విమానాలను భారత్‌లో తయారు చేయనున్నారు. మంగళవారం రష్యా రాజధాని మాస్కోలో ఈ ఒప్పందంపై సంతకాలు జరిగాయి. ఈ కార్యక్రమానికి హెచ్ఏఎల్ ఛైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ డీకే సునీల్, పీజేఎస్‌సీ-యూఏసీ డైరెక్టర్ జనరల్ వాదిమ్ బదేకా హాజరయ్యారు. వారి సమక్షంలో హెచ్ఏఎల్ తరఫున ప్రభాత్ రంజన్, యూఏసీ తరఫున ఒలేగ్ బొగోమొలోవ్ ఎంఓయూపై సంతకాలు చేశారు. ఈ విషయాన్ని హెచ్ఏఎల్ స్టాక్ ఎక్స్ఛేంజ్‌కు సమర్పించిన ఫైలింగ్‌లో అధికారికంగా ప్రకటించింది. మూడు దశాబ్దాల సుదీర్ఘ విరామం తర్వాత దేశంలో పూర్తిస్థాయి ప్రయాణికుల విమానాల తయారీ ప్రాజెక్టు పట్టాలెక్కనుండటం ఇదే ప్రథమం. ఎస్‌జే-100 అనేది రెండు ఇంజిన్లు కలిగిన ఒక నారో-బాడీ విమానం. ఇప్పటికే ప్రపంచవ్యాప్తంగా 16 కమర్షియల్ ఎయిర్‌లైన్స్ సంస్థలు 200కు పైగా ఈ తరహా విమానాలను నడుపుతున్నాయి. ఈ ఒప్పందం ద్వారా ఎస్‌జే-100 విమానాలను తయారు చేసే హక్కులు హెచ్ఏఎల్‌కు లభిస్తాయని కంపెనీ స్పష్టం చేసింది. ముఖ్యంగా, కేంద్ర ప్రభుత్వ ఉడాన్ పథకం కింద దేశీయంగా ప్రాంతీయ కనెక్టివిటీని పెంచడంలో ఈ విమానాలు గేమ్ ఛేంజర్‌గా నిలుస్తాయని హెచ్ఏఎల్ విశ్వాసం వ్యక్తం చేసింది. గతంలో హెచ్ఏఎల్ 1961 నుంచి 1988 వరకు ఆవ్రో హెచ్ఎస్748 విమానాలను తయారు చేసింది. ఆ తర్వాత మన దేశంలో ప్రయాణికుల విమానాల తయారీ ప్రాజెక్టు చేపట్టడం ఇదే మొదటిసారి. రాబోయే దశాబ్ద కాలంలో భారత విమానయాన రంగానికి ఈ కేటగిరీలో 200కు పైగా విమానాలు అవసరమవుతాయని అంచనా. అలాగే, సమీపంలోని అంతర్జాతీయ పర్యాటక ప్రాంతాలకు సేవలందించేందుకు హిందూ మహాసముద్ర ప్రాంతంలో మరో 350 విమానాలు అవసరపడొచ్చని హెచ్ఏఎల్ తెలిపింది. ఈ భాగస్వామ్యంతో దేశీయ విమానయాన రంగం ఆశయాలకు చేయూతనివ్వడంతో పాటు, ప్రయాణికుల విమానాల తయారీని తిరిగి దేశంలోనే ప్రారంభించాలనే లక్ష్యంతో ఈ ఒప్పందం కుదుర్చుకున్నట్లు పేర్కొంది.

# ఘోర విమాన ప్రమాదం.. 12మంది దుర్మరణం

నైరోబి: కెన్యాలో జరిగిన ఘోర విమాన ప్రమాదంలో 12మంది ప్రయాణికులు ప్రాణాలు కోల్పోయారు. మంగళవారం ఉదయం కెన్యాలోని క్వాలే కౌంటీలో విమానం కూలింది. పర్యాటకులతో ప్రయాణిస్తున్న విమానం దయాని నుండి మాసాయి మారాలో కిచ్వా టెంబోకు బయలుదేరింది. అయితే బయలుదేరిన కొద్దిసేపటికే కూలిపోయింది. విమాన ప్రమాదాన్ని కెన్యా పౌర విమానయాన అథారిటీ (కేసీఏఏ) ధృవీకరించింది. ఈ మేరకు ఓ ప్రకటనను విడుదల చేసింది. 'దయాని నుండి కిచ్వా టెంబోకు వెళుతున్న 5Y-CCA రిజిస్ట్రేషన్ నంబర్ కలిగిన విమానం ఉదయం 8.30 గంటల సమయంలో కూలిపోయింది. విమానంలో 12మంది ప్రయాణికులు ఉన్నారు. ప్రమాదానికి గల కారణాలు , దాని ప్రభావాన్ని నిర్ధారించేందుకు ప్రభుత్వ అధికారులు ప్రమాదం జరిగిన ప్రదేశానికి వెళ్లారు' అని కెన్యా సివిల్ ఏవియేషన్ అథారిటీ ప్రకటనలో పేర్కొంది. పోలీసుల ప్రకారం.. విమాన ప్రమాదంలో మరణించిన 12 మంది ప్రయాణికులు పర్యాటకులని తేలింది. ప్రమాదానికి ఖచ్చితమైన కారణాన్ని పరిశీలించడానికి,దర్యాప్తు చేయడానికి ప్రభుత్వ సంస్థలు ఇప్పటికే సంఘటనా స్థలానికి చేరుకున్నాయని కేసీఏఏ డైరెక్టర్ ఎమిలే ఎన్.రావు తెలిపారు. ప్రమాదానికి ఖచ్చితమైన కారణం ఇంకా నిర్ధారించబడినప్పటికీ, ప్రతికూల వాతావరణ పరిస్థితుల కారణంగా ఈ విషాదం చోటు చేసుకుందని స్థానిక మీడియా కథనాలు వెలుగులోకి వచ్చాయి. ఉదయం నుండి, తీరప్రాంతం పొగమంచు, మేఘాలతో కప్పబడి ఉండటం వల్ల పైలట్ నియంత్రణ కోల్పోయి ఉండవచ్చని అనుమానం వ్యక్తం చేస్తూ కథనాల్లో హైలెట్ చేశారు.

# మాజీ మంత్రి హరీశ్‌రావుకు పితృవియోగం

హైదరాబాద్: బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు, మాజీ మంత్రి హరీశ్ రావు తండ్రి తన్నీరు సత్యనారాయణ రావు ఈ తెల్లవారుజామున తుదిశ్వాస విడిచిన సంగతి తెలిసిందే. ఆయన భౌతికకాయానికి బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ నివాళులర్పించారు. కోకాపేటలోని క్రిన్స్‌విల్లాస్‌లో ఉన్న సత్యనారాయణ రావు పార్థివ దేహానికి ఆయన పుష్పాంజలి ఘటించారు. అనంతరం హరీశ్ రావును, ఆయన తల్లి, తన ఏడో సోదరి అయిన లక్ష్మిని కేసీఆర్ పరామర్శించారు. సత్యనారాయణ రావు, కేసీఆర్‌కు స్వయానా బావ అవుతారు. ఈ సందర్భంగా తన బావతో ఉన్న అనుబంధాన్ని కేసీఆర్ గుర్తుచేసుకున్నారు. కుటుంబ సభ్యులను ఓదార్చి, వారికి తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. సత్యనారాయణ రావు మృతి వార్త తెలిసిన వెంటనే కేసీఆర్ ఫోన్‌లో హరీశ్ రావుతో మాట్లాడి ధైర్యం చెప్పిన విషయం తెలిసిందే. అదే విధంగా, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కూడా సత్యనారాయణ రావు భౌతికకాయానికి శ్రద్ధాంజలి ఘటించారు. ఆయన పార్థివదేహంపై పుష్పగుచ్ఛం ఉంచి నివాళులర్పించారు. బీఆర్ఎస్ పార్టీకి చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలు కూడా సత్యనారాయణ రావుకు నివాళులర్పించి, హరీశ్ రావు కుటుంబాన్ని పరామర్శించారు.

సీఎం రేవంత్ సంతాపం

తన్నీరు సత్యనారాయణ మృతిపట్ల సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి పొన్నం ప్రభాకర్ సంతాపం తెలిపారు. ఆయన ఆత్మకు శాంతిచేకూరాలని ప్రార్థించారు. హరీశ్‌రావు కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతి తెలిపారు.

బావతో అనుబంధాన్ని గుర్తుచేసుకున్న కేసీఆర్

హరీశ్‌రావు తండ్రి, తన బావ (7వ సోదరి, అక్క లక్ష్మీ భర్త) తన్నీరు సత్యనారాయణ మృతిపట్ల మాజీ సీఎం కేసీఆర్ సంతాపం తెలిపారు. ఆయన ఆత్మకు శాంతిచేకూరాలని ప్రార్థించారు. సత్యనారాయణతో తనకున్న అనుంబంధాన్ని గుర్తుచేసుకున్నారు. సమాచారం తెలిసిన వెంటనే హరీశ్‌రావుకు కేసీఆర్ ఫోన్ చేసి కుటుంబసభ్యులను ఓదార్చారు. వారికి తన ప్రగాఢ సానుభూతి తెలిపారు.

# మూసీ నది సుందరీకరణ ప్రాజెక్ట్ లో కీలక ముందడుగు

హైదరాబాద్: తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మూసీ నది ప్రక్షాళన ప్రాజెక్టులో కీలక ముందడుగు పడింది. మూసీ నది సుందరీకరణ, అభివృద్ధి ప్రాజెక్టులో భాగంగా 734.07 భూమిని మూసీ రివర్‌ఫ్రంట్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ కు బదలాయించేందుకు సిద్ధమైంది. ప్రభుత్వ నిర్ణయంతో మూసీ రివర్‌ఫ్రంట్ డెవలప్ మెంట్ ప్రాజెక్ట్ పనులు మరింత వేగవంతం కానున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం బదలాయించే భూములు రంగారెడ్డి జిల్లాలోని నాలుగు మండలాల్లో విస్తరించి ఉన్నాయి. హిమాయత్ సాగర్ లోని ఈసా నది వద్ద, గండిపేట మండలంలోని కిస్మత్ పూర్, రాజేంద్రనగర్ మండలంలోని ప్రేమావతి నగర్, బద్వేల్, శంషాబాద్ మండలంలోని కొత్వాల్ గూడలో హెచ్ ఎండీ ఏ లే అవుట్ ల కోసం కేటాయించిన ఈ భూములను బదలాయించారు. మూసీ నది సుందరీకరణతోపాటు రివర్ ఫ్రంట్ కారిడార్ అభివృద్ధిని చేపట్టనుంది రాష్ట్ర ప్రభుత్వం. ఈ క్రమంలో మూసీ రివర్‌ఫ్రంట్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ కు 734.07 ఎకరాల భూమిని బదలాయిస్తూ భూపరిపాలన ప్రధాన కమిషనర్ లోకేశ్ కుమార్ తాజాగా ఉత్తర్వులు జారీ చేశారు. అలాగే పలు ప్రభుత్వ రంగ సంస్థలకు కేటాయించిన భూములను సైతం మూసీ రివర్‌ఫ్రంట్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ కు బదలాయించారు. టీఈఈఆర్ ఎల్(129.39 ఎకరాలు), ఐఐపీహెచ్(41.27ఎకరాలు), వాలంతరి(219.09 ఎకరాలు) వంటి సంస్థలకు కేటాయించిన భూములతో పాటు, శంషాబాద్ మండలం కొత్వాల్ గూడలో హెచ్ఎండీఏ లేఅవుట్ కోసం కేటాయించిన భూమిని కూడా మూసీ ప్రాజెక్టు కోసం బదలాయించారు. ఇక భూములు కోల్పోయిన సంస్థలకు ఫ్యూచర్ సిటీ, శంషాబాద్ మండలంలో ప్రత్యామ్నాయ భూమిని కేటాయించాలని అధికారులకు రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. ఇక మూసీ సుందరీకరణ, అభివృద్ధి కోసం ఏషియన్ డెవలప్‌మెంట్ బ్యాంక్ (ఏడీబీ) నుంచి రూ. 4,100 కోట్ల రుణం పొందేందుకు కేంద్ర ప్రభుత్వం సూత్రప్రాయంగా అంగీకరించిన విషయం తెలిసిందే. ఇక మూసీ రివర్‌ఫ్రంట్ డెవలప్ మెంట్ ప్రాజెక్ట్ లో భాగంగా మూసీ నదిలో పేరుకుపోయిన చెత్తను తీసి పూడికలు తీసి శుభ్రం చేయడం.. మూసీ నదికి రెండు వైపులా 110 కిలోమీటర్లు మేర అభివృద్ధి చేస్తారు. అలాగే ప్రాజెక్ట్ లో భాగంగా నదికి రెండు వైపులా రోడ్లు, సైకిల్ ట్రాక్ లు, వాకింగ్ వే లు, పార్కులు, పచ్చని ప్రదేశాలను ఏర్పాటు చేయనుంది.

## జూబ్లీహిల్స్ బై పోల్‌కు సర్వం సిద్ధం..

# 127 పోలింగ్ స్టేషన్లు ఏర్పాటు

హైదరాబాద్ : జూబ్లీహిల్స్ ఉప ఎన్నికకు ఎన్నికల అధికారులు సర్వం సిద్ధం చేశారు. నియోజకవర్గం వ్యాప్తంగా 127 పోలింగ్ కేంద్రాల్లో 407 పోలింగ్ బూత్‌లను ఏర్పాటు చేసినట్లు అధికారులు తెలిపారు. ఒక్కో పోలింగ్ బూత్‌కి నాలుగు చొప్పున 1,628 బ్యాలెట్ యూనిట్లను ఎన్నికల అధికారులు సిద్ధం చేశారు. అదనంగా 20 శాతం బ్యాలెట్ యూనిట్లను సిద్ధంగా పెట్టుకున్నట్లు తెలిపారు. ఉప ఎన్నికలో భాగంగా 509 కంట్రోల్ యూనిట్లు, 509 వీవీ ప్యాట్లు సిద్ధం చేశారు. ఇప్పటికే ఈవీఎంల ర్యాండమైజేషన్ పూర్తై పోయిందన్నారు. ఇక జూబ్లీహిల్స్ బై పోల్ నేపథ్యంలో నేడు నియోజకవర్గానికి కేంద్ర బలగాలు రానున్నాయి. ఏడు కంపెనీల కేంద్ర బలగాలతో పాటు 1600 మంది లోకల్ పోలీసులతో భారీ బందోబస్తు కల్పిస్తున్నారు. ఇప్పటి వరకు అభ్యర్థులు చేసిన ఖర్చుల రిజిస్టర్‌ను ఎన్నికల వ్యయ పరిశీలకులకు చూపించాలని ఆదేశించారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ మృతితో జూబ్లీహిల్స్‌లో ఉప ఎన్నిక అనివార్యమైంది. ఇక బీఆర్ఎస్ తరపున ఆయన సతీమణి మాగంటి సునీత, కాంగ్రెస్ తరపున నవీన్ యాదవ్, బీజేపీ తరపున దీపక్ రెడ్డి బరిలో ఉన్నారు. నిరుద్యోగుల తరపున మహబూబ్‌నగర్ జిల్లాకు చెందిన ఆస్మా కూడా పోటీలో ఉన్నారు. నవంబర్ 11వ తేదీన ఉప ఎన్నికకు పోలింగ్ జరగనుంది.

## జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్సీ కూచుకుళ్ళ దామోదర్ రెడ్డి, జిల్లా అధికార యంత్రాంగం



నాగర్ కర్నూల్ జిల్లాలోకల్ గైడ్,: శాసనమండలి సభ్యులు కుచుకుళ్ళ దామోదర్ రెడ్డి మంగళవారం నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ ని తన చాంబర్లో కలిసి పూలబొకే ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు. నాగర్ కర్నూల్ కలెక్టర్ గా బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి జిల్లాలో ఆకస్మిక పర్యటనలు చేపట్టి విద్యా, వైద్యం సేవలు ప్రజలకు మరింత నాణ్యతగా అందేలా కలెక్టర్ బాదావత్ సంతోష్ కృషి ఎనలేనిదని ఆయన ఈ సందర్భంగా కొనియాడారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన వివిధ సంక్షేమ పథకాలను నిరుపేదలకు అందేలా కృషి చేస్తూ, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను వేగవంతం చేసేలా కృషి చేస్తున్నందుకు అభినందించారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజల కోసం అమలు చేస్తున్న ప్రతి సంక్షేమ పథకాన్ని నిజమైన అర్హులందరికీ అందించేందుకు మరింతగా కృషి చేయాలని ఆయన ఈ సందర్భంగా సూచించారు.అంతకుముందు కలెక్టర్ జన్మదిన సందర్భంగా నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ అదనపు కలెక్టర్లు అమరేందర్, దేవ సహాయం ఆధ్వర్యంలో అన్ని శాఖల జిల్లా అధికారులు, జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా కలెక్టర్ కు పూల బోకే మరియు స్వీట్ ను కలెక్టర్ కు అందజేస్తూ జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.కలెక్టర్ సతీమణి పల్లవి, కుమారుడు ఋగ్వేద్ సమక్షంలో కేకును కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. వివిధ శాఖల జిల్లా అధికారులు, పాత్రికేయులు, కలెక్టరేట్ కార్యాలయ సిబ్బంది, ప్రజా ప్రతినిధులు, తదితరులు కలెక్టర్కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

## అవినీతి నిర్మూలన లక్ష్యంగా పారదర్శక పాలన, ప్రభుత్వ ఉద్యోగులందరూ ప్రజలకు నిబద్ధతతో సేవలందించాలి,

### విజిలెన్స్ వారోత్సవాల్లో కలెక్టర్ సత్యనిష్ఠ ప్రతిజ్ఞ,




లోకల్ గైడ్ నాగర్ కర్నూల్ జిల్లా:ప్రతి ఉద్యోగి ప్రజలకు చేరువై నిజాయితీగా సేవ చేయాలి,అవినీతి రహిత సమాజం కోసం పని చేయాలనీ కలెక్టర్ పిలుపునిచ్చారువిజిలెన్స్ అవగాహన వారోత్సవాలను నవంబరు 2వ తేదీ వరకు నిర్వహణ,ఉంటుంది అనినాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ ,అన్నారుఅవినీతికి తావు లేకుండా పారదర్శకతతో కూడిన సమర్థ పాలనే లక్ష్యంగా ముందుకు పోతున్నామని, ప్రజలకు చేరువై ప్రతీ ప్రభుత్వ ఉద్యోగి నీతి నిజాయితీగా ఉంటూ, ప్రజలకు పారదర్శకత జవాబుదారీతనంతో ఉండాలని నాగర్ కర్నూలు జిల్లా కలెక్టర్ సూచించారు. మంగళవారం నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కలెక్టరేట్ జిల్లా అధికారులు, కార్యాలయాల సిబ్బందికి ప్రధాన సమావేశ మందిరంలో విజిలెన్స్ అవగాహన వారోత్సవాలను పురస్కరించుకొని సత్యనిష్ఠ ప్రతిజ్ఞ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ మాట్లాడుతూ..... సమగ్రత, అవినీతి నిర్మూలన, లంచం ఇవ్వచూపడం, తీసుకోవడం నేరం వంటి అంశాలపై అధికారులతో కలెక్టర్ ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ నెల 27 నుంచి నవంబరు 2వ తేదీ వరకు కల్చర్ ఆఫ్ ఇంటెగ్రిటీ ఫర్ నేషన్స్ ప్రాస్పర్టీ అనే థీమ్తో విజిలెన్స్ అవగాహన వారోత్సవాలను నిర్వహిస్తున్నామన్నారు. ఇందులో భాగంగా ప్రభుత్వ కార్యాలయాల్లో పబ్లిక్లో అవినీతి నిర్మూలనపై క్విజ్ పోటీలు, వాక్థాన్లు, మారథాన్లు, వీధి నాటకాలు, గ్రామసభలు నిర్వహించాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు.ప్రతి ప్రభుత్వ ఉద్యోగి సమగ్రత, పారదర్శకత జవాబుదారీతనాన్ని విధిగా విధుల్లో అలవర్చుకోవాలని జిల్లా కలెక్టర్ అధికారులకు సూచించారు. ప్రభుత్వ ఉద్యోగులందరూ ప్రజలకు మరింత చేరువై ప్రజల నమ్మకాన్ని మరింత సమర్థవంతంగా విధులు నిర్వహించాలని కలెక్టర్ తెలిపారు. ప్రతి ప్రభుత్వ ఉద్యోగి తన పనిలో నిజాయితీగా ఉంటూ, ప్రజలకు నిస్వార్థ సేవలు అందించేందుకు కృషి చేయాలని కలెక్టరు ఈ సందర్భంగా పేర్కొన్నారు. అవినీతిని నిరోధించడంలో పౌరులందరూ భాగస్వాములు కావాలని ప్రోత్సహించడం, సమగ్రత, పారదర్శకత మరియు జవాబుదారీతనం యొక్క సంస్కృతిని బలోపేతం చేయడం దీని ప్రధాన లక్ష్యం గా జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు.అనంతరం అక్టోబర్ 27 వ తేదీ నుండి నవంబర్ 2వ తేదీ వరకు నిర్వహించే విజిలెన్స్ అవగాహన వారోత్సవాల పోస్టర్ను కలెక్టర్ ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పి అమరేందర్, విజిలెన్స్ అధికారులు విజిలెన్స్ ఇన్స్పెక్టర్ ఏ సురేందర్ రెడ్డి, కే విజయ్ కుమార్ ఏడి అగ్రికల్చర్, కలెక్టరేట్ ఏవో చంద్రశేఖర్, రవాణా శాఖ ఇన్స్పెక్టర్ అవినాష్ రెడ్డి వివిధ శాఖల జిల్లా అధికారులు, కార్యాలయాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అంబరాన్నంటిన మంత్రి పొంగులేటి జన్మదిన వేడుక కాంగ్రెస్ పార్టీ నాయకులు యువజన శ్రేణులు



బూర్గంపాడు : లోకల్ గైడ్ :తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖామాత్యులు అభిమాన నాయకులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి జన్మదిన వేడుకలను స్థానిక మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, యువజన శ్రేణుల సమన్వయంతో స్థానిక అంబేద్కర్ కూడలి నందు బూర్గంపాడు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. అనంతరం సమీప హాస్పిటల్ నందు పేషంట్లకు ఫ్రూట్స్, బ్రెడ్స్, స్థానిక పంచాయతీ కార్యాలయ సిబ్బందికి భోజన ఏర్పాట్లను సమ కూరుస్తూ పలు సామాజిక సేవా కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. ఈ కార్యక్రమంలోస్థానిక మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు, పలు గ్రామాలమాజీ సర్పంచ్ లు, యువజన కాంగ్రెస్ నాయకులు, ఎస్ సీ, ఎస్ టీ, బీసీ మైనారిటీ సంఘాల ప్రతినిధులు, సోషల్ మీడియా ప్రతినిధులు, కార్యకర్తలు, పొంగులేటి అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## తుపాను హెచ్చరికల నేపథ్యంలో గోదావరి ముంపు ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

### భద్రాచలం సబ్ కలెక్టర్ మ్రినాలి శ్రేష్ట



భద్రాచలం : లోకల్ గైడ్ :రాష్ట్రంలో తుపాను హెచ్చరికల నేపథ్యంలో అక్టోబర్ 28 నుండి 30 వరకు భద్రాచలం డివిజన్ గిరిజన ప్రజలు, గోదావరి ముంపు ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండి తగు జాగ్రత్తలు తీసుకోవాలని, భద్రాచలం సబ్ కలెక్టర్ మ్రినాలి శ్రేష్ట మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. గోదావరి నదీ పరివాహక ప్రాంత ప్రజానీకం మరింత అప్రమత్తంగా ఉండాలని, భారత వాతావరణ శాఖ(ఐఎండీ) సూచించే సలహాలు, హెచ్చరికలను పాటించాలన్నారు. సాధ్యమైనంత వరకూ బయటకు వెళ్లకుండా ఉండటమే శ్రేయస్కరమని, ముఖ్యంగా కోస్తా ఆంధ్ర ప్రదేశ్ వైపు అనవసరమైన దూర ప్రయాణాలను నివారించుకుంటే మంచిదని, భారీ వర్షపాతం సమయంలో వరద ప్రవాహాన్ని దాటేందుకు ప్రయత్నించ రాదని, వర్షం వస్తున్నప్పుడు చెట్ల కింద ఉండకూడదని, వర్షంలో తడవడం, చిన్నపిల్లలు వర్షంలో ఆడకుండా చూసుకోవాలని,విద్యుత్ స్తంభాలు, నియంత్రికలు, వైర్లు, మోటార్ల వద్ద జాగ్రత్తగా ఉండాలనీ, శిథిలావస్థలో ఉన్న, పాడు పడిపోయిన ఇళ్లలలో నివసించకూడదని, మురుగునీటి కాల్వలు, కల్వర్టులకు దూరంగా ఉండాలనీ, వరద నీటిలో నడవకూడదని, వరద ప్రవహించే వాగులు, వంకలు, కాలువలు దాటే ప్రయత్నం చేయకూడదని, ప్రజలందరూ సురక్షితంగా ఉండి స్థానిక అధికారులకు సహకరించాలని ఆయన కోరారు.

## వరంగల్ రైల్వే స్టేషన్‌లో డ్రగ్స్ కంట్రోల్ టీమ్ తనిఖీలు




### వరంగల్ పోలీస్ ఇన్‌స్పెక్టర్ సతీశ్ వెల్లడి...

హనుమకొండ జిల్లా ప్రతినిధి(లోకల్ గైడ్):మత్తు పదార్థాల నియంత్రణలో భాగంగా వరంగల్ రైల్వే స్టేషన్‌లో డ్రగ్స్ కంట్రోల్ టీమ్ పోలీసులు విస్తృత తనిఖీలు చేపట్టారు. జాగిలాల సహాయంతో అనుమానిత వ్యక్తులు, వారి బ్యాగులను క్షుణ్ణంగా పరిశీలించారు. మత్తు పదార్థాలు విక్రయించినా, వినియోగించినా పోలీసులకు సమాచారం ఇవ్వాలని ఇన్‌స్పెక్టర్ సతీశ్ సూచించారు. ఈ తనిఖీ ల్లో ఆర్. ఐ శివ కేశవులు, ఆర్. ఎస్. ఐ లు పూర్ణ, మనోజ్, నాగరాజు తో పాటు ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## సదరం క్యాంపును పరిశీలించిన జిల్లా కలెక్టర్ జితేష్ వీ పాటిల్



కొత్తగూడెం : లోకల్ గైడ్ :కొత్తగూడెం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో నిర్వహిస్తున్న దివ్యాంగుల వైకల్యం నిర్ధారణ సదరం క్యాంపును మంగళవారం జిల్లా కలెక్టర్ జితేష్ వీ పాటిల్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన క్యాంపులో దివ్యాంగుల వైద్య పరీక్షలు, ఆన్‌లైన్



దరఖాస్తుల ఎంట్రీ విధానాన్ని ప్రత్యక్షంగా పరిశీలించారు. దివ్యాంగులు ఆసుపత్రికి వచ్చిన క్రమంలో వారు ఎదుర్కొంటున్న సమస్యలను, సేవల లభ్యతను, నిర్ధారణకు ఉపయోగిస్తున్న పరికరాల పనితీరును కలెక్టర్ సమీక్షించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం దివ్యాంగుల సంక్షేమాన్ని అత్యంత ప్రాధాన్యంగా తీసుకుంటుందని, ప్రతి దివ్యాంగుడికి అవసరమైన గుర్తింపు, సర్టిఫికేషన్ అందేలా చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న యూనిక్ డిసెబిలిటీ ఐడెంటిటీ (యూడీఐడీ) కార్డులు తెలంగాణ రాష్ట్రంతో పాటు దేశంలోని అన్ని రాష్ట్రాల్లో కూడా గుర్తింపు పొందుతాయని ఆయన తెలిపారు. ఈ కార్డుల ద్వారా దివ్యాంగులు ఆరోగ్య, విద్య, ఉపాధి, రవాణా వంటి రంగాలలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాల ప్రయోజనాలను సులభంగా పొందగలరని పేర్కొన్నారు. ప్రతి దివ్యాంగుడు సమాజంలో సమాన హక్కులు, అవకాశాలు పొందేలా ప్రభుత్వ యంత్రాంగం సత్వర చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. కొత్తగా యూడీఐడీ కార్డుల కోసం దరఖాస్తు చేసిన దివ్యాంగులకు ఆసుపత్రిలో వైకల్యం నిర్ధారణ కోసం సదరం స్లాట్ బుకింగ్ చేయాలని, ముందుగానే దరఖాస్తుదారులకు సమాచారం అందించి సమయానికి పరీక్షలు జరిగేలా చూడాలని ఆయన సూచించారు. వైద్య పరీక్షల సమయంలో అవసరమైన వైద్య నిపుణులు, పరీక్షా పరికరాలు, మరియు సాంకేతిక సిబ్బంది పూర్తిస్థాయిలో అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. క్యాంపు ప్రాంతంలో దివ్యాంగులు ఇబ్బంది పడకుండా రిసెప్షన్ సెంటర్, కుర్చీలు, నీడ, తాగునీరు, టాయిలెట్స్, ర్యాంప్, వీల్‌చెయిర్ వంటి ప్రాథమిక వసతులు కల్పించాలని సూచించారు. దివ్యాంగులకు అనుకూలమైన వాతావరణం కల్పించడం ప్రభుత్వ బాధ్యతగా భావించాలని ఆయన అన్నారు. పరీక్షల అనంతరం ప్రతి దివ్యాంగుడి వైకల్యం శాతం, వ్యక్తిగత వివరాలు మరియు వైద్య నిపుణుల సర్టిఫికేషన్ వివరాలను సమగ్రంగా యూడీఐడీ పోర్టల్‌లో నమోదు చేయాలని, ఎటువంటి లోపాలు లేకుండా డేటా ఎంట్రీ పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. దివ్యాంగుల సమాచారం డిజిటల్ రూపంలో భద్రపరచడం వల్ల భవిష్యత్తులో వివిధ పథకాల అమలుకు అది బలమైన ఆధారంగా ఉంటుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, వైద్య నిపుణులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## తెల్ల రేషన్ కార్డు ఉన్నవారికి ఫ్రీ గ్యాస్ కలెక్షన్స్ ఇస్తున్నాం

### ఉజ్వాల యోజన పథకం కింద కేంద్ర ప్రభుత్వం నిరుపేదలకు అండగా వంట గ్యాస్ సిలిండర్లు పంపిణీ

### బిజెపి రంగారెడ్డి జిల్లా కౌన్సిల్ మెంబర్ కంచుకోట మహేష్




లోకల్ గైడ్ కేశంపేట: కేశంపేట మండల ప్రజలు నిరుపేదలకు కుటుంబాలకు అండగా భారతీయ జనతా పార్టీ నరేంద్ర మోడీ ప్రభుత్వం కింద తెల్ల రేషన్ కార్డు ఉండి, గ్యాస్ కనెక్షన్ లేని నిరుపేద మహిళలకు కేంద్ర ప్రభుత్వం ఉచితంగా గ్యాస్ కనెక్షన్ ఇవ్వడానికి నిర్ణయించింది. కావున మీ మీ గ్రామాల్లో అర్హులైన నిరుపేద మహిళలు గ్యాస్ కనెక్షన్ కోసం దరకాస్తులు కేశంపేట భారత్ గ్యాస్ ఆఫీసులో రమణ గౌడ్, శ్రీమతి రాఘవేంద్ర భారత్ గ్యాస్ వారిని సంప్రదించి ఈ మంచి అవకాశాన్ని మండలంలో ఉన్న ప్రతి ఒక్క పేద కుటుంబం వినియోగించుకోగలరని రంగారెడ్డి జిల్లా కౌన్సిల్ సభ్యులు కంచుకోట మహేష్ తెలియజేశారు.

## ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మంత్రి పొంగులేటీ శ్రీనివాస్ రెడ్డి పుట్టినరోజు వేడుక



భద్రాచలం : లోకల్ గైడ్ :రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ మరియు సమాచార శాఖ మంత్రి వర్యులు శ్రీ పొంగులేటీ శ్రీనివాస్ రెడ్డి గారి పుట్టినరోజు సందర్భంగా కేక్ కటింగ్, రక్తదానం శిబిరం, అన్నదానం, బైక్ ర్యాలీలలో స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి నాగ సీతారాములు పాల్గొన్నారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో రత్నం రమాకాంత్ ఆధ్వర్యంలో మండల



నాయకులు, కార్యకర్తలు, భారీ సంఖ్యలో యువత పాల్గొని స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు చేతుల మీదుగా కేక్ కటింగ్ చేసారు. ఎండి జిందా, ఎండి నవాబ్ అధ్వర్యంలో భారీ సంఖ్యలో బైక్ ర్యాలీ నిర్వహించి, ఈ బైక్ ర్యాలీ కార్యక్రమాన్ని స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు జెండా ఊపి ప్రారంభించారు. టిపిసిసి ప్రధాన కార్యదర్శి నాగ సీతారాములు, టీపీసీసీ మెంబర్ బుడగం శ్రీనివాస్, యువతతో పాటు బైక్ ర్యాలీలో పాల్గొన్నారు. అనంతరం గిరిజన అభ్యుదయ హాల్ నందు రక్తదాన శిబిరాన్ని ఎండి జిందా ఆధ్వర్యంలో ఏర్పాటు చేయగా వారి సోదరుడు ఎండి నవాబ్ రక్తదానం చేసి ప్రారంభించారు. యువత కూడా స్వచ్ఛందంగా ముందుకు వచ్చి రక్తదానం చేసారు. అనంతరం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి నందు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి, స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం చేతుల మీదుగా హాస్పటల్ నందు వివిధ ప్రాంతాల నుంచి చికిత్స నిమిత్తం వచ్చిన పేషెంట్లకు వారి కుటుంబ సభ్యులకు, స్థానికులు భారీ సంఖ్యలో అన్నదానం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు, కార్యకర్తలు, మాజీ ప్రజాప్రతినిధులు, యూత్ నాయకులు, మహిళలు , భారీ సంఖ్యలో పాల్గొని జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు.

## నవంబర్ 1 హైదరాబాద్ ఇందిరాపార్క్ వద్ద ధర్నా ప్రదర్శనను విజయవంతం చెయ్యండి

### బీ ఎస్ పీ మండల ఉపాధ్యక్షులు చెన్నం మోహన్




చర్ల : లోకల్ గైడ్ :చర్ల మండల కేంద్రంలోని బహుజన్ సమాజ్ పార్టీ కార్యాలయంలో నవంబర్ 1 హైదరాబాద్ ఇందిరాపార్క్ వద్ద ధర్నా ప్రదర్శన నేపథ్యంలో అత్యవసర సమావేశం మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా బహుజన్ సమాజ్ పార్టీ చర్ల మండల ఉపాధ్యక్షులు చెన్న%శీ% మోహన్ మాట్లాడుతూ ఎవరి జనాబా ఎంతో వారి వాటా అంతా అనే నినాదంతో ఏర్పడిన ఏకైక పార్టీ బహుజన సమాజ్ పార్టీ అన్నారు. బీ ఎస్ పీ తెలంగాణ రాష్ట్ర పార్టీ పిలుపులో భాగంగా హైదరాబాదులోని ఇందిరా పార్క్ వద్ద 1 నవంబర్ 2025న బహుజన సమాజ్ పార్టీ చేపట్టనున్న (విశాల ధర్నా ప్రదర్శన) కార్యక్రమం వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. ప్రస్తుతం ఉన్న 27 శాతం బీసీ రిజర్వేషన్ సాధించడంలో బహుజన్ సమాజ్ పార్టీ కీలకపాత్ర పోసించిందని, నేటి 42 శాతం బీసీ రిజర్వేషన్ పోరాటానికి బహుజన్ సమాజ్ పార్టీ కట్టుబడి ఉందన్నారు. హైదరాబాద్ లోని ఇందిరా పార్క్ వద్ద నవంబర్ 1వ తారీఖున బీ ఎస్ పీ పార్టీ చేపట్టనున్న ధర్నా ప్రదర్శన కార్యక్రమాన్ని బహుజన్ సమాజ్ పార్టీ కార్యకర్తలు, నాయకులు పెద్ద ఎత్తునపాల్గొని జయప్రదం చెయ్యాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ కోశాధికారి బాషా, ఈసీ మేంబర్ గుర్రాల విజయ్, పార్టీ సోషల్ మీడియా ఇంచార్జి పవన్ కుమార్, ఉప్పరి గూడెం ఎంపీటీసీ అభ్యర్థి సోయం త్రిమూర్తులు పాల్గొన్నారు

## ఖమ్మం క్యాంప్ కార్యాలయంలో క్యాంప్ ఇంచార్జ్ తంబూరు దయాకర్ రెడ్డి గారి. ఆధ్వర్యంలో జరిగినటువంటి



తెలంగాణలోకల్ గైడ్,: రాష్ట్ర రెవిన్యూ గృహ నిర్మాణ సమాచార శాఖల మంత్రివర్యులు శ్రీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గారి జన్మదిన వేడుకలలో పాల్గొన్న జిల్లా కాంగ్రెస్ నాయకులు పాలేరు నియోజకవర్గ ఆత్మ కమిటీ చైర్మన్ చావా శివరామకృష్ణ తిరుమలాయపాలెం మండలం మాజీ ఎంపీపీ బోడా మంగీలాల్ గారు అనంతరం అక్కడ ఏర్పాటు చేసినటువంటి రక్తదాన శిబిరం కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

## బీసీ సంక్షేమ సమితి, ముదిరాజ్ పోరాట సమితి రెండు కలిసి నవీన్ యాదవ్ కు గెలుపుకు మద్దతు ఇవ్వడం జరుగుతుందని తెలంగాణ ముదిరాజ్ పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు మహేష్ ముదిరాజ్ తెలిపారు




హైదరాబాద్ అక్టోబర్ 28 : (లోకల్ గైడ్ ప్రతినిధి) మంగళవారం రోజున సోమాజిగూడ కూడా ప్రెస్ క్లబ్ లో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నవీన్ యాదవ్ గెలుపు కోసం బీసీ సంఘం, ముదిరాజ్ పోరాట సమితి రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు పూర్తి మద్దతు ఇవ్వడం జరుగుతుందని చెప్పారు నవీన్ యాదవ్ గెలుపు కోసం ప్రతి బస్తీలోనూ పర్యటించి ముఖ్యమంత్రి చేపట్టే సంక్షేమ పథకాల గురించి వివరిస్తామని ఆయన పిలుపునిచ్చారు బీసీ సంఘం నేతలు కూడా 42 శాతం బిసి రిజర్వేషన్ అమలు చేసినందుకు ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపారు నవీన్ యాదవ్ గెలుపు ముఖ్యమంత్రి గెలుపు అవుతుందని ఆయన చెప్పారు బిఆర్ఎస్ పార్టీ చేసిన ఆరోపణలో నిజం లేదని ఆయన ఖండించారు ముదిరాజులను బీసీ డి నుంచి గ్రూప్ బిసి ఎ లోకి మా మారుస్తామని ముఖ్యమంత్రి హామీ ఇవ్వడం జరిగిందని ఆయన చెప్పారు తెలంగాణలో బీసీ వాదం కోసం ముదిరాజులు సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నారని ఆయన చెప్పారు స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ వాదం కొనసాగుతుందని ఆయన తెలిపారు తెలంగాణ ముదిరాజ్ పోరాట సమితి ఆధ్వర్యంలో జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో పోటీ చేస్తున్న నవీన్ యాదవ్ కు పూర్తి మద్దతు తెలుపుతున్నామని తీర్మానం చేయడం జరిగిందని కాంగ్రెస్ పార్టీ కామారెడ్డి డిక్లరేషన్ లో ముదిరాజులకు ఇచ్చి నటువంటి హామీలకు భాగంగా ముదిరాజులను బీసీఏలో కలపాలని ముదిరాజ్ కార్పొరేషన్ కు 1000 కోట్లు నిధులు కేటాయించాలని ఆయన కోరారు నామినేటెడ్ పదవుల్ లో ముదిరాజ్ లకు ఐదు సీట్లు కేటాయించాలని ఆయన డిమాండ్ చేశారు కాంగ్రెస్ పార్టీ డీసీ సి ఏడు జిల్లాలకు ముదిరాజులకు కేటాయించాలని ఆయన డిమాండ్ చేశారు కాంగ్రెస్ పార్టీ పీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ ముదిరాజ్ బిడ్డలకు కేటాయించాలని ఆయన కోరారు ముదిరాజ్ పోరాట సమితి నేత శేఖర్ డిమాండ్ చేశారు బిసి ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు చిన్న రాములు మాట్లాడుతూ బీసీలు 42 శాతం రిజర్వేషన్ కల్పించినందుకు ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపారు బీసీలు సంక్షేమం కోసం అన్ని రాజకీయ పార్టీలు కృషి చేయాలని కోరారు ఈ సమావేశంలో శంకర్ ముదిరాజ్ పలువురు నేతలు బీసీల ఐక్యత కొరకు కృషి చేయాలని డిమాండ్ చేశారు జై బీసీ అంటూ నినాదాలతో హెూ రెత్తించారు జై ముదిరాజ్ అంటూ నినాదాలు చేశారు

## గీతం స్కూల్ ఆఫ్ సైన్స్‌లో రసాయన శాస్త్రంలో



### -ఆర్.శ్రీనివాసరెడ్డికి.. పీహెచ్.డీ

పఠాన్ చేరు, (లోకల్ గైడ్ ప్రతినిధి): హైదరాబాద్ గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ రసాయన శాస్త్ర విభాగానికి చెందిన పరిశోధక విద్యార్థి ఆర్.శ్రీనివాసరెడ్డి పీహెచ్.డీ పట్టాకు అర్హత సాధించారు. రిలుజోల్ 2-(4-అమినోఫెనిల్) బెంజోథియాజోల్, జీవసంబంధ స్థూల అణువులు (డీఎన్ఏ, సీరం అల్బుమిన్) మధ్య పరస్పర చర్యల పరిశీలన అంశంపై సిద్ధాంత వ్యాసాన్ని సమర్పించారు. ఈ పరిశోధన జీవక్రియాత్మక అణువులతో బెంజోథియాజోల్ అనలాగ్‌ల పరమాణు పరస్పర చర్యలను అర్థం చేసుకోవడంలో విలువైన సమాచారం అందిస్తూ, భవిష్యత్ ఔషధ రూపకల్పన, డ్రగ్ డెలివరీ సిస్టమ్స్ అభివృద్ధికి ఉపయోగపడే అవకాశాలు ఉన్నాయని మార్గదర్శకులు అసోసియేట్ ప్రొఫెసర్ డా. బిజయ కేతన్ సాహూ తెలిపారు. డాక్టర్ శ్రీనివాసరెడ్డి సాధనపై గీతం హైదరాబాదు అదనపు ఉపకులపతి ప్రొఫెసర్ డీ.ఎస్.రావు, రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, ప్రిన్సిపాల్ డా.ఎం.రెజా, రసాయనశాస్త్ర విభాగాధిపతి డా. గౌసియా బేగం, తదితరులు శుభాకాంక్షలు తెలిపారు.

## శేరిలింగంపల్లి, చందానగర్ సర్కిల్‌లలో విస్తృతంగా ఆక్రమ నిర్మాణాలు

### -అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్

### -మదర్ సేవా సమితి చైర్మన్ బద్దం కొండల్ రెడ్డి




హైదరాబాద్, (లోకల్ గైడ్ ప్రతినిధి): శేరిలింగంపల్లి పశ్చిమ జోన్ పరిధిలోని పలు ప్రాంతాలలో అనుమతులు తీసుకొని చిన్న స్థలాలలో (50, 100, 200 గజాలు) సెట్‌బ్యాక్ లేకుండా, పార్కింగ్ సౌకర్యం లేకుండా బహుళ అంతస్తుల భవనాలు, వాణిజ్య సముదాయాలు, హాస్టళ్లు, కో-లివింగ్ హెూటళ్లు, షోరూంలు నిర్మించి లక్షల రూపాయల లాభాలు పొందుతున్నారని బద్దం కొండల్ రెడ్డి, చైర్మన్ ఆరోపించారు. ఈ సందర్భంగా బద్దం కొండల్ రెడ్డి మాట్లాడుతూ.. శేరిలింగంపల్లి సర్కిల్ పరిధిలోని పాపిరెడ్డినగర్, రాజీవ్‌గృహకల్ప, డోయన్స్ కాలనీ, సుదర్శన్ నగర్, శిల్ప ఎన్క్లేవ్, శ్రీరామనగర్, రాజరాజేశ్వరీ కాలనీ, రాఘవేంద్ర కాలనీ, మాదాపూర్, సిద్దికినగర్, ప్రేమ్‌నగర్ వంటి ప్రాంతాలలో జి ం2 అనుమతి పొందిన ఇళ్ల స్థలాలపై పెద్దపెద్ద వ్యాపార సముదాయాలు అక్రమంగా నిర్మాణం అవుతున్నాయని తెలిపారు.అలాగే చందానగర్ సర్కిల్ పరిధిలోని చందానగర్, మదీనాగూడ, మియాపూర్, మాతృశ్రీనగర్, హఫీజ్‌పేట్, సుభాష్‌చంద్రబోస్ నగర్, భిక్షపతి నగర్, అయ్యప్ప సొసైటీ, గురుకుల్ ట్రస్ట్, ఖానామెట్ వంటి ప్రాంతాల్లో 100, 300 గజాల స్థలాలలో 5, 9 అంతస్తుల భవనాలు సెట్‌బ్యాక్ లేకుండా నిర్మించబడుతున్నాయని, వాటిలో చాలావరకు టౌన్ ప్లానింగ్ అధికారుల సహకారంతోనే జరుగుతు న్నాయని ఆయన వాపోయారు. కొంతమంది అధికారులు లంచాలు తీసుకొని అటువంటి భవనాలకు అక్రమంగా అక్యుపెన్సీ సర్టిఫికేట్లు జారీ చేస్తున్నారు. దీనివల్ల ప్రభుత్వ ఆదాయానికి గండికొడుతూ ప్రజా ప్రయోజనాలను దెబ్బతీస్తున్నారు అని అన్నారు. హైకోర్టు, గ్రీన్ ట్రిబ్యునల్ కోర్టులు ఇప్పటికే ఆక్రమ నిర్మాణాలపై పునరావృతంగా హెచ్చరించినప్పటికీ, సంబంధిత అధికారులు ఇంకా చర్యలు తీసుకోకపోవడం విచారకరమని పేర్కొన్నారు. ఈ అక్రమ నిర్మాణాల వల్ల అగ్నిప్రమాదాలు, ప్రాణ నష్టం వంటి ఘటనలు చోటుచేసుకోవడం రోజువారీ విషయమైపోయింది అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. జోనల్ కమిషనర్ పశ్చిమ జోన్ శేరిలింగంపల్లి ని ఈ అంశంపై తక్షణమే దృష్టి సారించి, ఆక్రమ నిర్మాణదారులపైనా, అవినీతి పాల్పడిన టౌన్ ప్లానింగ్ అధికారులపైనా కఠిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

లోకల్ గైడ్ ద్విభాషా దినపత్రిక తెలంగాణ

బుధవారం -29 అక్టోబర్,- 2025

# జయహో పొంగులేటి నినాదాలతో హోరెత్తిన ఖమ్మం రూరల్

జన్మదిన వేడుకల్లో పాల్గొన్న పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంపు కార్యాలయం ఇంచార్జి తుంబూరు దయాకర్ రెడ్డి



ఖమ్మం రూరల్: లోకల్ గైడ్ : ఖమ్మం రూరల్ మండలం ఎంవి పాలెం గ్రామం లో రాష్ట్ర రెవెన్యూ,గృహ నిర్మాణం,సమాచార శాఖల మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి గారి జన్మదిన వేడుకలను కాంగ్రెస్ నాయకులు ఘనంగా నిర్వహించారు.అనంతరం మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంపు కార్యాలయం ఇంచార్జి తుంబూరు దయాకర్ రెడ్డి కాంగ్రెస్ నాయకులు,శ్రీనన్న అభిమానులు ఏర్పాటు చేసిన భారీ కేక్ ను కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేశారు.అనంతరం పొంగులేటి శ్రీనివాసరెడ్డి జన్మదినం సందర్భంగా దయాకర్ రెడ్డి మాట్లాడుతూ మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి గారు పాలేరు నియోజకవర్గాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి చేస్తున్నారన్నారు.పాలేరు ప్రజల పెద్ద కొడుకుగా ఉండి వారి కష్టాలను తీరుస్తున్నారని ఆయన తెలిపారు. నిత్యం ప్రజల మధ్య ఉంటూ ప్రజల సమస్యలను తీరుస్తున్న గొప్ప నాయకుడని ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం రూరల్ మండలం కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు అధిక పాల్గొన్నారు

# శేరిలింగంపల్లిలో కార్తీక మాస మొదటి సోమవారం ప్రత్యేక పూజలు

-పాల్గొన్న..మారబోయిన రవి యాదవ్



శేరిలింగంపల్లి, (లోకల్ గైడ్ ప్రతినిధి): శేరిలింగంపల్లి నియోజకవర్గం లోని సురభి కాలనీ శ్రీ అభయాంజనేయ కాశి విశ్వేశ్వర రాజ రాజేశ్వరి దేవాలయంలో కార్తీక మాసం మొదటి సోమవారం సందర్భంగా ప్రత్యేక పూజా కార్యక్రమాలు, ఆకాశ దీపారాధన ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకుడు మారబోయిన రవి యాదవ్ భక్తులతో కలిసి స్వామివారి ప్రత్యేక పూజల్లో పాల్గొని ఆకాశ దీపాన్ని వెలిగించారు. అనంతరం నిర్వహించిన స్వామివారి ఊరేగింపు (శోభాయాత్ర)లో కూడా పాల్గొని భక్తులలో ఆధ్యాత్మిక ఉత్సాహం నింపారు. ఈ సందర్భంగా రవి యాదవ్ గారు మాట్లాడుతూ..కార్తీక మాసం పవిత్రమైనది. కాశి విశ్వేశ్వర స్వామి వారి ఆశీస్సులు నియోజక ప్రజలందరిపై ఉండాలని కోరుకుంటున్నాను అని అన్నారు. ఈ కార్యక్రమంలో కే.ఎన్.రాములు, వెంకటరెడ్డి, వాకిటి శంకర్, రాజు గౌడ్, సాయి నందన్ ముదిరాజ్, పవన్, శ్రీకాంత్ యాదవ్, కార్యకర్తలు, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఛఠ్ పూజ మహోత్సవ వేడుకలు

-పాల్గొన్న..రవి కుమార్ యాదవ్, బోయిన మహేష్ యాదవ్



శేరిలింగంపల్లి, (లోకల్ గైడ్ ప్రతినిధి): శేరిలింగంపల్లి నియోజకవర్గం లో ఛఠ్ పూజ మహోత్సవం ఆధ్యాత్మికంగా, ఘనంగా నిర్వహించారు. హఫీజ్‌పేట్, గంగారం, మియాపూర్ గ్రామాలలో జరిగిన ఈ పూజా కార్యక్రమాలలో బీజేపీ శేరిలింగంపల్లి అసెంబ్లీ కంటెస్టెడ్ ఎమ్మెల్యే, ఇంఛార్జి రవికుమార్ యాదవ్ పాల్గొని సూర్య భగవానుడిని ప్రార్థించారు. ఈ సందర్భంగా ఆయనతో పాటు బీజేపీ రాష్ట్ర ఓబీసీ మోర్చా కార్యవర్గ సభ్యుడు బోయిని మహేష్ యాదవ్ కూడా ప్రత్యేక పూజలలో పాల్గొని ఆశీస్సులు అందుకున్నారు. ఈ సందర్భంగా రవికుమార్ యాదవ్ మాట్లాడుతూ.. ప్రత్యక్ష దైవమైన సూర్య భగవానుడు మనుగడకు, జీవజాతుల కాపాడటానికి ప్రతీరోజూ కృషి చేస్తారు. ఆయనకు కృతజ్ఞతలు తెలియజేయడం అత్యంత పవిత్రమైన సంప్రదాయం. మనందరికీ ఆరోగ్యం, విజయం, దీర్ఘాయుష్షు ప్రసాదించాలని ఆ సూర్య భగవానుడిని ప్రార్థిస్తున్నాను అని తెలిపారు. ఈ ఛఠ్ పూజ వేడుకలలో రాధాకృష్ణ యాదవ్, శ్రీనివాస్, దేవాల్ యాదవ్, నందగోపాల్ యాదవ్, పవన్, రాజేష్, సత్యనారాయణ రాజు, పాలం శ్రీను, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

# నగరంలో వేర్వేరు చోట్ల ఆక్రమణల తొలగించిన హైడ్రా

-హస్తినాపురంలో కబ్జాల చెర వీడిన 1.27 ఎకరాల పార్కు

- చందానగర్ సర్కిల్లో 500 గజాల ప్రజావసరాల స్థలానికి విముక్తి




లోకల్ గైడ్ శేరిలింగంపల్లి:నగరంలోని వేర్వేరు ప్రాంతాల్లో ఆక్రమణలను హైడ్రా మంగళవారం తొలగించింది. ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదుల నేపథ్యంలో క్షేత్ర స్థాయిలో సంబంధిత అధికారులతో పరిశీలించిన



అనంతరం హైడ్రా కమిషనర్ శ్రీ ఏవీ రంగనాథ్ గారి ఆదేశాల మేరకు ఈ చర్యలు తీసుకుంది. రంగారెడ్డి జిల్లా సరూర్‌నగర్ మండలం కర్మన్‌ఘాట్ విలేజ్‌లోని హస్తినాపురం నార్త్ ఎక్స్‌టెన్షన్ కాలనీలో 1.27 ఎకరాల పార్కు కబ్జా చేశారంటూ అసోసియేషన్ ప్రతినిధులు హైడ్రాకు ఫిర్యాదు చేశారు. పార్కు స్థలాన్ని లేఔట్‌లో చూపించి తర్వాత ప్లాట్లుగా విక్రయిస్తున్నారనే ఫిర్యాదును క్షేత్రస్థాయిలో విచారించి ఆక్రమణలను హైడ్రా తొలగించింది. చుట్టూ ఫెన్సింగ్ వేసి హైడ్రా కాపాడినట్టు పేర్కొంటూ బోర్డులు ఏర్పాటు చేసింది. అలాగే శేరిలింగంపల్లి జోన్ చందానగర్ సర్కిల్ పరిధిలోని గంగారాం కాలనీలో సుభాష్‌నగర్ పేరిట 1974లో సోషల్ వెల్ఫేర్ డిపార్ట్‌మెంట్ వాళ్లు లే ఔట్ వేశారు. ఇందులో 700 గజాల స్థలాన్ని ప్రజావసరాలకు కేటాయించారు. పేదలకు ఉద్దేశించిన లే ఔట్‌లో బడాబాబు పాగా వేశారు. ఆ లేఔట్‌లో ప్రజావసరాలకు ఉద్దేశించిన స్థలాన్ని ప్లాట్లుగా మార్చాడు. ఇలా ఆక్రమణలకు గురైన స్థలాన్ని కాపాడాలని అక్కడి నివాసితులు ప్రజావాణిలో ఫిర్యాదు చేయగా ఆక్రమణలు తొలగించి హైడ్రా ఫెన్సింగ్ వేసింది.

# వరంగల్ లో మద్యం మత్తులో స్నేహితుల మధ్య ఘర్షణ..... ఒకరు మృతి



హనుమకొండ జిల్లా ప్రతినిధి(లోకల్ గైడ్):మద్యం మత్తులో స్నేహితుల మధ్య ఘర్షణ.....మాట మాట పెరగడంతో ఒకరిపై ఒకరు దాడికి పాల్పడిన స్నేహితులు..దాడిలో తీవ్రంగా గాయపడ్డ తూర్పు కోటకు చెందిన సంగరబోయిన సాయి అనే యువకుడు. .గాయపడిన సాయిని ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతి..ఖిలా వరంగల్ తూర్పు కోటలో ఘటన..సమాచారం అందుకున్న

మిల్స్ కాలనీ పోలీసులు..ఘటన స్థలానికి చేరుకొని విచారణ చేస్తున్న మిల్స్ కాలనీ సీఐ రమేష్..మద్యం సేవించి దాడి చేసుకున్న స్నేహితులను అదుపులోకి తీసుకుని విచారిస్తున్న పోలీసులు.. ఈ సంఘటనపై పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# ప్రతి గుండెకు చికిత్స, ప్రతి జీవితానికి భరోసా: డా. ప్రమోద్ కుమార్ కుచ్చులకంటి

# మెడికవర్ హాస్పిటల్స్ గారి 3000ం హృద్రోగుల చికిత్సా విజయాలు హృదయ సంరక్షణలో అత్యుత్తమతకు నిదర్శనం

హైదరాబాద్, అక్టోబర్ 28 : (లోకల్ గైడ్ ప్రతినిధి) మెడికవర్ ఆసుపత్రులు, సికింద్రాబాద్, సీనియర్ ఇంటర్వెన్షనల్ కార్డియాలజిస్టు డా. ప్రమోద్ కుమార్ కుచ్చులకంటి విశిష్ట విజయాన్ని గర్వంగా ప్రకటిస్తోంది. గత రెండు దశాబ్దాలుగా 20,000కిపైగా పీటీసీఏ (స్టెంట్) శస్త్రచికిత్సలను విజయవంతంగా నిర్వహించిన ఆయన, అందులో 3,000 మందికి పైగా రోగులను క్రమపద్ధతిలో ఫాలో-అప్ చేసిన అరుదైన రికార్డును నెలకొల్పారు ఎ ఇది ప్రపంచవ్యాప్తంగా ఒకే వైద్యుని ఆధ్వర్యంలో నిర్వహించిన అతిపెద్ద ఫాలో-అప్ అధ్యయనాల్లో ఒకటిగా గుర్తించబడింది.ఈ విశేష మైలురాయి, డా. ప్రమోద్ క్లినికల్ ఖచ్చితత్వం, రోగి భద్రత, మానవతా దృక్పథంతో కూడిన సేవ పట్ల ఆయన అచంచలమైన నిబద్ధతను ప్రతిబింబిస్తుంది. ప్రతి కేసు ఒక శస్త్రచికిత్స మాత్రమే కాకుండా ఎ ఒక రోగి తిరిగి పొందిన ఆశ, ధైర్యం, మరియు జీవన ప్రస్థానానికి ప్రతీక. ఆయన విశ్వాసం ప్రకారం, హృదయ చికిత్స సంఖ్యల గురించి కాదు, జీవాలను మార్చడమే లక్ష్యం.



**ఈ సందర్భంగా మాట్లాడుతూ లిడా. ప్రమోద్**



**కుమార్ కుచ్చులకంటి అన్నారు:**

"ప్రతి రోగి ఒక విశ్వాసం, ధైర్యం, ఆశ యొక్క కథ. ఆధునిక సాంకేతికత, ప్రపంచస్థాయి క్యాథ్ ల్యాబ్‌లు, మరియు మెడికవర్‌లోని అంకితభావంతో కూడిన హృదయ వైద్య బృందం సహాయంతో, సమగ్ర మరియు ప్రాణరక్షక హృదయ సంరక్షణను అందించేందుకు మేము పూర్తిగా సిద్ధంగా ఉన్నాం. నా లక్ష్యం ఎల్లప్పుడూ ప్రజలు ఆరోగ్యంగా, దీర్ఘకాలం జీవించేందుకు సమయోచిత, ఖచ్చితమైన మరియు కరుణతో కూడిన చికిత్సలను అందించడం."

**మెడికవర్ హాస్పిటల్స్ గ్రూప్ చైర్మన్ మేనేజింగ్ డైరెక్టర్ డా. అనిల్ కృష్ణ మాట్లాడుతూ అన్నారు:**

"డా. ప్రమోద్ గారి విజయం కేవలం సంఖ్యల మైలురాయిగా కాకుండా, దీర్ఘకాల రోగి సంరక్షణలో అగ్రగామి నిబద్ధతకు నిదర్శనం. ఆయన ఫాలో-అప్ పద్ధతి, శాస్త్రీయ డాక్యుమెంటేషన్, మరియు ఆధారిత ఫలితాల పట్ల చూపిన అంకితభావం మెడికవర్ యొక్క అసలైన ఆత్మను ప్రతిబింబిస్తుంది ఎ ఇక్కడ ప్రతి క్లినికల్ విజయం పరిశోధన, దయ, మరియు నిష్ఠతో ముడిపడి ఉంటుంది. సికింద్రాబాద్ మెడికవర్‌లో ఆయన సేవలు అందించడం మా గర్వకారణం."

ఈ డేటా దీర్ఘకాల ఫాలో-అప్ మరియు నివారణాత్మక సంరక్షణ హృదయ ఆరోగ్యాన్ని నిలబెట్టడంలో ఎంత ముఖ్యమో స్పష్టంగా చూపిస్తోంది. గత 20 సంవత్సరాలుగా డా. ప్రమోద్ రోగులను నిరంతరంగా పర్యవేక్షించడం ద్వారా, జటిలతలను తగ్గించి, ఆరోగ్య ఫలితాలను గణనీయంగా మెరుగుపరచగలమని నిరూపించారు ఎ ఇది మెడికవర్ యొక్క సమగ్ర "నిరంతర సంరక్షణ" మోడల్‌కు పూర్తిగా అనుగుణంగా ఉంది.అత్యాధునిక ఇమేజింగ్ సిస్టమ్స్, 24-7 హృదయ అత్యవసర సేవలు, మరియు నిపుణులైన కార్డియాలజీ బృందంతో, లిమెడికవర్ ఆసుపత్రులు, సికింద్రాబాద్‌లి, సాంకేతికత, నైపుణ్యం, మరియు దయను సమన్వయపరచి ఆరోగ్యవంతమైన సమాజాల నిర్మాణంలో విశ్వసనీయ కేంద్రంగా కొనసాగుతోంది ఎ ఒక్కో హృదయ స్పందనతో జీవనాన్ని నిర్మిస్తోంది.మెడికవర్ ఆసుపత్రుల గురించిమెడికవర్ ఆసుపత్రులు



భారతదేశంలో వేగంగా అభివృద్ధి చెందుతున్న ఆరోగ్య సంరక్షణ నెట్‌వర్క్‌లలో ఒకటి. 16 నగరాల్లో 24 ఆసుపత్రులతో విస్తరించి, అనేక విభాగాల్లో సమగ్ర వైద్య సేవలను అందిస్తోంది.క్లినికల్ ఎక్సలెన్స్, రోగి భద్రత, మరియు ఆధారిత వైద్య పద్ధతులపై దృష్టి సారించిన మెడికవర్, ప్రపంచస్థాయి ఆరోగ్య సేవలను అందరికీ సులభంగా, అందుబాటులోకి తీసుకురావడంలో కట్టుబడి ఉంది.

# గట్టులో ఘనంగా సహస్రార్జున జయంతి



గట్టు, లోకల్ గైడ్ :గట్టు మండల కేంద్రంలోని భవాని మాత ఆలయంలో మంగళవారం సహస్రర్జున జయంతిని ఎస్ ఎస్ కే సమాజ ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు. ముందుగా ఆయన చిత్రపటానికి పూజలు నిర్వహించారు. అనంతరం అయన ధైర్య సాహసాలు, సేవలను గుర్తు చేసుకున్నారు. సోమ వంశ క్షత్రియ నాయకులు పెద్ద అంబూస, చందు, వీరన్న, వెంకటేష్, శివుడు, పూజారి వీరన్న, విశ్వనాథ్ తదితరులు పాల్గొన్నారు.

# లాల్ బహదూర్ కళాశాల ఎన్సిసి ఆర్మీ ప్రత్యేక జాతీయ శిబిరానికి ఎంపిక

తెలంగాణ బెటాలియన్ నుండి శివాని ఆర్ఏ. బిఎ ఫస్ట్ ఇయర్



హనుమకొండ జిల్లా ప్రతినిధి(లోకల్ గైడ్):స్థానిక లాల్ బహదూర్ కళాశాల ఎన్సిసి ఆర్మీ పదవ తెలంగాణ బెటాలియన్ నుండి శివాని ఆర్ఏ., బిఎ ఫస్ట్ ఇయర్ తెలంగాణ రాష్ట్రం నుండి మేఘాలయ రాష్ట్రం కు ప్రత్యేక జాతీయ శిబిరానికి ఎంపికైన సందర్భంగా సోమవారం రోజున వెల్లినట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ అరుణ డి హెచ్ రావు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ అనంతపూర్ లో జరిగిన ప్రత్యేక శిబిరంలో ప్రతిభ ఆధారంగా శివానిని ఎంపిక చేసినట్లు ఆంధ్రప్రదేశ్ తెలంగాణ డైరెక్టర్ నుండి తెలంగాణ రాష్ట్రం నుంచి ఇద్దరు అమ్మాయిలు వరంగల్ గ్రూపు నుండి శివాని ఉండడం ఎంతో సంతోషంగా ఉందని ఎంతోమంది విద్యార్థులకు ఒక ప్రత్యేక ఆదర్శంగా నిలిచారని ఎన్సిసి లో ఇప్పటికే జాతీయ అడ్వెంచర్ క్యాంప్ కూల్మనాలి లో మే నెల లో పాల్గొన్నదని ఇప్పుడు మరొక ప్రత్యేక జాతీయ శిబిరానికి ఎంపిక కావడం ఎంతో సంతోషంగా ఉందని తెలంగాణకు వరంగల్ కు కళాశాలకు మంచి పేరు తీసుకురావాలని శివాని ఆర్ఏను ప్రిన్సిపాల్, కళాశాల చైర్మన్ ప్రొఫెసర్ భాగ్య నారాయణ ,సెక్రెటరీ వినయ్ కుమార్ ఎన్సిసి ఆఫీసర్ కెప్టెన్ డాక్టర్ ఎం సదానందం, ఎగ్జిబిషన్ కమిటీ మెంబర్స్, ఉస్మాని గ్రాండ్ వెడ్స్ అసోసియేషన్ హైదరాబాద్ అధ్యాపకులు,విద్యార్థిని ,విద్యార్థులు అభినందించారు ఇంతటి అవకాశం రావడానికి కటోరమైన శిక్ష నిచ్చిన 10వ తెలంగాణ బేటాలియన్ కమాండింగ్ ఆఫీసర్ కల్నల్ ఎస్ఎస్ రామదురై కు, ఏవో లెఫ్టినెంట్ కల్నల్ రవి సునారేకు, ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ప్రిన్సిపాల్ నవంబర్ 13 వ తారీకు తిరిగి వరంగల్ కు మేఘాలయ రాష్ట్రం నుంచి వస్తుందని ఎంతో ఆనందాన్ని వ్యక్తపరిచారు. వివిధ రాష్ట్రాల నుండి ప్రతిభ ఆధారంగా ప్రత్యేక జాతీయ శిబిరంలో కాండిడేట్ పాల్గొంటారు.

# స్ట్రాంగ్ రూమ్ వద్ద భద్రత పటిష్టంగా ఉండాలి

- జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్.



గద్వాల, లోకల్ గైడ్ :ఈవీఎంలు భద్రపరిచిన స్ట్రాంగ్ రూమ్ వద్ద భద్రత పటిష్టంగా ఉండాలని జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్ అన్నారు. జిల్లా కలెక్టర్ కార్యాలయ అవరణలో గల ఈవీఎం గోదాములో ఎలక్ట్రిక్ ఓటింగ్ మిషన్లు (ఈవీఎం) లు భద్రపరిచిన స్ట్రాంగ్ రూమ్ ను జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ మంగళవారం సంబంధిత అధికారులతో కలిసి తనిఖీ చేశారు. ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఈ తనిఖీ నిర్వహించారు. గద్వాల జిల్లాకు సంబంధించిన ఈవీఎంలు భద్రపరిచిన స్ట్రాంగ్ రూమ్ తో పాటు భద్రత నిర్వహణను పరిశీలించారు. ఈ సందర్భంగా స్ట్రాంగ్ రూమ్ నిర్వహణకు సంబంధించిన రికార్డులను తనిఖీ చేశారు. స్ట్రాంగ్ రూమ్ భద్రతలో భాగంగా ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలు పనితీరును పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ కరుణాకర్, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో ఇసుక రవాణా ప్రభుత్వ నిబంధనల ప్రకారమే జరగాలి

అక్రమ రవాణాపై కఠిన చర్యలు,

నాగర్ కర్నూలు జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్,



లోకల్ గైడ్ నాగర్ కర్నూల్ జిల్లా:ఇసుక తవ్వకం, రవాణా పూర్తిగా ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా జరగాలి, ఎక్కడా అవకతవకలు చోటు చేసుకోరాదు. జిల్లాలో ఎక్కడైనా అక్రమ ఇసుక రవాణా జరిగితే కఠిన చర్యలు తీసుకోవాలని, సంబంధిత వాహనాలను సీజ్ చేసి కేసులు నమోదు చేయాలని కలెక్టర్ బాదావత్ సంతోష్ అధికారులను ఆదేశించారు.నాగర్ కర్నూల్ జిల్లాలో స్థానిక అవసరాల మేరకు ఇసుక వినియోగం పారదర్శకంగా, ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా జరగాలని జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టర్ ఛాంబర్‌లో అదనపు కలెక్టర్ పి. అమరేందర్‌తో కలిసి జిల్లా స్థాయి సాండ్ కమిటీ సమావేశం నిర్వహించారు. సమావేశంలో ఉప్పునుంతల మండలం దాసర్లపల్లి గ్రామంలో ఉన్న రెండు ఇసుక రీచ్‌లకు సంబంధించి అధికారులు సమర్పించిన నివేదికలను కలెక్టర్ సవివరంగా పరిశీలించారు. తాడూరు మండలం పోతిరెడ్డిపల్లి గ్రామంలో కొనసాగుతున్న రీచ్‌లను కొనసాగించాలన్న ప్రతిపాదనలను కూడా ఆయన పరిశీలించారు. ఇసుక రవాణా మరియు నిల్వ విషయంలో ఎలాంటి అవకతవకలు చోటు చేసుకోకుండా అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.కలెక్టర్ బాదావత్ సంతోష్ మాట్లాడుతూ . జిల్లాలో ఎక్కడైనా అక్రమ ఇసుక రవాణా జరిగితే కఠిన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. సంబంధిత వాహనాలను సీజ్ చేసి వెంటనే కేసులు నమోదు చేయాలని ఆదేశించారు. ఇసుకను చట్టవిరుద్ధంగా తవ్వడం లేదా రవాణా చేయడంలో పాల్గొనే వారిపై కఠినమైన చర్యలు తీసుకోవాలని పోలీసు మరియు మైనింగ్ శాఖ అధికారులకు సూచించారు. ప్రభుత్వ ప్రాజెక్టులు, ఇందిరమ్మ ఇండ్లు, నిర్మాణ పనులకు ఇసుక కొరత రాకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఇసుక సరఫరా సమయానికి జరగడానికి ప్రతి మండలంలో అందుబాటులో ఉన్న రీచ్‌లను సక్రమంగా నిర్వహించాలని ఆయన సూచించారు.ఇసుక రవాణా పూర్తిగా ఆన్‌లైన్ విధానం ద్వారానే అనుమతించాలనీ, ఎన్ని టిప్పర్లు ఏ ప్రాంతానికి ఇసుకను తరలిస్తున్నాయో వివరాలు స్పష్టంగా నమోదు కావాలని కలెక్టర్ ఆదేశించారు. ఆన్‌లైన్ వ్యవస్థ ద్వారా అనుమతులు ఇవ్వడం వలన పారదర్శకత పెరుగుతుందని, అక్రమ రవాణా తగ్గుతుందని ఆయన పేర్కొన్నారు.ఇసుక రవాణా వ్యవస్థ నియంత్రణలో ఉండాలని, ప్రజలకు అవసరమైన ఇసుక సులభంగా అందుబాటులో ఉండేలా అధికారులు చూడాలని సూచించారు. ఎక్కడా అక్రమ రవాణా జరగకుండా పర్యవేక్షణ బలపరచాలని, ప్రతి టిప్పర్ కదలికపై సిస్టమ్ ద్వారా పర్యవేక్షణ ఉండాలని ఆయన తెలిపారు. జిల్లాలో ఇసుక వినియోగం పారదర్శకంగా సాగితే అభివృద్ధి పనులు వేగంగా ముందుకు సాగుతాయని కలెక్టర్ అభిప్రాయపడ్డారు.ఈ సమావేశంలో జిల్లా మైనింగ్ అధికారి వెంకటరమణ, జిల్లా నీటిపారుదల శాఖ అధికారి మురళి, జిల్లా భూగర్భ జల శాఖ అధికారిని దివ్య జ్యోతి, టీజీఎండిసి మేనేజర్ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# తుపాను ప్రభావంతో రైతులు నష్టపోకుండా చూడాలి

- జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్.

గద్వాల, లోకల్ గైడ్ :ముందా తుపాను ప్రభావం వల్ల రానున్న మూడు రోజులు జిల్లాలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరికలు చేసిన నేపథ్యంలో రైతులకు నష్టం వాటిల్లకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్ అధికారులను ఆదేశించారు. రైతులు ధాన్యం నిల్వలతో పాటు ఆయా ప్రాంతాల్లో ఆరబెట్టిన పంట ధాన్యం వర్షానికి తడిసి నష్టపోకుండా రైతులకు టార్పాలిన్లను అందుబాటులో ఉంచాలని అన్నారు. తుఫాను ప్రభావం గురించి రైతులకు తెలియజేస్తూ, అప్రమత్తం చేయాలని కలెక్టర్ సూచించారు. రానున్న మూడు రోజుల పాటు అవసరమైతే వరి కోతలు జరపకుండా రైతులకు క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించాలని అన్నారు. వరి ధాన్యం, పత్తి, మొక్కజొన్నలు కొనుగోళ్ల నేపథ్యం ధాన్యం తడిసి రైతులకు నష్టం జరగకుండా చర్యలు చేపట్టాలని అధికారులకు ఆదేశించారు

## మధ్యాహ్న భోజన పథకాన్ని అక్షయపాత్రకుఇవ్వద్దు సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి నిడిగొండ రజిత.



హనుమకొండ జిల్లా ప్రతినిధి(లోకల్ గైడ్): హనుమకొండ జిల్లా విద్యాశాఖ అధికారులు మధ్యాహ్న భోజన పథకం అక్షయపాత్రకు అప్పగించాలనే నిర్ణయాన్ని వెంటనే వెనక్కి తీసుకోవాలని,కార్మికులకు 8 నెలల జీతం విడుదల చేయాలని తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం కార్మికుల యూనియన్ సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి నిడిగొండ రజిత ప్రభుత్వాని డిమాండ్ చేశారు. మంగళవారం రోజు డిఈ ఓ కార్యాలయంలోని సూపర్డెంట్ కు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... మధ్యాహ్న భోజన పథకాన్ని అక్షయపాత్రకు ఇవ్వద్దని పెండింగ్ బిల్లులు రాక ఆర్థికంగా అప్పులను చేస్తూ పిల్లలకి పోషక ఆహారం అందించాలని ప్రభుత్వం పెట్టిన కొత్త మెనూ ప్రకారం మళ్లీ అప్పులు తెచ్చి పిల్లలకి మంచి పోషకాహారం అందిస్తుంటే ప్రభుత్వాలు మధ్యాహ్న భోజన పథకాలను అక్షయపాత్ర లాంటి ప్రైవేట్ సమస్తలకి కట్టపెట్టాలని నిర్ణయాలు తీసుకురావడం అనేది సరి అయినది కాదు అని మీరు వెంటనే ఈ అక్షయపాత్రను రద్దు చేయాలని పెండింగ్లో ఉన్న బిల్లులను ఇవ్వాలని ఆమే డిమాండ్ చేశారు. యూనియన్ నాయకులు కే. శాంత, పద్మ, ప్రేమలత,సంధ్య, సరోజన,సరిత, కల్పన, మమత, పర్వీన్,గౌసియా బేగం, తదితరులు పాల్గొన్నారు.

## బోయిన్ పల్లి గ్రామంలో నూతన రేషన్ కార్డుల పంపిణీ



మిడ్జిల్ అక్టోబర్ 28(లోకల్ గైడ్): మిడ్జిల్ మండల పరిధిలోని బోయిన్‌పల్లి గ్రామంలో నూతనంగా మంజూరైన రేషన్ కార్డులను ఏమ్మెల్యే అనిరుధ్ రెడ్డి ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ సర్పంచ్ పసుల ప్రశాంత్ రెడ్డి మంగళవారం లబ్ధిదారులకు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం రేషన్ కార్డులను ప్రజలకు అందజేస్తున్నందుకు సంతోషంగా ఉందని తెలిపారు. త్వరలో మరిన్ని కార్డులు కూడా జారీ చేయనున్నట్లు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీ శ్రీనివాస్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ బంగారయ్య , స్థానిక నాయకులు వెంకట్ నారాయణ, రామస్వామి, మహమూద్, రాజు, శ్రీను గౌడ్, శివ తదితరులు పాల్గొన్నారు.

## ఎంపిడిఓ వేధింపులతో ఉద్యోగి మృతి.. ఉద్యోగులను వేధించడమే ఎంపీడీవో పనితీరు...



మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్) మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి మండల ఎంపిడిఓ మహేందర్ వేధింపుల కారణంగా బెల్లంపల్లి మండలంలో ఎంజిఎన్ఆర్ ఈజిఎస్ టిఎ గా పనిచేస్తున్న దుగుట భార్గవ్ మరణించాడని తోటి సిబ్బంది ఆరోపించారు.అగ్రకులానికి చెందిన ఎంపిడిఓ ప్రతీ రోజు కార్యాలయంలోని ఉద్యోగులను,మరీ ముఖ్యంగా దళిత ఉద్యోగులను అందరినీ బెదిరించి అక్రమంగా డబ్బులు వసూలు చేస్తున్నాడని వారు తెలిపారు.డబ్బులు ఇవ్వని వారిని వృత్తిపరంగా మానసికంగా వేధించాడని తెలిపారు.అతని వేధింపుల కారణంగానే ఒత్తిడికి గురైన తమ సహా ఉద్యోగి మరణించాడని వాపోయారు.అగ్రకుల దురహంకారంతో కిందిస్థాయి ఉద్యోగులను వేదించడమే ఆయన పనితనానికి నిదర్శనం అని అన్నారు.ప్రతిరోజు పని స్థలాల వద్దకు వెళ్లి వచ్చి తాము పనిచేయడం లేదని అసత్య ఆరోపణలు చేస్తు మెమోలు జారీ చేస్తు తమను వేధింపులకు గురి చేస్తుండే వాడని ఆరోపించారు.బెల్లంపల్లి ఎంపిడిఓ ను వెంటనే సస్పెండ్ చేసి తమ కుటుంబానికి న్యాయం జరిగేలా ప్రభుత్వం,ఉన్నతాధికారులు స్పందించి సరైన చర్యలు తీసుకోవాలని మృతుని కుటుంబీకులు,బంధువులు డిమాండ్ చేశారు.

# రోడ్డు ప్రమాదల నివారణకు విలేజ్ రోడ్డు సేఫ్టీ కమిటీలు

- జిల్లా ఎస్పీ టి. శ్రీనివాసరావు.



గద్వాల, లోకల్ గైడ్ :జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణకి విలేజ్ రోడ్డు సేఫ్టీ కమిటీల ఏర్పాటును ఏర్పాటు చెయ్యాలని, ప్రతి స్టేషన్ హౌస్ ఆఫీసర్ పిటిషన్ ఎంక్వైరీలో భాగంగా గ్రామాలకు వెళ్లాలని జిల్లా ఎస్పీ టి. శ్రీనివాస రావు పోలీస్ అధికారులను ఆదేశించారు. మంగళవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో లోని కాన్ఫరెన్స్ హాల్ లో జిల్లా పోలీస్ అధికారులతో నెలవారి నేర సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీస్ సిబ్బంది విధి నిర్వహణలో నిబద్ధతను కలిగి ఉండాలని, పక్షపాతం లేకుండా సమానత్వం పాటించాలని, బాధితు లందరినీ ఒకే విధంగా న్యాయం జరిగేలా చూడాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఆయా పోలీస్ స్టేషన్ల పరిధిలోని రౌడీషీటర్, సస్పెక్ట్ షీటర్స్ గురించి ఆరా తీసి, వారిని ఎప్పటికప్పుడు మానిటర్ చేస్తూ ఉండాలని, వారి వివరాలను ఎప్పటికప్పుడు అప్డేట్ చేస్తూ ఉండాలని ఆదేశించారు. ఈ నెలలో నమోదైన కేసుల వివరాలపై పోలీస్ స్టేషన్ ల వారీగా ఆరా తీసి, కేసులలో త్వరితగతిన దర్యాప్తు పూర్తి చేయాలని ఆదేశాలు జారీ చేశారు. దొంగతనాలు, ఆర్థిక నేరాలలో ఫిర్యాదుదారులకు న్యాయం జరిగేలా దర్యాప్తును ముమ్మరం చేయాలని, పోగొట్టుకున్న నగదు, వస్తువులను బాధితులకు అప్పగించేలా కృషి చేయాలి అని ఆదేశించారు. రోడ్డు ప్రమాదాలపై ప్రజలలో అవగాహన కల్పించాలన్నారు. రోడ్డు ప్రమాదాలను నివారించేలా ఎన్ హెచ్ 44 ను కవర్ చేస్తున్న పోలీస్ స్టేషన్ లు అన్ని విలేజ్ రోడ్డు సేఫ్టీ కమిటీలను ఏర్పాటు చేశారు. మహిళలపై జరిగే నేరాలలో వీలైనంత త్వరగా విచారణ చేసి పరిష్కరించడానికి తగిన చర్యలు తీసుకోవాలి అని ఆదేశించారు. యువత ఆన్లైన్ బెట్టింగ్ వలలో పడి మోసపోకుండా పోలీస్ స్టేషన్ ల వారీగా అవగాహన సదస్సులు నిర్వహించాలని సూచించారు. ఆయా పోలీస్ స్టేషన్ ల పరిధి లో విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అదేశించారు. ఈ కార్యక్రమంలో గద్వాల డీఎస్పీ. మొగిలయ్య, ఎస్.బి ఇన్స్పెక్టర్ రవి, సిఐలు శ్రీను, రవి బాబు, టాటా బాబు, అన్ని పోలీస్ స్టేషన్ల ఎస్ఐలు, డిసిఆర్బి ఎస్సై బి. స్వాతి, ఐటీ కోర్ ఎస్సై సుకుర్, డిసిఆర్బి, సైబర్ క్రైమ్ సిబ్బంది పాల్గొన్నారు.

## జి హెచ్ జెహౌసిగ్ సొసైటీ సభ్యులకు విజ్ఞప్తి

నవంబర్ 5న సర్వసభ్య సమావేశం



హైదరాబాద్ అక్టోబర్ 28 :(లోకల్ గైడ్)మన గ్రేటర్ హైదరాబాద్ జర్నలిస్ట్స్ మ్యూచువల్లీ ఎయిడెడ్ కో-ఆపరేటీవ్ హౌసింగ్ సొసైటీ సర్వసభ్య సమావేశం నవంబర్ 5వ తేదీ బుధవారం నిర్వహించాలని నిర్ణయించడం జరిగింది. చిక్కడపల్లిలోని త్యాగరాయ గానసభలో ఉదయం 10 గంటలకు జరిగే ఈ సమావేశం అత్యంత కీలకమైంది. ఇళ్ళస్థలాలపై భవిష్యత్ కార్యాచరణతో కూడిన ప్రణాళికను రూపొందించాల్సి ఉంది. కార్యాచరణతో ముందుకు పోకపోతే మనకు ఎప్పటికీ ఇండ్ల స్థలాలు రావు. అందుకే సభ్యులందరు ఆ రోజు ఇతర పనులేమీ పెట్టుకోకుండా ఒక్కపూట మీ కోసం సమయం కేటాయించి తప్పనిసరిగా సకాలంలో ఈ సమావేశానికి హాజరుకావాలని కోరుతున్నాం. మామిడి సోమయ్య, అధ్యక్షుడు,బొల్లం శ్రీనివాస్, కార్యదర్శి,మామిడి సోమయ్య, అధ్యక్షుడు

## పాఠశాల విద్యార్థులకు ఓపెన్ హౌస్ కార్యక్రమం.

సి ఐ కమలాకర్ ఆధ్వర్యంలో అవగాహన కల్పించిన పోలీసులు.



జడ్చర్ల అక్టోబర్ 28 (లోకల్ గైడ్):జడ్చర్ల కేంద్రంలోని పోలీస్ స్టేషన్లో వివిధ రకాల ఆయుధాలు. పోలీస్ పనితీరును. వారి చట్టాలు. వారి రక్షణ వ్యవస్థ సేవలను విద్యార్థులకు అర్థమయ్యేటట్లు వివరించడంతోపాటు ప్రత్యక్షంగా చూపించటానికి ఓపెన్ హౌస్ కార్యక్రమాన్ని నిర్వహించిన జడ్చర్ల పోలీసులు. మంగళవారం రోజు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గంగాపూర్ లో చదివే 8 వ తరగతి మరియు పదవ తరగతి చదివే విద్యార్థులను జడ్చర్ల స్టేషన్ పోలీసులు ప్రత్యేక బస్సులలో తీసుకువచ్చి సి.ఐ కమలాకర్ ఆధ్వర్యంలో పోలీసులు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు అనంతప్ప. ఉపాధ్యాయులు జరీనా బేగం. తిరుపతి రెడ్డి. కవిత. షర్మిల. జ్యోతి. మరియు శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## మానవత్వం చాటుకున్న ట్రాఫిక్ ఎస్ఐ బాలచంద్రుడు



గద్వాల, లోకల్ గైడ్:జిల్లా కేంద్రంలోని వడ్డే వీధికి చెందిన 60 ఏళ్ల వడ్డే వెంకటన్న (మేస్త్రీ)కి షుగర్ వ్యాధి కారణంగా కాలును తొలగించారు. దీంతో వెంకటన్న ప్రస్తుతం ఎటువంటి పని చేయలేని నిస్సహాయ స్థితిలో ఉన్నారు. ఈ విషయం తెలుసుకున్న గద్వాల పట్టణ ట్రాఫిక్ ఎస్ఐ బాలచంద్రుడు వెంటనే స్పందించారు.మానవతా దృక్పథంతో వెంకటన్నను కలిసి, ఆయనకు రెండు జతల బట్టలను అందించారు. గతంలో మేస్త్రీగా పనిచేసి, ప్రస్తుతం నిస్సత్తువతో ఉన్న వృద్ధుడికి ఎస్ఐ చూపిన దాతృత్వంపై స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఎస్ఐ బాలచంద్రుడుతో పాటు సిబ్బంది రమేష్, 27వ వార్డుకు చెందిన కృష్ణ పాల్గొన్నారు.

## ఘనంగా క్లాస్మేట్ క్లబ్ ఆధ్వర్యంలో కలెక్టర్ పుట్టినరోజు వేడుకలు



లోకల్ గైడ్ నాగర్ కర్నూల్ జిల్లా: నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ పుట్టినరోజు సందర్భంగా క్లాస్మేట్ క్లబ్ తెలంగాణ ఆధ్వర్యంలో పదివేల పుస్తకాల పంపిణీ చేయడం జరిగిందని క్లాస్ మెట్ క్లబ్ వ్యవస్థాపక అధ్యక్షులు వాసా రాఘవేందర్ తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్లాస్మేట్ క్లబ్ ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గగ్గలపల్లి విద్యార్థులకు దేశ నాయకులు స్వాతంత్ర సమరయోధులకు సంబంధించిన 100 పుస్తకాలను పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ పి రాజశేఖర్ రావు కి అందివ్వడం జరిగిందిఅని అయన తెలిపారు ఈ పుస్తకాల ద్వారావిద్యార్థులలో దేశభక్తిని పెంపొందించడమే కాకా విద్యార్థులు తమ జీవితాలను ఎలా మలుచుకోవాలో తెలుస్తుందని ఆయన అభిప్రాయపడ్డారు నేటి యువత అనేక రకాలైన చెడు అలవాట్లకు బానిసలుగా మారుతున్న తరుణంలో నేటి విద్యార్థులే రేపటి పౌరులు గనుక విద్యార్థి దశలోనే దేశ నాయకుల జీవిత చరిత్రలను వారి జీవితాల్లో వారి యొక్క అనుభవాలను తెలుసుకొని సమాజంలో ఏ విధంగా జీవించాలో అర్థమవుతుందని అందుకే ప్రతి విద్యార్థి ఈ పుస్తకాలు చదివే విధంగా అధ్యాపకులు సహకరించాలని సూచించారు మన జిల్లా కలెక్టర్ బాధావత్ సంతోష్ జన్మదిన సందర్భంగా విద్యార్థులకు పుస్తకాలు అందజేయడం సంతోషకరమని తెలియజేశారు ఈ కార్యక్రమంలో క్లాస్మేట్ క్లబ్ రాష్ట్ర అధ్యక్షులు పోల శ్రీనివాసులు జిల్లా మరియు మాజీ అధ్యక్షుడు రాజశేఖర్ రావు జిల్లా అధ్యక్షులు కే పి ప్రసాద్ జిల్లా కార్యదర్శి రమణ కుమార్ పాఠశాల సీనియర్ ఉపాధ్యాయులు ఎం నాగరాజు గలపల్లి పాఠశాల తెలుగు ఉపాధ్యాయులు శ్రీ జి వెంకటేశ్వర్లు కలెక్టర్ కి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమం నిర్వహించడానికి సహకరించిన మాచిపెద్ది విశ్వనాథం కుమారుడు శంకరయ్య కు ప్రత్యేకధన్యవాదములు తెలిపారు

# పోలీస్ శాఖ పట్ల గౌరవం బాధ్యతాభావం కలిగి ఉండాలి

ఎస్సై శివ నాగేశ్వర్



మిడ్జిల్ అక్టోబర్ 28(లోకల్ గైడ్) : పోలీస్ శాఖ పట్ల గౌరవం, బాధ్యత భావం కలిగి ఉండాలని మిడ్జిల్ ఎస్సై శివ నాగేశ్వర్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు పోలీసుల సేవల పట్ల అవగాహన కల్పించారు. మిడ్జిల్ పోలీస్ స్టేషన్‌లో మంగళవారం ఓపెన్ హౌస్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు చట్టాలు, నేరాలు, శిక్షలు, పోలీస్ స్టేషన్ నిర్వహణ, ఆయుధాల వినియోగం పలు అంశాలపై అవగాహన కలిగించారు. విద్యార్థులకు పోలీస్ స్టేషన్‌లోని రిసెప్షన్, సీసీటీఎన్ఎస్ సిస్టమ్, లాకప్ గది, రికార్డుల నిర్వహణ, విచారణ విధానం గురించి ఆసక్తిగా పరిశీలించారు. పోలీస్ సిబ్బంది



పనితీరు, నేరాల నియంత్రణ, తీసుకునే చర్యల గురించి సమగ్రంగా సిబ్బంది విద్యార్థులకు వివరించారు. విద్యార్థుల సందేహాలను పోలీసులు నివృత్తి చేశారు. విద్యార్థులకు శక్తి యాప్, పోక్సో యాక్ట్, సైబర్ నేరాలు, మత్తు పదార్థాల వల్ల కలిగే అనర్థాలపై అవగాహన కల్పించారు. విద్యార్థులపై సెల్‌ఫోన్, సోషల్ మీడియా ప్రభావంపై ఆయన వివరించారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ తిరుపతయ్య, పోలీస్ సిబ్బంది నారాయణరెడ్డి, ఆంజనేయులు, అధ్యాపకులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

## డిజిటల్ మీడియా జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలంటూ ప్రజాభవన్లో వినతి.

**డిజిటల్ మీడియాకు చట్టబద్ధత కల్పించాలి.**

**డిజిటల్ మీడియాలో పనిచేస్తున్న జర్నలిస్టులకు అక్రిడేషన్ కార్డులు ఇవ్వాలి.**




జడ్చర్ల అక్టోబర్ 28 (లోకల్ గైడ్):డిజిటల్ మీడియా జర్నలిస్ట్ యూనియన్ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో. డిజిటల్ మీడియా జర్నలిస్టుల సమస్యలు పరిష్కారం చేయాలంటూ మంగళవారం ప్రజాభవన్ లో వినతి పత్రం అందజేయడం జరిగింది. దీనిపై ప్రజాభవన్ ఇన్చార్జి చిన్నారెడ్డి, అధికారిని దివ్యను కలసి తమ సమస్యలను పరిష్కరించాలని వినతి పత్రాన్ని అందజేశారు. డిజిటల్ మీడియాకు చట్టబద్ధత కల్పించాలని. డిజిటల్ మీడియాలో పనిచేస్తున్న జర్నలిస్టులకు అక్రిడేషన్ కార్డు ఇవ్వాలని. తదితర సమస్యలు పరిష్కరించాలని విన్నవించారు. దీనిపై వారు స్పందించి సమాచార శాఖ కమిషనర్ కు ఫోన్లో మాట్లాడి సమస్యను పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని కమిషనర్ కు తెలిపారు.

## తన బావ (కేసీఆర్ 7వ సోదరి, అక్క లక్ష్మీ భర్త ),

మాజీ మంత్రి, పార్టీ సీనియర్ నేత తన్నీరు హరీశ్ రావు తండ్రి, తన్నీరు సత్యనారాయణ మరణం పట్ల బీఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్ సంతాపం ప్రకటించారు.



హైదరాబాద్ అక్టోబర్ 28 : (లోకల్ గైడ్ ప్రతినిధి)తన బావతో తనకున్న అనుబంధాన్ని స్మరించుకుని, వారి మృతి పట్ల విచారం వ్యక్తం చేశారు. సత్యనారాయణ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు.సమాచారం తెలిసిన వెంటనే హరీష్ రావు కు ఫోన్ చేసి పరామర్శించిన కేసీఆర్, కుటుంబ సభ్యులను ఓదార్చారు. తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు.మరికాసేపట్లో వారి నివాసానికి వెళ్లి, దివంగత సత్యనారాయణ పార్థివ దేహానికి నివాళులు అర్పించి, తన సోదరిని, కుటుంబ సభ్యులను కేసీఆర్ ఓదార్చనున్నా రు

## నాగర్ కర్నూల్ జిల్లా పోలీస్ కార్యాలయం మరియు నాగర్ కర్నూల్ పోలీస్ స్టేషన్ను తనిఖీ చేసిన 7వజోన్ డిఐజి ఎల్ ఎస్ చౌహాన్



లోకల్ గైడ్ నాగర్ కర్నూల్ జిల్లా:మంగళవారం నాగర్ కర్నూల్ జిల్లా పోలీస్ కార్యాలయం మరియు నాగర్ కర్నూల్ పోలీస్ స్టేషన్ ను 7వ జోన్ డీఐజీ ఎల్ ఎస్ చౌహన్ తనిఖీ చేశారు ఈ సందర్భంగా అన్ని రికార్డ్స్ లను మరియు వివిధ విభాగాలను తనిఖీ చేయడం జరిగిందని అలాగే అన్ని రికార్డ్స్ పరిశీలించిన అనంతరం అయన మాట్లాడుతూ అన్ని సక్రమంగా ఉన్నాయని మంచిగా పని చేసి మీ జిల్లాకి మంచి పేరు తేవాలని ఇప్పటివరకు నిర్వహించిన అన్ని కార్యక్రమాలు విజయవంతంగా చేశారని అలాగే రాబోయే రోజుల్లో కూడా నిర్వహించాలని సలహాలు సూచనలు ఇవ్వడం జరిగిందని



జిల్లా ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్ తెలిపారు , ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ ఎన్ వెంకటేశ్వర్లు నాగర్కర్నూల్ డిఎస్పి శ్రీనివాస్ నాగర్ కర్నూల్ సీఐ అశోక్ రెడ్డి , డి సి ఆర్ బి సి ఐ ఉపేందర్ రావు , ఎస్బిసిఐ కనకయ్య నాగర్ కర్నూల్ ఆర్ ఐ జగన్ తో పాటు జిల్లాలో ఉన్న పోలీస్ ఆఫీసర్స్ పాల్గొన్నారు

## మాజీ మంత్రి హరీష్ రావు తండ్రి సత్యనారాయణ పార్థివ దేహానికి

-నివాళులు అర్పించిన మారబోయిన..రవి యాదవ్



శేరిలింగంపల్లి, (లోకల్ గైడ్ ప్రతినిధి): మాజీ మంత్రి, ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు తండ్రి తన్నీరు సత్యనారాయణ కన్నుమూయడం పట్ల శేరిలింగంపల్లి బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు మారబోయిన రవి యాదవ్ తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. మంగళవారం సిద్దిపేటలో సత్యనారాయణ పార్థివ దేహాన్ని మారబోయిన రవి యాదవ్ సందర్శించి పుష్పాంజలి ఘటించారు. అనంతరం హరీష్ రావు కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా మారబోయిన రవి యాదవ్ మాట్లాడుతూ..సత్య నారయణ సేవాభావం, మంచితనం, క్రమశిక్షణకు ప్రతీక అని, ఆయన సంస్కారాలు, విలువలు, సమాజ సేవా పథం హరీష్ రావుని ప్రజానుకూల నాయకుడిగా తీర్చిదిద్దాయి. ఆయన మరణం రాష్ట్రానికి, ముఖ్యంగా ప్రజా సేవా రంగానికి తీరని లోటు అని అన్నారు. సత్యనారాయణ ఆత్మకు శాంతి చేకూరాలని, కుటుంబ సభ్యులు, అభిమానులకు భగవంతుడు ధైర్యం ఇవ్వాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు

## కెరిమెరి పోలీసుల ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం




మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాలలో భాగంగా కెరిమెరి పోలీసుల ఆధ్వర్యంలో మంగళవారం రక్తదాన శిబిరం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ఆసిఫాబాద్ ఎఎస్పి చిత్తరంజన్ హాజరై రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎఎస్పి మాట్లాడుతు రక్తదానం చేయడం మనిషి చేయగల అత్యున్నత సేవల్లో ఒకటి అని అన్నారు.ఇలాంటి సేవా కార్యక్రమాలు సమాజంలో మానవతా విలువలను పెంపొందిస్తాయని,అమరవీరుల స్ఫూర్తినీ ఎప్పటికీ నిలిచిపోయేలా చేస్తాయని తెలిపారు.కెరిమెరి మండల పరిధిలోని వివిధ గ్రామాల నుండి 71మంది యువత రక్తదానానికి ముందుకు తరలివచ్చారని,కార్యక్రమంలో పాల్గొన్న యువతకు అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సిఐ సత్యనారాయణ,ఎస్సై మధుకర్ పోలీస్ సిబ్బంది స్థానిక ప్రజలు పాల్గొన్నారు.మాదకద్రవ్యాల ముప్పుపై వ్యాసరచన పోటీలు.పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాల లో భాగంగా వాంకిడి పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో కెజిబివి కస్తూర్బా గాంధీ బాలికా పాఠశాలలో మాదకద్రవ్యాల నివారణలో పోలీసుల పాత్ర,విద్యార్థులు మాదకద్రవ్యాలకు ఏ విధంగా దూరంగా ఉండాలి అనే అంశంపై వ్యాసరచన పోటీలు నిర్వహించారు.ఈ సందర్భంగా వాంకిడి ఎస్సై మహేందర్ మాట్లాడుతు మాదకద్రవ్యాలు ఒకసారి అలవాటయితే జీవితాన్ని చీకటిలోకి నెడతాయని,పోలీసులు మాదకద్రవ్యాలవ్యాప్తిని అరికట్టడంలో ముందుండి పోరాడుతున్నారని తెలిపారు.యువత జాగ్రత్తగా ఉండి ఈ ప్రమాదకర అలవాట్లను పూర్తిగా దూరం పెట్టాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో వాంకిడి సిబ్బంది,పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## బొల్లారంలో ఛఠ్ పూజ సందర్భంగా చీరలు, పాలు, పండ్ల పంపిణీ

-పాల్గొన్న..ఎంపీ రఘునందన్ రావు, ఎమ్మెల్సీ అంజిరెడ్డి




పఠాన్ చేరు, (లోకల్ గైడ్ ప్రతినిధి): పఠాన్ చేరు నియోజకవర్గంలోని బొల్లారం మున్సిపల్ పరిధిలో ఛఠ్ పూజ వేడుకలను పురస్కరించు కుని వ్రతం ఆచరించే మహిళలకు చీరలు, పాలు, పండ్లు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మెదక్ ఎంపీ రఘునందన్, గ్రాడ్యుయేషన్ ఎమ్మెల్సీ అంజి రెడ్డి, బొల్లారం మున్సిపల్ పట్టణ బీజెపి అధ్యక్షులు కె.జె.ఆర్ ఆనంద్ కృష్ణారెడ్డి, బొల్లారం సీఐ రవీందర్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ కిషన్ పాల్గొన్నారు. జన సేవ సంఘ్ ఛఠ్ పూజా సమితి ఆధ్వర్యంలో నవంబర్ 27, 28, 2025 తేదీలలో ఈ పూజ ఘనంగా నిర్వహించారు. బీహార్, జార?ండ్ ప్రాంతాల ఆచారాలను ప్రతిబింబిస్తూ, భక్తులు పెద్ద సంఖ్యలో చెరువు తీరంలో సూర్య భగవానుడికి అర్ఘ్యాలు సమర్పించారు. ఈ సందర్భంగా ఆనంద్ కృష్ణారెడ్డి మాట్లాడుతూ.. మీరు ఎక్కడి నుండి వచ్చారన్నది ముఖ్యం కాదు, బొల్లారం మీ ఇల్లు, అందరం కలిసిమెలిసి జీవించాలి అని, భక్తుల కోసం లక్ష ఇరవై వేల రూపాయల విలువైన చీరలు, పండ్లు, పాలు పంపిణీ చేసినందుకు ఆనందంగా ఉంది అని, కమిటీ అధ్యక్షుడు నరేంద్రకు ఆనంద్ కృష్ణారెడ్డికి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రవీందర్ రెడ్డి, మేఘనా రెడ్డి, రాఘవేంద్ర రెడ్డి, సరిత, శ్రీకాంత్ చారి, అఖిల్, అరుణ్, బన్నీ, మోహిత్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళలకు రొమ్ము క్యాన్సర్ పట్ల అవగాహన ఎంతో అవసరం

### న్యాయమూర్తి వి.బి.నిర్మలా గీతాంబ.



హనుమకొండ జిల్లా ప్రతినిధి(లోకల్ గైడ్):వరంగల్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి వి.బి.నిర్మలా గీతాంబ.మంగళవారం రోజున రెనోవా బన్ను క్యాన్సర్ హాస్పిటల్స్ వారు నిర్వహించిన వాకథాన్ లో వరంగల్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి వి.బి.నిర్మలా గీతాంబ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వ్యాధిగ్రస్తులకు పండ్లను అందించారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి వి.బి..నిర్మలా గితాంబ మాట్లాడుతూ "క్యాన్సర్ మహమ్మారిని ముందే గ్రహించగలిగితే, దాని నివారణ సులభతరం అవుతుందని, తద్వారా ప్రాణాపాయ స్థితి నుండి బయటపడవచ్చని తెలిపారు. సరైన అవగాహన లేక మహిళలు రొమ్ము క్యాన్సర్ బారిన పడుతున్నారని, భయం కన్నా ప్రాణం విలువైనదని తెలిపారు. క్యాన్సర్ చికిత్సలకు నిపుణులైన వైద్యులు, అత్యాధునిక వైద్య సదుపాయాలతో క్యాన్సర్ ను మొదటి దశలోనే ఆపడం సులభతరమని పేర్కొన్నారు. క్యాన్సర్ మహమ్మారి నుండి కోలుకున్న వారిని ఉదాహరణగా తీసుకొని ధైర్యంగా ఉండాలని తెలిపారు. క్యాన్సర్ పై అవగాహన కలిగి ఉండి, సరైన నియమ నిబంధనలు పాటిస్తే క్యాన్సర్ ను ఎదుర్కొనవచ్చును అని తెలిపారు. రెగ్యులర్గా పరీక్షలు చేయించుకోవడం మనకి, మన కుటుంబానికి మనం ఇచ్చే గొప్ప బహుమతిగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా న్యాయవాధికార సంస్థ కార్యదర్శి ఎం.సాయికుమార్, వరంగల్ జిల్లా న్యాయవాదుల సంఘం అధ్యక్షులు వలుస.సుధీర్, రెనోవ బన్ను క్యాన్సర్ హాస్పిటల్ నుండి డాక్టర్ ప్రియాంక, శివకుమార్, వినోద్ కుమార్, విష్ణువర్ధన్ రెడ్డి, తరుణ్ రెడ్డి, రవీందర్ రెడ్డి, డాక్టర్ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ములుగు రోడ్డు నుండి హనుమకొండ చౌరస్తా వరకు ర్యాలీగా వాకతాన్ నిర్వహించడం జరిగిందని తెలిపారు.

## కేజీబీవీలో పోస్టుల భర్తీకి సర్టిఫికెట్ వెరిఫికేషన్, డిఇఓ రమేష్ కుమార్



లోకల్ గైడ్ నాగర్ కర్నూల్ జిల్లా:నాగర్ కర్నూల్ జిల్లాలో వివిధ కేజీబీవీల్లో ఖాళీగా ఉన్న అకౌంటెంట్, ఏఎన్ఎం పోస్టులు భర్తీకి మెరిట్ జాబితా నుండి 1:3 నిష్పత్తి నుండి బుధవారం సర్టిఫికెట్ల వెరిఫికేషన్ నిర్వహించనున్నట్లు డిఈఓ రమేష్ కుమార్ మంగళవారం సాయంత్రం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో కేజీబీవీలో 6 అకౌంటెంట్లు, 2 ఏఎన్ఎం, యుఆర్ఎస్ లో 1 అకౌంటెంట్ ఖాళీలను భర్తీ చేయనున్నట్లు ఆయన తెలిపారు. గతంలో నిర్వహించిన పరీక్షలో మిగిలిన అభ్యర్థులతో మెరిట్, రోస్టర్ ప్రకారం ఖాళీలు భర్తీ ప్రక్రియను జిల్లా కలెక్టర్ ఆమోదంతో నియమించనున్నట్లు తెలిపారు. ఎందుకు అనుగుణంగానే 1:3 పద్ధతిన సర్టిఫికేట్ వెరిఫికేషన్ కోసం బుధవారం అక్టోబర్ 29న ఉదయం 10.30గంటలకు నాగర్ కర్నూల్ జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయంలో ఒరిజినల్ సర్టిఫికెట్లు, జిరాక్స్ కాపీలతో హాజరు కావాలని డీఈవో రమేష్ కుమార్ సూచించారు. అభ్యర్థుల 1:3 నిష్పత్తి జాబితా వెబ్సైట్, కార్యాలయ నోటీస్ బోర్డుపై ప్రదర్శించినట్లు ఆయన పేర్కొన్నారు.

## బాధిత కుటుంబానికి అండ.

### - మానవత్వం చాటిన గ్రామస్తులు.
### - రూ.లక్ష 50 వేల నగదు కుటుంబ సభ్యులకి అందజేత.
### - శ్రీనివాస్ ఆరోగ్యం గురించి అడిగి తెలుసుకున్న గ్రామస్తులు.



లోకల్ గైడ్/తాండూర్: గత రెండు రోజుల క్రితం వికారాబాద్ జిల్లా పెద్దేముల్ మండల పరిధిలోని మన్సన్ పల్లి గ్రామానికి చెందిన మూడవత్ శ్రీనివాస్ రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డారు. ప్రస్తుతం ఆయన హైదరాబాదులోని యశోద ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు.కాగా రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి చికిత్స పొందుతున్న శ్రీనివాస్ ఆరోగ్య పరిస్థితిని తెలుసుకొని ఆయనకు ఇంకా మెరుగైన చికిత్స అందించేందుకు తమ వంతు సహాయంగా మన్సన్ పల్లి గ్రామానికి చెందిన బానోత్ విజయ్ గొప్ప మనసుతో రూ.లక్ష మరియు హైదరాబాద్ కు చెందిన సుధాకర్ రెడ్డి రూ.40 వేలు, రాకంచెర్ల బికా నాయక్ రూ.10వేలు మొత్తం రూ.150000 ల నగదును కుటుంబ సభ్యులకు అందజేశారు. అనంతరం వారు డాక్టర్లతో మాట్లాడి ఆయన ఆరోగ్య క్షేమాలు బాగోగులు అడిగి తెలుసుకున్నారు. శ్రీనివాస్ త్వరలోనే సంపూర్ణ ఆరోగ్యంతో క్షేమంగా ఇంటికి తిరిగి వస్తాడని కుటుంబ సభ్యులకు భరోసానిచ్చి అండగా నిలబడ్డారు

## చందానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఘటన -బ్రెయిన్ డెడ్ అయిన వ్యక్తి అవయవాలు దానం



సైబరాబాద్, (లోకల్ గైడ్ ప్రతినిధి): పఠాన్ చేరు నియోజకవర్గంలోని తెల్లాపూర్ జేపీ నగర్ కు చెందిన సామల పాపిరెడ్డి (46) బీహెచ్ఈఎల్ కంపెనీలో కాంట్రాక్ట్ ఉద్యోగిగా పనిచేస్తున్నారు. ఈ నెల 25వ తేదీ నాడు హోండా యాక్టీవ్ (టి ఎస్ 15 1346) పై బీహెచ్ఈఎల్ కి వెళ్తుండగా సాధన స్కూల్ వద్ద నల్లగండ్ల వైపు నుంచి వచ్చిన బైక్ (టి ఎన్ 07 5172) వెనుక నుంచి ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో పాపిరెడ్డికి తీవ్ర గాయాలు కాగా స్థానికులు సిటిజెన్ హాస్పిటల్ కి తరలించారు. రెండు రోజుల పాటు చికిత్స పొందిన అనంతరం వైద్యులు పాపిరెడ్డి బ్రెయిన్ డెడ్ అయినట్లు ప్రకటించారు. సమాచారం అందుకున్న చందానగర్ పోలీస్ స్టేషన్ ఏఎస్ఐ ఆంజనేయులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతుడు పాపిరెడ్డి కుటుంబ సభ్యులు మానవతా దృష్టితో ఆయన అవయవాలు దానం చేయడానికి ముందుకు రావడం ప్రశంసనీయం. ఈ నిర్ణయం ద్వారా కొందరికి కొత్త జీవం దొరకనుంది. వైద్యులు, తెల్లాపూర్ గ్రామ ప్రజలు కుటుంబ సభ్యుల నిర్ణయాన్ని అభినందించారు.

## బార్ అసోసియేషన్ అధ్యక్షుని గా గాండ్ల సత్యనారాయణ.



లోకల్ గైడ్:లక్షెట్టిపేట:లక్షెట్టిపేట: అక్టోబర్బీ 28 బార్ అసోసియేషన్ అధ్యక్షునిగా ఎన్నుకున్న గాండ్ల సత్యనారాయణను జూనియర్ సివిల్ జడ్జి సాయి కిరణ్ మంగళవారం శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా న్యాయమూర్తి మాట్లాడుతూ కక్షిదారులకు సేవలందించే క్రమంలో బార్ అసోసియేషన్ మార్గదర్శకంగా ఉండాలన్నారు. పెండింగ్ కేసులను వీలైనంత మేరకు న్యాయవాదులు రాజీ మార్గం ద్వారా పరిష్కారమయ్యేలా కృషి చేయాలని సూచించారు. కాగా, గత బార్ అసోసియేషన్ ఎన్నికల్లో కొమిరెడ్డి సత్తన్న కు, గాండ్ల సత్యనారాయణ కు సమాన ఓట్లు పోల్ కావడంతో నిబంధనల మేరకు ఆరు నెలల చొప్పున పదవీ చేపట్టాలని నిర్ణయం తీసుకున్నారు. దాంట్లో భాగంగానే గాండ్ల సత్యనారాయణ అధ్యక్షునిగా ప్రమాణ స్వీకారం చేశారని తెలిపారు. నూతన అధ్యక్షునిగా ఎన్నికైన సత్యనారాయణ తనకు సహకరించిన న్యాయవాదులకు కృతజ్ఞతలు తెలిపారు. బార్ అసోసియేషన్ ఆదర్శంగా ఉండేలా తన వంతు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీపీ అజయ్ కుమార్, మాజీ అధ్యక్షులు కొమిరెడ్డి సత్తన్న, ఎలక్షన్ కమిషనర్ గోవిందరావు, ఏజీపీ బి సంతోష్, వైస్ ప్రెసిడెంట్ నలినీకాంత్, జనరల్ సెక్రెటరీ ప్రదీప్ కుమార్, జాయింట్ సెక్రెటరీ ఎన్ సత్య గౌడ్, సీనియర్ న్యాయవాదులు రాజేశ్వరరావు, భూమారెడ్డి, సురేందర్, శ్రీధర్, కిరణ్ కుమార్, రవీందర్, రవికుమార్, జి పద్మ, రహమతుల్లా, రాజేశ్వర్, సదాశివ్, శివశంకర్, గణేష్, జూనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు.

# బాలానగర్ పత్తి రైతుల సమస్యకు పరిష్కారం.

### ఏళ్ల తరబడిగా తీరని సమస్యను పరిష్కరించిన ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి.

### బాలానగర్ రైతులు షాద్ నగర్ లో విక్రయించడానికి

### అనుమతి ఇస్తామన్న సిసిఐ చైర్మన్.



జడ్చర్ల అక్టోబర్ 28 (లోకల్ గైడ్):జడ్చర్ల నియోజకవర్గంలోని పత్తి రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరిస్తామని. బాలానగర్ మండలానికి చెందిన రైతులు షాద్ నగర్ లో పత్తి కొనుగోలు కేంద్రంలో తాము పండించిన పత్తిని అమ్ముకోవడానికి అనుమతులు ఇస్తామని కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ( సీసీఐ) ఎండి లలిత్ కుమార్ గుప్తా హామీ ఇచ్చారని జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి వెల్లడించారు. దీనితో తాము పండించిన పంటను అమ్ముకోవడానికి బాలానగర్ ప్రాంత రైతులు ప్రస్తుతం పడుతున్న ఇబ్బందులు తీరిపోతాయని జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి అన్నారు. మహారాష్ట్ర లోని ముంబైలో సిసిఐ చైర్మన్ ను మంత్రి కోమటిరెడ్డి తో పాటు కలిసి పత్తి రైతుల సమస్యలను వివరించిన ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి. రాష్ట్రంలో కత్తి రైతుల సమస్యలు పరిష్కరించడానికి సహకరిస్తానని హామీ ఇచ్చిన సిసిఐ చైర్మన్. ముంబైలోని కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా సిసిఐ కార్యాలయంలో మంగళవారం చైర్మన్ మేనేజింగ్ డైరెక్టర్ లలిత్ కుమార్ గుప్తాను రాష్ట్ర ఆర్ అండ్ బి శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తోపాటుగా వెళ్లి కలిశామని ఈ సందర్భంగా నియోజకవర్గంలో పత్తి రైతులు ఎదుర్కొంటున్న తీవ్రమైన ఇబ్బందులపై ఆయనతో చర్చించి. వాటి పరిష్కారానికి వినతి పత్రాన్ని అందజేశామని మీడియాకు ఒక ప్రకటనలో మీడియాకు విడుదల చేసిన జడ్చర్ల ఎమ్మెల్యే అభివృద్ధి రెడ్డి. బాలానగర్ మండలానికి చెందిన పత్తి రైతులు తాము పండించిన పంటను అమ్ముకోవడానికి 30 కిలోమీటర్ల దూరంలో ఉన్న జడ్చర్ల పత్తి కొనుగోలు కేంద్రానికి వెళ్లాల్సి వస్తుందని చెప్పారు. బాలానగర్ కు కేవలం ఐదు కిలోమీటర్ల దూరంలో ఉన్న షాద్ నగర్ పత్తి కొనుగోలు కేంద్రంలో వారి పంటను అమ్ముకోవడానికి రైతులకు అనుమతించకపోవడంతో దూర భారమైనప్పటికీ. జడ్చర్లకు వారు వెళ్లాల్సి వస్తుందని తెలిపారు. దీనివల్ల రవాణా ఖర్చులు రెట్టింపు అవుతుండడంతో రైతులు నష్టపోతున్నారని. అనేక ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. ఈ విషయాన్ని లలిత్ కుమార్ గుప్తాకు వివరించగా ఆయన బాలానగర్ పత్తి రైతులు షాద్ నగర్ పత్తి కొనుగోలు కేంద్రంలో పత్తిని విక్రయించుకోవడానికి అవసరమైన అనుమతులు జారీ చేస్తానని హామీ ఇచ్చినట్లు జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి వివరించారు. కాగా రాష్ట్రంలో పత్తి పంట సాగు విస్తీర్ణం 45 లక్షల ఎకరాలకు పైగా ఉందని. అయితే ఈ సీజన్లో ఆ కాల వర్షాలు. సైక్లోన్ ప్రభావం. పురుగు దాడులు. మరియు పెరిగిన ఉత్పత్తి ఖర్చులు రైతులను తీవ్రంగా కుంగదీశాయని చైర్మన్కు వివరించారు.పత్తికి కనీస మద్దతు ధర ప్రకటించిన మార్కెట్లో రైతులు దాన్ని పొందలేకపోతున్నారని ఫిర్యాదు చేశారు. ఈ నేపథ్యంలో కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా వెంటనే జోక్యం చేసుకొని. మద్దతు ధరను పెంచడం. ప్రతి పత్తి సాగు జిల్లాలో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడం. గత సీజన్లో బకాయిలను తక్షణమే విడుదల చేయడం. పంట నష్టపోయిన రైతులకు ప్రత్యేక ప్యాకేజీ ప్రకటించడం. పురుగు. నిరోధక విత్తనాలపై పరిశోధన పంపిణీ బలోపేతం చేయడం. వంటి చర్యలు తీసుకోవాలని జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి లలిత్ కుమార్ గుప్తా కు విజ్ఞప్తి చేశారు. తెలంగాణ పత్తి రైతుల సమస్యలు పరిష్కరించడంలో కేంద్ర ప్రభుత్వం. కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా తక్షణ చర్యలు తీసుకుంటారని ఆశాభావం వ్యక్తం చేశారు.

# ఈ రోడ్డు కు మోక్ష మెప్పుడు సారో...?

**రోడ్డు నిర్మాణానికి టెండర్ పూర్తయి నెలలు గడుస్తున్నా ప్రారంభం కానీ పనులు**

**అధికారుల ఉదాసీనంత...కాంట్రాక్టర్ నిర్లక్ష్యంతో ఇక్కట్లకు గురవుతున్న స్థానికులు**

**రోడ్డు పని ప్రారంభించాలని స్థానికులు... అధికారులు, కాంట్రాక్టర్ ను కోరుతున్నా... ఇదిగో ప్రారంభిస్తున్నాం... అదిగో ప్రారంభిస్తున్నాం అంటూ కాలయాపన జీ హెచ్ ఎం సీ అధికారుల తీరు...**

**కాంట్రాక్ట నిర్లక్ష్యం పై మండిపడుతున్న స్థానికులు**

**రోడ్డు పని ప్రారంభించకుంటే సదరు కాంట్రాక్టర్ నుంచి టెండర్ రద్దుచేసి ఈ కాంట్రాక్టర్ ను బ్లాక్ లిస్ట్ లో పెట్టాలని స్థానికుల డిమాండ్**

**గుంతలు పడిన రోడ్డుతో నడిచేదేలా అంటూ ప్రశాంత్ కాలనీ వాసుల అగ్రహం**



రాజేంద్ర నగర్, ( లోకల్ గైడ్ ) శివరాంపల్లి ప్రశాంత్ కాలనీలోని రోడ్డు నెంబర్ 9 లో సీసీ రోడ్డు నిర్మాణం కోసం జిహెచ్ఎంసీ రాజేంద్రనగర్ సర్కిల్ కార్యాలయంలో దరఖాస్తు చేసి ఏడాది పూర్తి కావస్తున్న నేటికీ ఈ రోడ్డుకు మోక్షం లభించక పోవడంతో స్థానికులు అధికారుల తీరు, కాంట్రాక్టర్ నిర్లక్ష్యంపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గుంతలమాయంగా మారిన ఈ రోడ్డులో నిత్యం రాకపోకలు సాధించే విద్యార్థులు వృద్ధులు ఇతరులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ఇక ఈ ఏడాది వర్షాలు కూడా విస్తారంగా కురవడంతో ఈ రోడ్డంతా వరద నీటితో గుంతలు పడి బురదమయంగా మారీ రాకపోకలు సాగించాలని దుస్థితి నెలకొంది. పలుమార్లు స్థానికులు ఈ రోడ్డు దుస్థితిపై స్థానిక ఎమ్మెల్యే, డివిజన్ కార్పొరేటర్, రాజేంద్రనగర్ సర్కిల్ అధికారుల దృష్టికి తెచ్చినా ఎలాంటి ప్రయోజనం లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇక ఏడాది కాలంలో జరిగిన బోనాలు, వినాయక చవితి, దసరా ఉత్సవాలు ఇతర శుభకార్యాలు కూడా ఈ దయానియా స్థితిలో ఉన్న రోడ్ లోనే జరుపుకోవాలని దుస్థితి దాపురించిందన్నారు. ప్రధానంగా పాఠశాలకు వెళ్లే విద్యార్థులు, వృద్ధులు ఈ మార్గంలో వచ్చి, పోయే ప్రజలు ఎంతో ఇబ్బంది పడుతున్నారు. అంతే కాకుండా కార్లు, ఆటోలు అత్యవసర సమయంలో వచ్చే అంబులెన్సు కూడా రాలేక పోతుందని అసహనం వ్యక్తం చేస్తున్నారు. బడాబాబులు, రాజకీయ నాయకులు, ఇతర విఐపి ప్రాంతాల్లో మాత్రం అధికారులు ఆగమేఘాల మీద రోడ్ల నిర్మిస్తున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. పేదలు సామాన్యులు ఉండే బస్తీలను ఏమాత్రం పట్టించుకోవడంలేదని పలువురు బహిరంగంగానే విమర్శిస్తున్నారు. రోడ్డు కోసం దరఖాస్తు చేసి ఏడాదైనా... మోక్షం లభించిందా....? శివరాంపల్లి ప్రశాంత్ కాలనీలోని రోడ్డు నెంబర్ 9లో సి సి రోడ్డు నిర్మించాలని గత ఏడాది (తేదీ 23 సెప్టెంబర్ 2024) నాడు ఐక్యత వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రాజేంద్రనగర్ సర్కిల్ కార్యాలయంలో దరఖాస్తు చేసినా నేటికీ కార్యరూపం దాల్చలేదు. పలుమార్లు ఐక్యత వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు సిసి రోడ్డు నిర్మించాలని జిహెచ్ఎంసి అధికారులు, ప్రజా ప్రతినిధులకు మొరపెట్టుకున్న రోడ్డు నిర్మాణం జరగలేదని ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో ఈ మార్గంలో రాకపోకలు సాధించే ప్రజలు, వాహనదారులు అనేక ఇబ్బందులకు గురవుతున్నారు. లి ఎట్టకేలకు ఈ రోడ్డు నిర్మాణానికి టెండర్ పూర్తై 7 నెలలు కావస్తున్నా... ప్రారంభం కానీ రోడ్డు పనులు. ప్రశాంత్ కాలనీ రోడ్ నెంబర్ 9 లో సిసి రోడ్డు నిర్మాణం కోసం ఐక్యత వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు కాలనీ వాసుల తో కలిసి రాజేంద్రనగర్ సర్కిల్ కార్యాలయంలో దరఖాస్తు చేశారు. అధికారులు రోడ్డు నిర్మాణం జరిగే వీధిని పరిశీలించి రూ. 25 లక్షల అంచనాలతో ఉన్నతాధికారులకు సీసీ రోడ్డు నిర్మాణానికి ప్రతిపాదనలు పంపారు. చివరికి నిధులు మంజూరు కావడంతో ఎట్టకేలకు రూ. 15.2 లక్షలతో సిసి రోడ్డు నిర్మాణానికి టెండర్ పిలిచారు. ఈ టెండర్ లో గోగుల రాజు అనే కాంట్రాక్టర్ కు ఈ ఏడాది ఏప్రిల్ 19వ తేదీన ఈ సీసీ రోడ్డు పనులు దక్కాయి. అయితే ఏడు నెలలు గడిచినా జిహెచ్ఎంసి అధికారుల అలసత్వం... కాంట్రాక్టర్ నిర్లక్ష్యంతో నేటికీ రోడ్డు పనులు ప్రారంభం కాలేదు. ఈ రోడ్డు నిర్మాణ పనులు ఎప్పుడు ప్రారంభిస్తారని ఐక్యత వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు, కాలనీవాసులు పలుమార్లు అధికారులు, కాంట్రాక్టర్ ఫోన్ ద్వారా విచారిస్తున్న (అడుగుతున్నా ) ఇదిగో ప్రారంభిస్తున్నాం... అదిగో ప్రారంభిస్తున్నామంటూ కాలయాపన చేస్తున్నారని అధికారుల తీరు, సదరు కాంట్రాక్టర్ నిర్లక్ష్యంపై అసోసియేషన్ నాయకులు, కాలనీవాసులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. పనులు దక్కించుకున్న మూడు నెలల్లోపు రోడ్డు పనులను పూర్తి చేయాలానే నిబంధనలు ఉన్న కాంట్రాక్టర్ పూర్తిగా నిర్లక్ష్యం వహించడం ఏమిటని పలువురు ప్రశ్నిస్తున్నారు. పనిచేయని కాంట్రాక్టర్ కు నోటీసు



ఇస్తాం...పనిచేయకుంటే రద్దు చేసి మళ్లీ టెండర్ పిలుస్తాం... ఏ ఈ. శివరాంపల్లి ప్రశాంత్ కాలనీలో సి సి రోడ్డు నిర్మాణం కోసం టెండర్ తగ్గించుకున్న కాంట్రాక్టర్ ను పనులు ప్రారంభించాలని పలుమార్లు కోరిన ఏవేవో సాకులు చెప్పి కాలయాపన చేస్తున్నాడని ఏఈ వేణుగోపాల్ తెలిపారు. అతనికి నోటీస్ ఇచ్చి ఈ పనిని రద్దు చేసి మళ్లీ టెండర్ పిలిచి వేరే వాళ్లకు అప్పగించి పనిచేయిస్తామన్నారు

## జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారం జోరుగా కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపు కోసం ఝాన్సీ రాజేందర్ రెడ్డి డోర్ టు డోర్ ప్రచారం.



పాలకుర్తి (లోకల్ గైడ్)జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ ప్రచారం ఊపందుకుంది. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి శ్రీ నవీన్ యాదవ్ విజయం సాధించాలనే లక్ష్యంతో టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి జూబ్లీహిల్స్ నియోజకవర్గంలోని యూసుఫ్‌గూడా డివిజన్ పరిధిలో డోర్ టు డోర్ క్యాంపెయిన్ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ట్రైకార్ చైర్మన్ బెల్లయ్య నాయక్, స్థానిక కాంగ్రెస్ నాయకులు, మహిళా కాంగ్రెస్ నాయకులు, యువజన నాయకులు మరియు పెద్ద సంఖ్యలో పార్టీ కార్యకర్తలు



పాల్గొన్నారు.ప్రతి ఇంటిని సందర్శించి ప్రజలతో మాట్లాడిన ఝాన్సీ రాజేందర్ రెడ్డి జూబ్లీహిల్స్ అభివృద్ధి కొనసాగాలంటే ప్రజలతో మమేకమై పనిచేసే నాయకుడు నవీన్ యాదవ్ గెలవాలి. కాంగ్రెస్ పార్టీ మాత్రమే ప్రజల సమస్యలను అర్థం చేసుకుని వాటి పరిష్కారానికి కృషి చేస్తుంది అని పేర్కొన్నారు. ప్రచారం సందర్భంగా మహిళా కాంగ్రెస్ నాయకులు ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. ప్రజలు కూడా విస్తృతంగా స్పందించి, నవీన్ యాదవ్ కి మద్దతును ప్రకటించారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ పార్టీ గెలుపు ఖాయమని నాయకులు ధీమా వ్యక్తం చేశారు.

## ఆశలతో ఓరియంటేషన్ కార్యక్రమం ముఖ్య అతిథిగా పాల్గొన్న డీ ఎం హెచ్ వో జయలక్ష్మి



కొత్తగూడెం : లోకల్ గైడ్ :జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ జయలక్ష్మి అడిషనల్ డీ ఎం హెచ్ వో డాక్టర్ సైదులు భద్రాద్రి కొత్తగూడెంలో ఉన్న 5 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో గల ఆశలతో ఓరియంటేషన్ కార్యక్రమం పై అవగాహన కల్పించడం జరిగిందని, దీనిలో భాగంగా డాక్టర్ జయలక్ష్మి మాట్లాడుతూ ఎం సీ హెచ్ సర్వీసెస్ ఈ సర్వీస్ లలో భాగంగా 3 నెలల లోపు గర్భిణీ స్త్రీల నమోదు తద్వారా హైరిస్కు గర్భవతులను గుర్తించి ప్రభుత్వ ఆసుపత్రిలో కాన్పు అయ్యేలా చూడాలని తెలిపారు. తాత్కాలిక పద్ధతులు కుటుంబ నియంత్రణ పద్ధతులను పాటించాలని, పాటించేలా ప్రోత్సహించాలన్నారు. బిడ్డ పుట్టిన వెంటనే గంటలోపు తల్లిపాలు తాగించడం 6 నెలల పాటు తల్లిపాలు మాత్రమే ఇచ్చేలా చూడాలని, సకాలంలో శిశువులకు సరైన సమయానికి టీకాలు ఇప్పించేలా చూడాలని



పేర్కొన్నారు. ఈ సందర్భంగా అడిషనల్ డాక్టర్ సైదులు మాట్లాడుతూ ఆశా కార్యకర్తలు అందరూ ఫీల్డ్ లెవల్లో 12 రకాల హెల్త్ సర్వీసెస్ గురించి అందరికీ తెలియజేసేలా పనిచేయాలని చెప్పారు. సకాలంలో గ్రామస్థాయిలో విలేజ్ హెల్త్ శానిటేషన్ అండ్ న్యూట్రిషన్ కమిటీ మీటింగ్ నిర్వహించాలన్నారు. అలాగే ప్రోగ్రాం ఆఫీసర్స్ డాక్టర్ మధు వరుణ్ మాట్లాడుతూ ఎన్సీడీకి సంబంధించిన అన్ని కార్యక్రమాలపై అవగాహన కల్పించారు. డాక్టర్ పుల్లారెడ్డి మాట్లాడుతూ టీబీ ల మీద అవగాహన కల్పించారు. అలాగే డాక్టర్ తేజస్విని మాట్లాడుతూ ఇమ్రియేషన్ కార్యక్రమాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం ఆఫీసర్స్ డాక్టర్ మధువరం, డాక్టర్ పుల్లారెడ్డి, డాక్టర్ తేజస్విని డాక్టర్ స్పందన డెమో సెక్షన్ శ్రీనివాసులు టి రమాదేవి హెచ్ ఇ డిపరంగిని హెచ్ ఈ తదితరులు పాల్గొన్నారు.

## కుక్కల బెడదల నుండి ప్రజలను కాపాడాలి.



మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణంలో కుక్కల బెడద నుండి ప్రజలను కాపాడాలని ఎంసిపిఐ యు జిల్లా నాయకులు డిమాండ్ చేశారు.ఈ మేరకు మున్సిపల్ కమిషనర్ తన్నీరు రమేష్ కు పార్టీ జిల్లా కార్యదర్శి సబ్బని రాజేంద్రప్రసాద్,పసులేటి వెంకటేష్ ల ఆధ్వర్యంలో మంగళవారం వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతు బెల్లంపల్లిలో కుక్కలు సైర విహారం చేస్తున్న కూడా మున్సిపల్ అధికారులు పట్టించుకోకపోవడంలోని ఆంతర్యం ఏమిటి అని ప్రశ్నించారు.మంగళవారం 31వ వార్డులో పాలు విక్రయించే వృద్ధురాలిని తీవ్రంగా గాయపరిచాయని ఆవేదన వ్యక్తం చేశారు.అదే సమయంలో చిన్నపిల్లలు ఉంటే ఆ చిన్నపిల్లలను కుక్కలు చంపేసేవని ఆందోళన వ్యక్తం చేశారు.వెంటనే కుక్కలను ఊరి అవతల వదిలి పెట్టి కుక్కల బెడద నుండి ప్రజలను కాపాడాలని లేకపోతే బెల్లంపల్లిలోని అన్ని పార్టీలను కలుపుకొని పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఎంసిపిఐ యు బెల్లంపల్లి పట్టణ కార్యదర్శి ఆరేపల్లి రమేష్,తోగరి రాహుల్,పోలోజు రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు

## వైద్య వ్యర్థాల నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలి:

## జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్.



నిర్మల్ : లోకల్ గైడ్ :జిల్లాలో వైద్య వ్యర్థాల నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలని జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ అధికారులను ఆదేశించారు. మంగళవారం సాయంత్రం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో వైద్య వ్యర్థాల నిర్వహణపై (బయో మెడికల్ వేస్టేజీ మేనేజ్మెంట్) అదనపు కలెక్టర్ సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జిల్లాలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ ఆసుపత్రులు, నర్సింగ్ హోమ్ లు, వ్యాధి నిర్ధారణ కేంద్రాలు, పశు ఆసుపత్రులు, వైద్య శిబిరాల్లో నుంచి నిరంతరం వైద్య వ్యర్థాల సేకరించి, ప్రభుత్వం నిర్ధారించిన శాస్త్రీయ పద్ధతుల్లో సేకరించి, నిర్వీర్యం చేయాలని అన్నారు. ఆసుపత్రుల నిర్వాహకులు నిబంధనల ప్రకారం ప్రత్యేకంగా వైద్య వ్యర్థాలు సేకరించాలన్నారు. వైద్య వ్యర్థాలను ఎట్టి పరిస్థితుల్లో నిబంధనలకు వ్యతిరేకంగా బయట పారివేయరాదని అన్నారు. ఇలా చేస్తే పర్యావరణానికి ఎంతో ప్రమాదం కలుగుతుందని చెప్పారు. ఇందుకు గాను అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ ఉండాలన్నారు. అన్ని ఆసుపత్రులు తప్పనిసరిగా కాలుష్య నియంత్రణ అనుమతులు కలిగి ఉండాలని వివరించారు. అనుమతుల గడువులు ముగిస్తే ఎప్పటికప్పుడు రెన్యువల్ చేసుకుంటూ ఉండాలని తెలిపారు. అనుమతులు లేని, రెన్యువల్ చేసుకొని ఆసుపత్రులను గుర్తించి, కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారుఈ సమావేశంలో వైద్య, మున్సిపల్ శాఖల అధికారులు, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## మాదకద్రవ్యాల వినియోగంపై

## అవగాహన కార్యక్రమం పాల్గొన్న జిల్లా సంక్షేమ అధికారి



భద్రాచలం : లోకల్ గైడ్ :జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో మాదక ద్రవ్యాల వినియోగం అక్రమ రవాణాపై ఏర్పాటు చేస్తున్న అవగాహణ కార్యక్రమాల్లో భాగంగా జిల్లా సంక్షేమ అధికారి స్వర్ణలత లెనినా ఆధ్వర్యంలో భద్రాచలం పట్టణంలోని ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ జూనియర్ కళాశాల విద్యార్థినులకు మాదక ద్రవ్యాల వినియోగం, వాటి వలన కలిగే దుష్ఫలితాలు గురించి అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ ఏ.పద్మావతి మాట్లాడుతూ మాదకద్రవ్యాల వినియోగం సమాజాన్ని, ముఖ్యంగా యువతను నాశనం చేస్తోందని, అందరి భాగస్వామ్యంతోనే మాదకద్రవ్య రహిత సమాజాన్ని నిర్మించగలమని, ప్రతి ఒక్కరు చైతన్యవంతులై, ఈ దిశగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. స్త్రీ , శిశు, దివ్యాంగుల వయో వృద్ధుల సంక్షేమ శాఖ జిల్లా ఫీల్డ్ ఆఫీసర్ నరేష్ మాదకద్రవ్యాల వలన కలిగే శారీరక, మానసిక, సామాజిక ప్రభావాలను తెలియచేశారు.డి. హెచ్. ఈ. డబ్ల్యూ. కోఆర్డినేటర్ రూప మాట్లాడుతూ మాదకద్రవ్యాల రవాణా, విక్రయం, వినియోగం జరిగితే వెంటనే డయల్ 100, 14446, 1908 నంబర్లకు సమాచారం ఇవ్వాలని, ఎన్ . డి.పి.ఎస్ చట్టం గురించి వివరించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో మాదక ద్రవ్యాల నిర్మూలన గురించి స్లోగన్ రైటింగ్ కాంపిటీషన్స్, డ్రాయింగ్ కాంపిటీషన్ నిర్వహించి, ప్రతిజ్ఞ నిర్వహించి ప్రథమ ద్వితీయ స్థానంలో గెలుపొందిన విద్యార్థినులకు బహుమతులు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ ఎడ్యుకేటార్ రవి,అధ్యాపక బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.



## విజిలెన్స్ అవగాహన వారోత్సవాల

## పోస్టర్ ను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్.




నిర్మల్ : లోకల్ గైడ్ : జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ మంగళవారం సాయంత్రం కలెక్టరేట్లోని తన ఛాంబర్ లో విజిలెన్స్ అవగాహన వారోత్సవాలకు సంబంధించి గోడప్రతులను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఈనెల 27 వ తేదీ నుంచి, నవంబర్ రెండవ తేదీ వరకు విజిలెన్స్ అవగాహన వారోత్సవాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ వారోత్సవాల్లో భాగంగా విజిలెన్స్ ప్రాముఖ్యతపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలన్నారు. ఈ గోడప్రతుల ఆవిష్కరణ కార్యక్రమంలో విజిలెన్స్ ఇన్స్ పెక్టర్ రవీందర్ సంతోషం, అసిస్టెంట్ జియాలజిస్ట్ వెంకట్ రెడ్డి లు పాల్గొన్నారు

## ఈనెల 30వ తేదీన జరిగే

## విద్య సంస్థల బంద్ జయప్రదం చేయండి

ఎస్ఎఫ్ఐ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు శ్రీకాంత్...




(లోకల్ గైడ్ షాద్ నగర్ )భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ)షాద్ నగర్ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశం, స్థానిక సిఐటియు ఆఫీస్ లో జరిగింది. ఈ సమావేశంలో రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు శ్రీకాంత్ మాట్లాడుతూ..రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్ లో ఉన్న స్కాలర్ షిప్స్, ఫీజు రియంబర్స్ మెంట్ విడుదల చేయాలని ఈ నెల 30వ తేదీన బీటెక్, డిగ్రీ, పీజీ, పాలిటెక్నిక్, ఐటిఐ, పారామెడికల్, కళాశాలలు బంద్ లో భాగంగా రాష్ట్ర వ్యాప్త బంద్ జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.ఇప్పటికే ప్రభుత్వం పలు మార్లు మాట ఇచ్చి మాట తపింది పేద విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడటం కాంగ్రెస్ ప్రభుత్వానికి సరికాదు అని ఇప్పటికైనా ప్రభుత్వం అలోచించి విద్యార్థులకు పెడింగ్ లో ఉన్న స్కాలర్ షిప్స్ విడుదల చేయాలి అని వారు అన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ షాద్ నగర్ టౌన్ కార్యదర్శి శివ శంకర్ టౌన్ కమిటీ సభ్యులు చరణ్,బబ్లు, నరేష్, శివ తదితరులు పాల్గొన్నారు.

## ప్లే గ్రౌండ్ ను పరిశీలించిన

## ఎస్ వోటు జీఎం జీ వీ కోటిరెడ్డి



సింగరేణి : లోకల్ గైడ్ :కోల్ ఇండియా లిమిటెడ్, ఇంటర్ కంపెనీ కబడ్డీ టోర్నమెంట్ నిర్వహణ కొరకు కొత్తగూడెం ఏరియా రుద్రంపూర్ కాలనీ లోని ప్రొఫెసర్ జయశంకర్ గ్రౌండ్ అధికారుల పర్యవేక్షణ చేసారు. ఈ వార్షిక సంవత్సరం కోల్ ఇండియా లెవెల్ కబడ్డీ టోర్నమెంట్ నిర్వహణ కొత్తగూడెం ఏరియాలో నిర్వహించుటకు నిర్ణయించడమైనది అందులో భాగంగా మంగళవారం కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం.షాలేం రాజు ఆదేశానుసారం కొత్తగూడెం ఏరియాలోని రుద్రంపూర్ కాలనీలో ఉన్న ప్రొఫెసర్ జయశంకర్ గ్రౌండ్స్ నందు కోల్ ఇండియా లెవెల్ కబడ్డీ టోర్నమెంట్ నిర్వహణ కొరకు ప్లే గ్రౌండ్ ను ఎస్ఓటు జిఎం జి.వి కోటిరెడ్డి, ఎజిఎం (సివిల్) సిహెచ్.రామకృష్ణ, డిజిఎం (పర్సనల్) జీవి మోహన్ రావు కార్పొరేట్ అధికారులతో కలసి పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ఓటు జిఎం మాట్లాడుతూ కబడ్డీ టోర్నమెంట్ నిర్వహణకు ప్లే గ్రౌండ్ లెవలింగ్, కబడ్డీ కోర్ట్స్, స్టేజ్ ప్రిపరేషన్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని జిఎం ఆధ్వర్యంలో కొత్తగూడెం ఏరియా నందు నిర్వహిస్తున్న కబడ్డీ టోర్నమెంట్ నవంబర్ 28 నుండి నవంబర్ 30 వరకు నిర్వహిస్తారని, అందుకు కావలసిన పనులను ఏమాత్రం నిర్లక్ష్యము, జాప్యం లేకుండా ప్రత్యేక చొరవతో, కంపెనీ లెవెల్ లో జరుగుతున్న ఈ కబడ్డీ పోటీలను ప్రత్యేక శ్రద్ధతో నిర్వహించి మరల కొత్తగూడెం ఏరియాలో కోల్ ఇండియా లెవెల్ క్రీడా పోటీలను నిర్వహించుటకు అనుమతులు పొందేలా ఈ క్రీడలను నిర్వహించాలని, సంబంధిత అధికారులకు ఆదేశించారు. అలాగే కొల్ ఇండియా లెవెల్ కబడ్డీ నిర్వహణకు అవసరమైన వసతులను (గ్రౌండ్ ప్రిపరేషన్ వర్క్స్, క్రీడలను ఆడుటకు వచ్చిన క్రీడాకారులకు వసతి గృహము, భోజన వసతి కబడ్డీ కోర్ట్ ప్రిపరేషన్, సాయంత్రం సమయాలలో కూడా నిర్వహించుటకు ఫ్లడ్ లైట్ సదుపాయాము ఇతర కబడ్డీ నిర్వహణకు కావలసిన పనులను గూర్చి సంబంధిత అధికారులచే గ్రౌండ్ నందు పర్యటించి ఎటువంటి లోటు పాటలు జరగకుండా చూసుకోవాలని అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓటు జిఎం తో పాటు ఏజిఎం (సివిల్) సిహెచ్ రామకృష్ణ, డిజిఎం (పర్సనల్) జీవి మోహన్ రావు డివైపిఎంలు జి హరీష్, సునీల్ అసిస్టెంట్ స్పోర్ట్స్ సూపర్వైజర్ అండ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎంపీ పాస్నెట్ ఇతర సంబంధిత అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## సదర్ సమ్మేళనానికి మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి ని

## ఆహ్వానించిన షాద్ నగర్ యాదవ సంఘం నాయకులు



( లోకల్ గైడ్ షాద్ నగర్)షాద్నగర్ పట్టణంలో నవంబర్ 2న అఖిల భారత యాదవ మహాసభ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న యాదవ సదర్ సమ్మేళన కార్యక్రమానికి హాజరు కావాలని షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి ని ఆహ్వానించారు యాదవ సంగం నాయకులు. సదర్ కమిటీ అధ్యక్షులు గడ్డం శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో అఖిల భారత యాదవ మహాసభ రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి నడికూడ రఘునాథ్ యాదవ్, తాలూకా అధ్యక్షుడు మల్లేష్ యాదవ్, సదరు కమిటీ మాజీ అధ్యక్షులు నడికూడ యాదగిరి యాదవ్, అఖిల భారత యాదవ మహాసభ మున్సిపాలిటీ టౌన్ అధ్యక్షుడు నక్క బాల్ రాజ్ యాదవ్, కేశంపేట మండల అధ్యక్షుడు పసుల నర్సింలు యాదవ్, ఎల్లనమోని గిరి యాదవ్, జిల్లా ఉపాధ్యక్షుడు పద్మారం వెంకటేష్ యాదవ్, తుమ్మల నర్సింలు యాదవ్, కొందుర్గు మండల అధ్యక్షులు బుయ్యని రవీందర్ యాదవ్, అనీల్ యాదవ్, రాజు యాదవ్ తదితరులు మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ రెడ్డి ని ఆయాన నివాసంలో కలిసి శాలువాతో సన్మానించి, మొక్కను అందజేసి సదర్ సమ్మేళనానికి ముఖ్యఅతిథిగా హాజరు కావాలని ఆహ్వానించారు.

## నేడు మెగా రక్తదాన శిబిరం.



మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)బెల్లంపల్లి పద్మశాలి భవన్ లో మెగా రక్తదాన శిబిరం పోలీసుల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నామని వన్ టౌన్ సిఐ శ్రీనివాస్ రావు తెలిపారు.పోలీస్ అమరవీరుల వారోత్సవాలలో భాగంగా వారి ఆత్మ బలిదానాలను స్మరించుకుంటు 29న ఉదయం 9గంటలకు బెల్లంపల్లి పట్టణంలోని పద్మశాలి భవన్ లో బెల్లంపల్లి సబ్ డివిజన్ పోలీస్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు.ఈ రక్తదాన శిబిరంలో బెల్లంపల్లి పట్టణ ప్రజలు,యువత,ఉద్యోగులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సిఐ కోరారు.

## ఎంజెపి గురుకుల

## పాఠశాలను ఆకస్మిక తనిఖీ

హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్



హనుమకొండ జిల్లా ప్రతినిధి(లోకల్ గైడ్):పాఠశాలలో వసతులను గురించి ఆరా తీసిన కలెక్టర్, హనుమకొండ జిల్లా గూడెప్పాడ్ వద్ద ఉన్న ఆత్మకూరు మండలం పెద్దాపూర్ కు సంబంధించిన మహాత్మా జ్యోతిబా పూలే తెలంగాణ వెనుకబడిన తరగతుల సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలను జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా పాఠశాలలోని 8,9,10వ తరగతుల విద్యార్థినులతో కలెక్టర్ ప్రత్యేకంగా మాట్లాడారు. వారి విద్యా ప్రగతిని, పాఠశాల వసతులను గురించి విద్యార్థినులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థినులు క్రమశిక్షణతో చదువుతూ ఉత్తమ ఫలితాలు సాధించాలని అన్నారు. అదేవిధంగా గురుకుల పాఠశాలలోని కిచెన్ షెడ్ ను పరిశీలించి వంట నిర్వాహకులతో కలెక్టర్ మాట్లాడారు. ఈ సందర్భంగా ఆత్మకూరు తహసీల్దార్ జగన్మోహన్ రెడ్డి, ఎంపీడీవో శ్రీనివాస్ రెడ్డి, ఇతర అధికారులతో పాటు పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## సదర్ సమ్మేళనానికి రాజ్యసభ సభ్యుడు మందాడి

## అనిల్ కుమార్ యాదవ్ ను ఆహ్వానించిన

## షాద్ నగర్ యాదవ సంఘం నాయకులు





( లోకల్ గైడ్ షాద్ నగర్ )షాద్నగర్ పట్టణంలో నవంబర్ 2న అఖిల భారత యాదవ మహాసభ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న యాదవ సదర్ సమ్మేళన కార్యక్రమానికి ఉమ్మడి పాలమూరు రాజ్యసభ సభ్యుడు మందాడి అనిల్ కుమార్ యాదవ్ ను ఆహ్వానించారు. సదర్ కమిటీ అధ్యక్షులు గడ్డం శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో షాద్నగర్ పట్టణం నుండి తాలూకా అధ్యక్షుడు షాబాద్ మల్లేష్ యాదవ్, అఖిల భారత యాదవ మహాసభ రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి నడికూడ రఘునాథ్ యాదవ్, సదరు కమిటీ మాజీ అధ్యక్షులు నడికూడ యాదగిరి యాదవ్, అఖిల భారత యాదవ మహాసభ మున్సిపాలిటీ టౌన్ అధ్యక్షుడు నక్క బాల్ రాజ్ యాదవ్, ఎల్లనమోని గిరియదవ్, కేశంపేట మండల అధ్యక్షుడు పసుల నర్సింలు యాదవ్, జిల్లా ఉపాధ్యక్షుడు పద్మారం వెంకటేష్ యాదవ్, తుమ్మల నర్సింలు యాదవ్, కొందుర్గు మండల అధ్యక్షులు బుయ్యని రవీందర్ యాదవ్, అనీల్ యాదవ్, రాజు యాదవ్ తదితరులు హైదరాబాదులోని రాజ్యసభ సభ్యుడు మందాడి అనిల్ కుమార్ యాదవ్ నివాసంలో ఆమెను కలిసి శాలువాతో సన్మానించి సదర్ సమ్మేళనానికి ముఖ్యఅతిథిగా హాజరు కావాలని ఆహ్వానించారు.

## ఘనంగా భూలక్ష్మి పోచమ్మ బోనాల ఉత్సవాలు..



మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణంలోని 34వ వార్డు హనుమాన్ బస్తీలో భూలక్ష్మి పోచమ్మ తల్లుల బోనాల ఉత్సవాలు స్థానిక ప్రజలు మంగళవారం వైభవోపేతంగా నిర్వహించుకున్నారు.ఈ ఉత్సవాలకు టిపిసిసి ఓబిసి స్టేట్ వైస్ చైర్మన్ బండి ప్రభాకర్ యాదవ్ హజరై పెద్దఎత్తున జనసమూహంతో బోనాల కార్యక్రమాన్ని విజయవంతం చేసారు.అనంతరం భూలక్ష్మి,పోచమ్మ తల్లులకు ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ పట్టణ కార్యదర్శి కేశబోయిన అఖిల్,కాంగ్రెస్ నాయకులు గాదం శ్రీధర్,గొడుగు రఘు,కనుకుంట్ల శ్రీనివాస్,అరకొండ మొండి,గోస్కుల సంపత్,మహంకాళి బాపు,స్థానిక మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## సైబర్ సెక్యూరిటీ సెఫ్టి

## ఓపెన్ హౌస్ కార్యక్రమంలో రాజాపూర్ విద్యార్థులు.



జడ్చర్ల అక్టోబర్ 28 (లోకల్ గైడ్):జడ్చర్ల నియోజకవర్గంలోని రాజాపూర్ ఉన్నత పాఠశాలరాజాపూర్ పాఠశాలను సమాజం వైపు తీసుకెళ్లడంలో భాగంగా సైబర్ సెక్యూరిటీ, సేఫ్టీ ఓపెన్ హౌస్ స్టేషన్ కార్యక్రమంలో భాగంగా పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు రాజాపూర్ మండలంలో ఉన్నటువంటి పోలీస్ స్టేషన్ సందర్శించినైనది. ఈ సందర్శనలో భాగంగా పోలీస్ స్టేషన్లో నిర్వహించేటువంటి విధులు, వారి బాధ్యతల గురించి తెలుసుకోనైనది. స్థానిక ఎస్సై శివానందం వారి సిబ్బంది,విద్యార్థిని విద్యార్థులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు సమాజం పట్ల బాధ్యతలు సమాజంలో జరుగుతున్నటువంటి వివిధ రకాల నేరాలు ముఖ్యంగా విద్యార్థినిలు తీసుకోవాల్సిన జాగ్రత్తలు సైబర్ మోసాలు లైంగిక వేధింపులు ఆపత్కాలంలో మన ప్రతిస్పందన ఈ విధంగా ఉండాలి ఆ సమయంలో 1098, 100 కి డయల్ యొక్క ప్రాధాన్యతను వివరించారు. ఏదైనా ఫిర్యాదు చేయడానికి పోలీస్ స్టేషన్ కు ఏ విధంగా సంప్రదించాలి, కంప్లైంట్ ఏ విధంగా చేయాలి, కంప్లైంట్ చేసిన అనంతరము చేసేటువంటి ఎఫ్ఐఆర్ మొదలగు అంశాల గురించి వివరించారు. గ్రామంలో వివిధ ప్రాంతాలలో ఏర్పాటు చేసినటువంటి సిసి కెమెరాలు పనితీరును వివరించారు. ఈ కార్యక్రమంలో రాజాపూర్ ప్రధాన ఉపాధ్యాయులు సయ్యద్ ఇబ్రహీం, ఇన్చార్జి ప్రధాన ఉపాధ్యాయులు సంజీవరెడ్డి,ఉపాధ్యాయులు మోజేష్, హనుమప్ప, ఎల్లయ్య,దివాకర్ రాజ్, వెంకటేశ్వర శెట్టి, రాధిక,పద్మావతి,సరోజ తది తరులు పాల్గొన్నారు

## వర్దన్నపేట పోలీస్ స్టేషన్ లో

## ఓపెన్ హౌస్ కార్యక్రమం



వరంగల్ ( లోకల్ గైడ్ ) : పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా వర్ధన్నపేట పోలీస్ స్టేషన్లో ఓపెన్ హౌస్ కార్యక్రమం వర్ధన్నపేట పోలీస్ స్టేషన్ ఎస్సై ( ఎస్ హెచ్ ఓ ) సాయిబాబా ఆధ్వర్యంలో మంగళవారం రోజున నిర్వహించారు. ఈ సందర్భంగా వర్ధన్నపేట పట్టణ కేంద్రంలోని పుష్కోస్ హై స్కూల్ నుండి ఎనిమిదవ తరగతి విద్యార్థులను స్టేషన్ కు తీసుకువచ్చి ఎస్ఐలు సాయిబాబా, రాజు లు పోలీస్ సిబ్బంది ఆధ్వర్యంలో విద్యార్థులకు పోలీసు కార్యకలాపాలపై అవగాహన కల్పించారు. పోలీస్ స్టేషన్లో వాడే సాంకేతికత, రిసెప్షన్ వ్యవస్థ, కేసు డైరీలు వంటి వాటిని విద్యార్థులకు వివరించారు. పోలీస్ లు ఉపయోగించే ఆయుధాలు, పరికరాలను ఎలా ఉపయోగించాలో తెలిపారు. అదేవిధంగా విద్యార్థులకు పోలీస్ స్టేషన్ కు వచ్చిన ఫిర్యాదు మొదటి దశ నుండి కోర్టుకు వెళ్లే చివరి దశ వరకు ఎవరు ఏ విధులు ఎలా నిర్వహిస్తారో, ఎలా రెస్పాండ్ అవుతారో విద్యార్థులకు క్షుణ్ణంగా వివరించారు. పోలీస్ స్టేషన్ ఆవరణం,సన్నిహిత ఇన్చార్జ్, రైటర్స్,లాక్ అప్స్, ప్రాపర్టీ గదిలను చూపించారు . ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## వరి ధాన్యం కొనుగోలు

## ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలి:

జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్.




నిర్మల్ : లోకల్ గైడ్ :వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అన్నారు. మంగళవారం సాయంత్రం నిర్మల్ గ్రామీణ మండలం అనంతపెట్ గ్రామంలో ఐకెపి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ కొనుగోలు కేంద్రం వద్ద ఏర్పాటు చేసిన టెంట్, తదితర సౌకర్యాలను పరిశీలించారు. తప్పనిసరిగా సరిపడినన్ని గన్ని సంచులు, టార్పాలిన్లు, తేమ యంత్రాలు, తూకపు యంత్రాలు అందుబాటులో ఉంచుకోవాలన్నారు. అందుబాటులో ఉన్న సామాగ్రికి సంబంధించిన వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రతిరోజు రైతులకు త్రాగునీరు అందుబాటులో ఉంచాలని సూచించారు. అన్ని రకాల రిజిస్టర్లను పకడ్బందీగా నిర్వహించాలని వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహకులను ఆదేశించారు. సరిపడినంత మంది సిబ్బంది ప్రతిరోజూ కొనుగోలు కేంద్రం వద్ద అందుబాటులో ఉండాలన్నారు. కొనుగోలు కేంద్రాల నిర్వాహకుల వివరాలు, మద్దతు ధర, టోల్ ఫ్రీ నంబర్, తదితర వివరాలు రైతులకు తెలిసేలా బ్యానర్లను ప్రదర్శించాలని చెప్పారు. రైతులతో ప్రతి రైతు తమ ధాన్యాన్ని ప్రభుత్వానికి మాత్రమే అమ్మాలని సూచించారు. ప్రభుత్వం గిట్టుబాటు ధర కల్పిస్తుందని చెప్పారు. ప్రైవేటు వ్యక్తులను నమ్మి మోసపోవద్దని చెప్పారు. తప్పనిసరిగా తమ ధాన్యాన్ని శుభ్రపరచిన తర్వాతనే ధాన్యాన్ని అమ్ముకోవాలని తెలిపారు. దీని ద్వారా రైతులకు అధిక ధర లభిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, తహసిల్దార్ ప్రభాకర్, కొనుగోలు కేంద్రం నిర్వాహకులు, రైతులు, ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పీసా చట్టానికి విరుద్ధంగా జరిగిన గ్రామ సభను వ్యతిరేకిస్తున్నాం

గోండ్వానా సంక్షేమ పరిషత్ రాష్ట్ర అధ్యక్షులు పాయం ఆరోపణ



చర్ల : లోకల్ గైడ్ : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలం పరిధిలో ఉన్న రాజయ్య నగర్ లో వరప్రసాద్ అధ్యక్షన జరిగిన అత్యవసర సమావేశంలో గోండ్వానా సంక్షేమ పరిషత్ రాష్ట్ర అధ్యక్షులు పాయం సత్యనారాయణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు పాయం మాట్లాడుతూ సుబ్బంపేట గ్రామ పంచాయతీ బీఎస్ రామయ్య నగర్ కు సంబంధించిన కొమరం భీమ్ ఆదివాసి మహిళ ఇసుక క్వారీకి మంగళవారం సుబ్బంపేట పంచాయతీ ఆవరణలో జరిగిన గ్రామసభలో జరిగినటువంటి పెసా సభ కమిటీ మహాజనసభ లేక పీసా గ్రామ సభ అన్నది అధికారులు స్పష్టం చేయాలన్నారు. అసలు పంచాయతీ నోటీసు బోర్డులో గ్రామ సభకు సంబంధించిన పిసా గ్రామ ఏర్పాటు కు సంబంధించిన ప్రొసీడింగ్ ఆర్డర్ ను పంచాయతీ నోటీస్ బోర్డ్ లో అంటించకుండానే నిర్వహించారని ఆరోపించారు. గతంలో అనేక ఆరోపణలు ప్రస్తుత కమిటీపై ఫిర్యాదులు ఉన్నాయని డీసీవో కి కమిటీ సభ్యులు పిర్యాదు చేసి వున్నారని అన్నారు. వేరే మండలాల నుంచి వచ్చిన వ్యక్తులను పిసా గ్రామసభలో పాల్గొని చేతులు ఎత్తి మద్దతు తెలియజేసిన సంఘటనలు జరిగాయని ఇది పూర్తిగా పీసా చట్టం ఉల్లంగనే అని దీనిపై ఐటీడీఏ పీవో, పిసా స్పెషల్ ఆఫీసర్ జరుగునటువంటి గ్రామసభ మీద విచారణ చేసి వాస్తవాలు వెలికి తీయాలని గోండ్వానా సంక్షేమ పరిషత్ గా డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పూనెం వరప్రసాద్, ఎలకం అది నారాయణ, గొంది లీలా ప్రసాద్, కణితి భాను ప్రకాష్, ఇర్ప అంజి, రేగా ఆంధ్ర అయ్య, సపక ఎర్రయ్య, పోడియం బయమ్మ, రేగ తులసమ్మ పొడియం జ్యోతి కోర్స అనిల్ పూనెం జమ్ములు రేగ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# మాజీ మంత్రి,ఎమ్మెల్యే హరీష్ రావు తండ్రి పార్తివ దేహానికి నివాళులు

నివాళులు అర్పించిన బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి,ఎమ్మెల్యేలు కౌసిక్ రెడ్డి,ప్రభాకర్ రెడ్డి,ఎమ్మెల్సి

వెంకట్ రామ్ రెడ్డి మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి



( లోకల్ గైడ్ షాద్ నగర్ )బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు,మాజీ మంత్రివర్యులు ఎమ్మెల్యే తన్నీరు హరీశ్ రావు తండ్రి తన్నీరు సత్యనారాయణ మరణ వార్త తెలుసుకొని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తో పాటు,ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి,ఎమ్మెల్యేలు కౌసిక్ రెడ్డి,ప్రభాకర్ రెడ్డి,ఎమ్మెల్సి వెంకట్ రామ్ రెడ్డి,మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డిలు సత్యనారాయణ పార్థివ దేహానికి నివాళులర్పించారు.అనంతరం వారి కుటుంబ సభ్యులకు సంతాపం తెలిపి సత్యనారాయణ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు

# హజరుకాని ఎమ్మెల్యే లు,జిల్లాకలెక్టర్ లు మరో రోజు దిశ సమావేశం నిర్వహణ .ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి



ఖమ్మం : లోకల్ గైడ్:దిశ సమావేశం మరో రోజు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేయాలని పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి అన్నారు.కలెక్టరేట్ సమావేశ మందిరంలో పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి అధ్యక్షతన మంగళవారం నిర్వహించిన జిల్లా అభివృద్ధి సమన్వయ, పర్యవేక్షణ కమిటీ (దిశ) సమావేశంలో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డితో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి మాట్లాడుతూ పరిశ్రమలు, పౌర సరఫరాల శాఖపై గత దిశ సమావేశం లో తీసుకున్న నిర్ణయాల అమలు వివరాలను అడిగి తెలుసుకున్నారు. మరో రోజు దిశ సమావేశం ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. జిల్లా అధికారులు రానప్పుడు దిశ సమావేశం వాయిదా వేస్తూ తనకు ముందుగా సమాచారం ఇస్తే బాగుండేదని జిల్లా కలెక్టర్ పై ఎంపీ రఘురామిరెడ్డి తన అసహనాన్ని వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో డిఆర్డిఓ సన్యాసయ్య, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# తన్నీరు హరీష్ రావుకు పిత్ృ యోగం



హైదరాబాద్ అక్టోబర్ 28 : (లోకల్ గైడ్ ప్రతినిధి)మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు కు పితృవియోగం నేపథ్యంలో పరామర్శించిన తెలంగాణ శాసన మండలిలో ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి . హరీష్ రావు తండ్రి సత్యనారాయణ చిత్రపటానికి పూలమాలలతో నివాళులర్పించి, తన ప్రగాఢ సానుభూతిని తెలిపిన మహేందర్ రెడ్డి. ఆయన పవిత్రాత్మకు భగవంతుడు శాంతిని ప్రసాదించాలని ఆకాంక్షించారు. ఎమ్మెల్సీ శంబిపూర్ రాజు తదితరులు ఆయనతో ఉన్నారు.

# వైద్య, నర్సింగ్ కళాశాలల నిర్మాణ పనులు వేగవంతం

జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్



నిర్మల్ : లోకల్ గైడ్ : జిల్లా కేంద్రంలో వైద్య కళాశాల, నర్సింగ్ కళాశాల నిర్మాణ పనులు పకడ్బందీగా కొనసాగుతున్నాయని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ తెలిపారు. మంగళవారం విడుదల చేసిన ప్రకటనలో, ఆర్అండ్బీ శాఖ పరిధిలో జరుగుతున్న ఈ పనులు ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగుతున్నాయని కలెక్టర్ పేర్కొన్నారు. మొత్తం 25 ఎకరాల విస్తీర్ణంలో కళాశాల భవనాలు, రహదారులు, ఇతర మౌలిక వసతుల పనులు వేగంగా జరుగుతున్నాయని వివరించారు.కళాశాల ప్రధాన భవనం, రోడ్డు నిర్మాణం, బాలక, బాలికల వసతి గృహాలు, ప్రిన్సిపల్, సూపరింటెండెంట్ వసతి గృహాలు, అతిథి గృహం, ఇతర విభాగాల పనులు ప్రస్తుతం ప్రగతిలో ఉన్నాయని తెలిపారు.విద్యార్థులు వైద్య విద్యను అభ్యసించేందుకు అనుకూలమైన వాతావరణాన్ని కల్పించడానికి, అన్ని సదుపాయాలతో కూడిన ఆధునిక కళాశాలను రూపుదిద్దుతున్నామని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటన లో పేర్కొన్నారు.

# సత్యనారాయణ రావు మరణం బాధాకరం నివాళులు అర్పించిన మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్



( లోకల్ గైడ్ షాద్ నగర్ )మాజీ మంత్రివర్యులు తన్నీరు హరీష్ రావు తండ్రి తన్నీరు సత్యనారాయణ రావు మరణవార్త ఎంతో కలిచి వేసిందని మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.ఆయన మరణవార్త తెలుసుకొని కోకాపేటలోని సత్యనారాయణ రావు పార్థీవ దేహానికి నివాళులు అర్పించి సంతాపం ప్రకటించారు. ఈ సందర్భంగా హరీష్ రావు ను పరామర్శించి, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతున్ని కోరుకున్నారు.

# తుఫాన్ లలో కూడా అంతరాయం లేని విద్యుత్ సరఫరా దిశగా చర్యలు..... రాష్ట్ర డిప్యూటీ సీఎం, ఆర్థిక, ఇంధన, ప్రణాళిక శాఖల మంత్రి భట్టి విక్రమార్క మల్లు

మధిరలో విద్యుత్ రంగం ఆధునీకరణకు నాంది

27.76 కోట్లతో భూగర్భ విద్యుత్ కేబుల్ పనులకు శ్రీకారం



ఖమ్మం జిల్లా మధిర: లోకల్ గైడ్:భారీ వర్షాలు, తుఫాన్ల సమయంలో కూడా మధిర పట్టణంలోని ప్రజలకు అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరా దిశగా చర్యలు చేపట్టామని రాష్ట్ర డిప్యూటీ సీఎం, ఆర్థిక, ఇంధన, ప్రణాళిక శాఖల మంత్రి భట్టి విక్రమార్క మల్లు అన్నారు.డిప్యూటీ సి.ఎం. మంగళవారం మధిర పట్టణంలో పర్యటించి 27.76 కోట్ల వ్యయంతో చేపట్టిన భూగర్భ విద్యుత్ కేబుల్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా డిప్యూటీ సి.ఎం. మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ తెలంగాణ రైజింగ్ 2047 లక్ష్యం నెరవేరాలంటే విద్యుత్ శాఖ చాలా కీలకమని, ప్రతి రంగ అభివృద్ధికి నాణ్యమైన విద్యుత్ సరఫరా కీలకమని అన్నారు.3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా రాష్ట్రం ఎదగాలని పాలసీలను రూపొందించుకొని ప్రభుత్వం సీరియస్ గా పని చేస్తుందని తెలిపారు. పట్టణ ప్రజలకు అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరా అందించాలని లక్ష్యంతో భూగర్భ విద్యుత్ కేబుల్ వ్యవస్థ ఏర్పాటుకు చర్యలు చేపట్టామని అన్నారు. మధిర పట్టణ పరిధిలో ముందస్తుగా 27 కోట్ల 76 లక్షల రూపాయలు ఖర్చు చేస్తూ 3.5 కిమీ 33 కేవి లైన్, 17.3 కిలో మీటర్ల 11కేవి లైన్, 15 కిలోమీటర్ల ఎల్.టీ. లైన్ భూగర్భంలో వేయడం జరుగుతుందని అన్నారు. మధిర సబ్ స్టేషన్ నుంచి ఆత్కూరు రింగ్ రోడ్డు, విజయవాడ రోడ్డు లోని హెచ్.పి. గ్యాస్ గోడౌన్ (రెండు వైపులా), వైయస్సార్ విగ్రహం నుండి అంబర్ పేట చెరువు వరకు ప్రస్తుత 11 కేవి ఓవర్ హెడ్ లైన్లను భూగర్భంలో మార్చుటకు ప్రతిపాదించామని, నందిగామ బైపాస్ రోడ్డు హెచ్.పి. పెట్రోల్ బంకు నుండి డంప్ యార్డ్ వరకు భూ గర్భ విద్యుత్తు లైన్ పనులు ప్రతిపాదించామని అన్నారు. భూగర్భ విద్యుత్ లైన్లు వేయడం వల్ల మధిర పట్టణంలో వైర్లు వేలాడకుండా అందంగా కనపడుతుందని, కాలుష్యం, విద్యుత్ ప్రమాదాలు తగ్గుతాయని, రోడ్ల పక్కన మంచి చెట్లు పెంచుకోవచ్చని అన్నారు. భారీ వర్షాలు, తుఫాన్ల సమయంలో కూడా మధిర పట్టణంలోని ప్రజలకు అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరా ఉంటుందని డిప్యూటీ సీఎం తెలిపారు. విద్యుత్ అంబులెన్స్ లను ట్రాన్స్ ఫార్మర్ తో సహా అవసరమైన సామాగ్రి, టెక్నిషియన్స్ తో ఏర్పాటు చేశామని, ప్రతి అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో కనీసం ఒక విద్యుత్ అంబులెన్స్ అందుబాటులో ఉండాలని అన్నారు. విద్యుత్ సమస్యలపై 1912 ద్వారా వచ్చిన ఫిర్యాదులను వెంటనే హాజరు కావడం జరుగుతుందని అన్నారు. ఇందిరా గిరి జల వికాసం క్రింద సోలార్ పంప్ సెట్ల ద్వారా సాగు నీరు అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. గ్రీన్ ఎనర్జీ పెంపు లక్ష్యంగా ప్రత్యేక పాలసీ తీసుకొని వచ్చామని, మహిళా సంఘాలతో రూరల్ ప్రాంతాల్లో విద్యుత్ ప్లాంట్లను ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్పిడిసిఎల్ సిఎండి వరుణ్ రెడ్డి, జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, రాష్ట్ర హస్తకళల సంస్థ అభివృద్ధి చైర్మన్ నాయుడు సత్యనారాయణ, ఎన్పిడిసిఎల్ ఎస్ఇ శ్రీనివాసాచారి, ఆర్ అండ్ బి ఇఇ తానేశ్వర్, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు

# సాగుదారులందరికీ పోడు పట్టాలు ఇవ్వాలి సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు ఎలమంచి వంశీకృష్ణ



భద్రాద్రి జిల్లా, దుమ్ముగూడెం : లోకల్ గైడ్ :మాస్ లైన్ లో భాగంగా దుమ్ముగూడెం మండల, పెద్ద నల్లబెల్లి పంచాయతీ సంగెం గ్రామంలో కొన్నే రాములు అధ్యక్షతన మంగళవారం జనరల్ బాడీ సమావేశం నిర్వహించి, గ్రామంలోని సమస్యల పరిశీలించారు. ఈ సందర్భంగా సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు ఎలమంచి వంశీకృష్ణ మాట్లాడుతూ గతంలో పోడు భూముల పట్టాలిచ్చినప్పుడు వివిధ సమస్యల కారణంగా పోడు పట్టాలు రాని పోడు సాగుదారులందరికీ తక్షణమే ప్రభుత్వం పోడు పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. 2004 లో ఎంపీగా ఎన్నికైన మీడియం బాబురావు నాయకత్వంలో యూపీఏ వన్ ప్రభుత్వంలో సాధించిన అటవీ హక్కుల చట్టం, ఉపాధి హామీ పథకం అమలులో ఉన్న లోపాలను అరికట్టాలని డిమాండ్ చేశారు. ఆపరేషన్ కగార్ పేరుతో ఆదివాసి గ్రామాలను ఖాళీ చేపించి కార్పొరేట్ కంపెనీలు కట్టబెట్టేందుకు ఉన్న శ్రద్ధ తరతరాలుగా పోడు సాగు చేస్తున్న ఆదివాసి రైతులకు ఇచ్చేందుకు ప్రభుత్వాలు ఏమాత్రం సుముఖంగా లేవని విమర్శించారు. అట్లాగే దేశవ్యాప్తంగా ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేసేందుకు ఈ పథకానికి నిధులు కేటాయింపును క్రమం క్రమంగా కేంద్ర ప్రభుత్వం తగ్గిస్తుందని విమర్శించారు. దీనివల్ల గ్రామీణ ప్రాంతంలోని చిన్న కారు రైతులు, వ్యవసాయ కార్మికులు నష్టపోయే పరిస్థితి ఉందన్నారు. ఎన్నికలలో హామీ ఇచ్చిన విధంగా రాష్ట్ర ప్రభుత్వం పోడు సాగు చేసుకుంటూ హక్కుపత్రాలు రాని సాగుదారులందరికీ పోడు పత్రాలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇంకా చాలామందికి రేషన్ కార్డులు రాలేదని వారందరికి కూడా రేషన్ కార్డులు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ గిరిజన సంఘం మండల కార్యదర్శి సరియం కోటేశ్వరావు, ఉబ్బ నాగరాజు, మడకం జోకయ్య, సోయం సమ్మయ్య, సోయం విజయలక్ష్మి, పరిశిక రామకృష్ణ, పరిశిక వెంకటమ్మ తదితరులు పాల్గొన్నారు.

# నామినేషన్ దాఖలు చేసిన -మాటేటి



ఖమ్మం: లోకల్ గైడ్ :ఖమ్మం : చాంబర్ ఆఫ్ కామర్స్ జరగబోయే ఎన్నికలలో శ్రీ కురివెళ్ల ప్రవీణ్ కుమార్ గొడవర్తి శ్రీనివాసరావు ల ప్యానల్ నుండి సెంట్రల్ ఈసీ మెంబర్గా పోటీ చేస్తున్న మాటేటి కిరణ్ కుమార్ మంగళవారం నాడు నామినేషన్ దాఖలు చేశారు . ఈ కార్యక్రమంలో కొప్పు నరేష్ , చిన్ని కృష్ణారావు , చెరుకూరి కృష్ణమూర్తి , గుర్రం ఉమామహేశ్వరరావు , గొడవర్తి నాగేశ్వరరావు , కాంతారావు , తూము లక్ష్మీనారాయణ , బాదే రవి , పొట్ల రామనాథం , వంగవీటి హరీష్ , నేరెళ్ల శేషగిరి , మేడపైన లింగయ్య వీరితోపాటు వారి కుటుంబ సభ్యులు మాటేటి రామారావు , మాటేటి నాగేశ్వరరావు , మాటేటి రాకేష్ తదితర ప్రముఖులు పాల్గొన్నారు .

# నవంబర్ 2వ తేదీ వరకు విజిలెన్స్ అవగాహన వారోత్సవాలు

రంగారెడ్డి జిల్లా బ్యూరో, (లోకల్ గైడ్ ): ప్రతి ఉద్యోగి నిజాయితీగా ఉంటూ బాధ్యతతో, అవినీతి




రహితంగా, పారదర్శకంగా ప్రజలకు సేవలు అందించాలని రంగారెడ్డి జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి సూచించారు. మంగళవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ భవనంలోని సమావేశ మందిరంలో రీజినల్ విజిలెన్స్ మరియు ఎన్ ఫోర్స్ మెంట్ వారి అధ్వర్యంలో ఏర్పాటు చేసిన 'విజిలెన్స్ అవేర్నెస్ వీక్' సందర్భంగా జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి ముఖ్య అతిధిగా పాల్గొని అధికారులు, సిబ్బందిచే 'సమగ్రత ప్రతిజ్ఞ' చేయించారు.సెంట్రల్ విజిలెన్స్ అవర్నెస్ ఆర్గనైజేషన్ పోస్టర్స్ ఆవిష్కరించిన అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి సందర్భంగా వివిధ కార్యక్రమాలు నిర్వహించుకోవడం జరుగుతుందని అన్నారు. ఇందులో భాగంగా విజిలెన్స్ వారోత్సవం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రతి శాఖ ఉద్యోగి బాధ్యత విజిలెన్స్, విజిలెన్స్ అందరి బాధ్యత, ప్రభుత్వ ఉద్యోగులుగా సర్వీస్ లో చేరినప్పుడు కోడ్ ఆఫ్ కండక్ట్ ప్రకారం పని చేయాల్సి ఉంటుందన్నారు. ప్రతి శాఖ ఉద్యోగి తన శాఖ పరిధిలో చేయాల్సిన సేవలు అందించాలని అన్నారు. ప్రజలకు సేవలు పొందే హక్కు ఉందని,ఆయా శాఖల అధికారులు, ఉద్యోగులు అవినీతి లేకుండా ఎటువంటి ప్రతిఫలం ఆశించకుండా సుపరిపాలన అందించాలని అన్నారు జిల్లా కేంద్రం నుండి గ్రామం వరకు ప్రతి ప్రభుత్వ ఉద్యోగి మంచి సేవలు అందించాలని సూచించారు. జిల్లా కలెక్టర్ అధికారులు, కలెక్టరేట్ సిబ్బందితో విధి నిర్వహణలో నిజాయితీతో కూడిన సేవలను అందించడం, పారదర్శకతను పాటించడం, బాధ్యతాయుతంగా వ్యవహరించడం, ప్రభుత్వ సహాయం కోసం వచ్చే వారి హక్కులను కాపాడుతూ, న్యాయ సూత్రాలకు అనుగుణంగా సేవలను అందించడానికి కట్టుబడి ఉంటామని ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి సంగీత, జిల్లా సివిల్ సప్లయ్ అధికారులు వనజాత, హరీష్, జిల్లా పంచాయతీ అధికారి సురేశ్ మోహన్, జిల్లా ఆడిట్ ఆఫీసర్ వెంకట్ రెడ్డి, జిల్లా విద్యాశాఖ అధికారి సుశిందర్ రావు, రీజినల్ విజిలెన్స్ ఇన్ఫోర్స్మెంట్ ఆఫీసర్, వివిధ శాఖల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# ఆన్లైన్ ఓపెన్ హౌస్ ప్రారంభించిన పోలీస్ కమిషనర్



ఖమ్మం: లోకల్ గైడ్ :ప్రజా సంక్షేమం, శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా పోలీసులు ఉపయోగించే ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతోనే నేరాలు నియంత్రణలో ఉన్నాయని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అన్నారు.పోలీస్ అమరవీరులసంస్మరణ దినోత్సవాలను (ఫ్లాగ్ డే) పురస్కరించుకొని సిటీ ఆర్మడ్ పోలీస్ హెడ్ క్వార్టర్స్ లో మంగళవారం ఏర్పాటు చేసిన ఆన్లైన్ ఓపెన్ హౌస్ కార్యక్రమాన్ని పోలీస్ కమిషనర్ ప్రారభించారు. పోలీసులు వినియోగించే ఫింగర్ ప్రింట్ యూనిట్, బాంబ్ డిస్పోజల్, పోలీస్ జగిలాలు శ్రమించే తీరు, పనివిధానం, సైబర్ నేరాలను పసిగట్టే విధానాలు, బ్రీత్ ఎనలైజర్స్ తదితరాలపై విద్యార్థులకు క్షుణ్ణంగా అవగాహన కల్పించారు.చోరీలు, హత్యలు మాదకద్రవ్యాలను జాగిలాలు నేరగాళ్లను గుర్తించే విధానం, బాంబులు కనిపెట్టే తీరు తదితరాల ప్రదర్శన విద్యార్థులను ఆశ్చర్యచకితులను చేసింది. డాగ్ స్క్వాడ్ విన్యాసాలు అలరించాయి. నేరస్తులను, బాంబులను గుర్తించటం, క్రమశిక్షణతో డాగ్ హ్యాండ్లర్స్ ఆదేశాలు పాటించే తీరు విద్యార్థులను ఆకర్షించాయి. పోలీస్ అధికారులు విద్యార్థులతో మమేకమయ్యారు. ఈ సందర్భంగా అమరవీరుల సంస్మరణ దినం ఔన్నత్యాన్ని వివరించారు. పోలీస్ శాఖ వినియోగించే ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, క్లూస్ టీం, కమ్యూనికేషన్స్, డాగ్ స్క్వాడ్ విన్యాసాలు, పనితీరును వివరించారు.,ఈ కార్యక్రమంలో ఏఆర్ అడిషనల్ డీసీపీ కుమారస్వామి, ఏసీపీలు నర్సయ్య, సుశీల్ సింగ్,ఆర్ఐ కామరాజు, శ్రీశైలం, సురేష్, సాంబశివరావు, క్లూస్ టీమ్ ఇన్స్పెక్టర్ నరేష్,ఐటి కోర్ టీమ్ హేమనాథ్ పాల్గొన్నారు.



# రక్తదానం ప్రాణదానంతో సమానం.

- తాండూరు డీఎస్పీ బాలకృష్ణా రెడ్డి.

- పోలీసు శాఖ ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం.



లోకల్ గైడ్/ తాండూర్: రక్తదానం ప్రాణదానంతో సమానమని తాండూర్ డివిజన్ డిఎస్పి బాలకృష్ణ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం పోలీసుల అమర వీరుల దినోత్సవాన్ని పురస్కరించుకుని పోలీసు శాఖ తాండూరు సబ్ డివిజన్ ఆధ్వర్యంలో ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో మెగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తాండూరు డీఎస్పీ బాలకృష్ణారెడ్డి హాజరై ప్రారంభించారు. ఈ శిబిరంలో పోలీసు అధికారులు, సిబ్బందితో పాటు పలు సంఘాల ప్రతినిధులు, యువకులు పాల్గొని రక్తదానం చేశారు. ఈ క్రమంలో రక్తదాన శిబిరంలో సేవలను అందించిన జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి సిబ్బందిని అభినందించారు.కాగా రక్తదానం చేసిన వారిని డీఎస్పీ బాలకృష్ణారెడ్డి అభినందించి.. ప్రశంస పత్రాలను అందజేశారు. అనంతరం డీఎస్పీ మాట్లాడుతూ శాంతిభద్రతల పరిరక్షణలో ముందు ఉండేది పోలీసులే అని అన్నారు. సమాజానికి సేవలు అందిస్తున్న పోలీసుల పట్ల గౌరవం ప్రదర్శించాలని అన్నారు. అదేవిధంగా రక్తదాన శిబిరాలతో పోలీసులే కాకుండా సామాన్యులు కూడా సామాజిక స్పృహను చాటుకోవడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో తాండూరు పట్టణ సీఐ సంతోష్ కుమార్, ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు అలంపల్లి శ్రీనివాస్, కోశాధికారి రొంపల్లి సంతోష్ కుమార్, పోలీసు అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ ని భారీ మెజారిటీతో గెలిపించాలి

ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి





లోకల్ గైడ్ న్యూస్ (కల్వకుర్తి) హైదరాబాదులోని జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల సందర్భంగా యూసుఫ్ గూడ లో కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి కి ఇంచార్జ్ గా నియమించిన 230 బూతులో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ కు ఓటువేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని, ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి కల్వకుర్తి నియోజక వర్గం లోని కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి ప్రచారం నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా ప్రజలకు వివరిస్తూ రాష్ట్రంలో ప్రజా పాలన అభివృద్ధిని చూసి ప్రతిపక్షాలు ఓర్వలేక ప్రజా ప్రభుత్వం పై నిందలు వేస్తున్నారని, రాష్ట్రంలో కొనసాగుతున్న ఆరు గ్యారంటీలో పథకాలతో ప్రజల్లోకి వెళుతున్నామని, ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో పిసిసి సభ్యులు శ్రీనివాస్ గౌడ్ , బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు యట నరసింహ, ఆమనగల్ కాంగ్రెస్ పార్టీ మండల మాజీ అధ్యక్షుడు మంగ్లీ రాములు, దేవుని పడకల్ మాజీ సర్పంచ్ శ్రీశైలం, రవీందర్ రావు, కృష్ణా నాయక్, తదితరులు పాల్గొన్నారు.

లోకల్ గైడ్ తెలంగాణ

బుధవారం -29- అక్టోబర్,- 2025

# ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలలో స్పష్టమైన పురోగతి పెంచాలి

## క్షేత్ర స్థాయిలో అధికారులు చిత్తశుద్ధితో పని చేయండి - కలెక్టర్ నారాయణ రెడ్డి



రంగారెడ్డి జిల్లా బ్యూరో, (లోకల్ గైడ్ ): ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో స్పష్టమైన పురోగతి పెంచాలని రంగారెడ్డి జిల్లా కలెక్టర్ సి నారాయణ రెడ్డి అధికారులను ఆదేశించారు. క్షేత్రస్థాయిలో అధికారులు చిత్తశుద్ధితో పనిచేయాలన్నారు. మంగళవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం సమావేశ మందిరంలో ఇందిరమ్మ ఇళ్ల పురోగతిపై, డబుల్ బెడ్రూంల పంపిణీ ప్రక్రియపై, వనమహోత్సవం ఎన్ఆర్ఇజిఎస్, పారిశుద్ధ్యం, తదితర అంశాలపై కలెక్టర్ నారాయణ రెడ్డి ఆర్డీవోలు, ఎంపీడీఓలు, ఎంపీఓలు, హౌసింగ్ ఏ.ఈలు, మున్సిపల్ కమిషనర్లు, ఎపిఎమ్ లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో మండలాల వారీగా మంజూరైన ఇందిరమ్మ ఇళ్లు ఎన్ని, వాటిలో ఎన్ని గ్రౌండింగ్ అయ్యాయి, ఎన్ని ఇండ్లు ఏ దశలో నిర్మాణంలో ఉన్నాయో పర్యవేక్షించాలన్నారు. ఇప్పటి వరకు గ్రౌండింగ్ జరగని ఇళ్లకు సంబంధించి లబ్ధిదారులచే పనులు ప్రారంభించేలా చేపట్టిన చర్యలు ఏమిటి తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఇండ్ల నిర్మాణం ఇంకా ప్రారంభం చేయని వాటిని వెంటనే ప్రారంభించాలని, మార్క్ అవుట్ చేసిన ఇండ్లను బేస్మెంట్ లెవల్ కు తెచ్చేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు తెలిపారు. నిజమైన పేద లబ్దిదారులు ఇందిరమ్మ ఇండ్లను నిర్మాణం చేపట్టేలా చూడాలని సూచించారు. ఇళ్ల నిర్మాణాలలో వెనుకంజలో ఉన్న ఆయా మండలాల అధికారులు పూర్తి చేయాలని ఆయన సూచించారు. మంజూరీలు పొందిన వారందరూ తక్షణమే ఇళ్ల నిర్మాణాలు చేపట్టేలా లబ్ధిదారులను ప్రోత్సహిస్తూ, క్షేత్రస్థాయిలో పక్కాగా పర్యవేక్షణ చేయాలని సూచించారు. ప్రతి ఒక్కరూ ఇంటి నిర్మాణం పనులు చేపట్టేలా చూడాలని, ఇందిరమ్మ కమిటీల సహకారం తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. డబుల్ బెడ్రూం ఇళ్ల కేటాయింపు ప్రక్రియను కూడా వేగవంతం చేయాలని సూచించారు. వనమహోత్సవం పై సమీక్షిస్తూ ప్రతి గ్రామ, మునిసిపాలిటీ పరిధిలో అంగన్వాడి కేంద్రాలలో పాఠశాలల్లో ఇన్స్టిట్యూట్లో వైకుంఠ ధామాలలో, పల్లె ప్రగతి పార్కుల్లో నిర్దేశించిన లక్ష్యాలను 100% పూర్తి అయ్యేలా మొక్కలు నాటాలని సూచించారు. నాటిన మొక్కలను పరిశీలించుటకు టీంలు ఏర్పాటు చేసి నవంబర్ 1వ తేది నుండి పరిశీలించడం జరుగుతుందన్నారు. నిర్దేశించిన లక్ష్యాలను 100% పూర్తి చేయని వారిపై చర్యలు తీసుకుంటామని కలెక్టర్ సూచించారు. ప్రధాన మంత్రి ఆవాస్ యోజనా గ్రామీణ పథకం ద్వారా చేపట్టిన ఇండ్ల నిర్మాణాలపై సమీక్ష నిర్వహించారు.జిల్లాలోని పాఠశాలలో గురుకులాలలో, అంగన్వాడీ కేంద్రాల్లో త్రాగునీటి సమస్య లేకుండా చూడాలని ప్రతిరోజు పారిశుద్ధ్యం చేపట్టాలని కలెక్టర్ సూచించారు. పాఠశాలల్లో గురుకులాలలో మరమ్మతులు చేపట్టవలసిన మరుగుదొడ్లకు మరమ్మతులు చేపట్టాలని కొత్తగా నిర్మించే దగ్గర మరుగుదొడ్లను నిర్మించాలని అందుకు తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఈ సమీక్షలో అదనపు కలెక్టర్ శ్రీనివాస్, జెడ్పి సీఈవో కృష్ణారెడ్డి, జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ పిడి శ్రీలత, డీపీఓ సురేష్ మోహన్, సివిల్ సప్లై అధికారి వనజాత, విద్యాశాఖ అధికారి సుశిందర్ రావు, ఉద్యానవన శాఖ అధికారి సురేష్, ఆర్డీవోలు ఎంపీడీవోలు మున్సిపల్ కమిషనర్లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన కాంగ్రెస్ నాయకులు

### కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు డోకూరి ప్రభాకర్ రెడ్డి



లోకల్ గైడ్ న్యూస్ (కల్వకుర్తి) తలకొండ పల్లి మండలంలోని చుక్కాపూర్ గ్రామంలో వరికుప్పల దేవకమ్మ అనారోగ్యంతో మరణించడం జరిగింది వరికుప్పల వెంకటమ్మ చికిత్స పొందుతూ మరణించడం జరిగింది ఒకే కుటుంబానికి సంబంధించిన ఇద్దరు వ్యక్తులు మరణించడంతో గ్రామంలో విషాదఛాయలు అలముకున్నాయి విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు డోకూరి ప్రభాకర్ రెడ్డి మృతుల కుటుంబాలకు సానుభూతి తెలుపుతూ 6000 వేల రూపాయలు అందజేయడం జరిగింది. సభ్యులకు గౌరీ జువెలర్స్ ఏమిరెడ్డి శ్రీనివాసరెడ్డి, మరియు ఆర్ఎస్ఆర్ డెవలపర్స్ ఏమిరెడ్డి పాండురంగ రెడ్డి వాళ్ల తల్లిదండ్రులు కీర్తిశేషులు ఏమి రెడ్డి సుదర్శనమ్మ అల్వాల్ రెడ్డి మరియు ఏమిరెడ్డి భారతమ్మ మాధవరెడ్డి జ్ఞాపకార్థం 10,000 రూపాయలను మరియు అలాగే స్థానిక మాజీ సర్పంచ్ దాసరి కిష్టమ్మ 2000 రూపాయలు ఇరువురి కుటుంబ సభ్యులకు అందించడం జరిగింది కార్యక్రమంలో, స్థానిక మాజీ ఎంపీటీసీ దాసరి యాదయ్య, మాజీ ఉపసర్పంచ్ జక్కు శ్రీనివాస్ రెడ్డి, మాజీ వార్డ్ సభ్యులు కాలూరి నరసింహ, దిశా రిపోర్టర్ చంద్రకుమార్, వరికుప్పల యాదయ్య,కడారి యాదయ్య, కాలూరి అశోక్, దాసరి విష్ణు, గండికోట వెంకటయ్య, అంజయ్య, మహేందర్, సాయిబాబా, రమేష్, వెంకట్, సంజీవ, జంగయ్య, బన్నీ, వెంకటయ్య తదితరులు పాల్గొనడం జరిగింది.

## మృతుని కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉండాలి

### లంబాడీ హక్కుల పోరాట సమితి రాష్ట్ర నాయకులు శంకర్ నాయక్




లోకల్ గైడ్ న్యూస్ (కల్వకుర్తి)వెల్దండ మండలం అల్లం తోట బావి తండ గ్రామపంచాయతీ కి చెందిన ఇస్లావత్ శంకర్ నాలుగు రోజుల క్రితం హైదరాబాద్ లో ఒక హోటల్ లో పని చేస్తూ స్నేహితుల మధ్య జరిగిన గొడవలో తీవ్ర గాయాలు కావడంతో ఉస్మానియా హాస్పిటల్లో చికిత్స పొందుతూ మరణించడం జరిగింది . ఈ విషయం తండా ప్రజల ద్వారా తెలుసుకున్న లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర నాయకులు బాణావత్ శంకర్ నాయక్ కు హుటాహుటిన దానికి సంబంధించిన పోలీస్ స్టేషన్లో మాట్లాడి దాడి చేసిన వాళ్లకు రిమాండ్ చేసే విధంగా మరి చనిపోయిన కుటుంబానికి అన్ని విధాలుగా అండగా యజమాన్యం నుండి ఖర్చుల నిమిత్తం ఏర్పాటు చేసిన బాణావత్ శంకర్ నాయక్,

## ధాన్యం కొనుగోళ్లలో సమస్యల పరిష్కారానికి కంట్రోల్ రూమ్ ఏర్పాటు

### హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్



హనుమకొండ జిల్లా ప్రతినిధి(లోకల్ గైడ్):ఫిర్యాదుల కోసం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లో కంట్రోల్ రూమ్ ప్రారంభం.హనుమకొండ: వరి ధాన్యం కొనుగోల లో ఎదురయ్యే సమస్యల పరిష్కారానికి జిల్లా కలెక్టరేట్ లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసినట్లు హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ తెలిపారు.మంగళవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లో ధాన్యం కొనుగోలులో ఎదురయ్యే సమస్యల పై ఫిర్యాదుల స్వీకరణకు ఏర్పాటుచేసిన కంట్రోల్ రూమ్ ను జిల్లా కలెక్టర్ ప్రారంభించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు కేంద్రాల నుండి ధాన్యం మిల్లుకు చేరేవరకు పర్యవేక్షణపై ఫిర్యాదుల పరిష్కారానికి కంట్రోల్ రూమ్



ను ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. కలెక్టరేట్ లో ఏర్పాటుచేసిన కంట్రోల్ రూమ్ ఉదయం 8 నుండి రాత్రి 8 గంటల వరకు పనిచేస్తుందని తెలిపారు. కంట్రోల్ రూమ్ లో ఫిర్యాదుల స్వీకరణకు అధికారులకు విధులు కేటాయించినట్లు చెప్పారు. ధాన్యం కొనుగోలు, లారీలు, గోనె సంచులు, కొనుగోళ్ల ప్రక్రియ మానిటరింగ్, తదితర సమస్యల పరిష్కారానికి కంట్రోల్ రూమ్ నెంబరు 7330751364 ను సంప్రదించవచ్చునని కలెక్టర్ సూచించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు సంబంధిత అంశాలపై ఫిర్యాదుల కోసం ఏర్పాటుచేసిన కంట్రోల్ రూమ్ సేవలను జిల్లా రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో సివిల్ సప్లై కార్పొరేషన్ మేనేజర్ మహేందర్, పౌరసరఫరాల శాఖ అధికారులు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఎంజీఎం ఆసుపత్రి సూపరింటెండెంట్ గా డాక్టర్ హరీష్ చంద్రారెడ్డి

హనుమకొండ జిల్లా ప్రతినిధి(లోకల్ గైడ్):వరంగల్ ఎంజీఎం హాస్పిటల్ సూపరింటెండెంట్గా డాక్టర్ హరీశ్ చంద్రా రెడ్డిని నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం నియమించింది. ఈ మేరకు డాక్టర్ హరీష్ చంద్రారెడ్డి ని నియమిస్తూ మంగళవారం ఉత్తర్వులు జారీ చేసింది. ఇటీవల ఎంజీఎం ఆసుపత్రిలో రోగులు ఇబ్బందులు పడుతున్న విషయాలపై మీడియాలో వరుస కథనాలు రాగా ప్రభుత్వం సీరియస్ గా ఎంజీఎం పై దృష్టి సారించింది. ఈ క్రమంలో మూడు రోజుల క్రితం ఒకే ఆక్సిజన్ సిలిండర్ ను ఇద్దరు బాలురకు అమర్చిన విషయం పత్రికలలో వార్తగా ప్రచురితం అయింది. దీంతో వెంటనే ఎంజీఎం ఆసుపత్రి సూపరింటెండెంట్ పై చర్యలు తీసుకుని ఆయన స్థానంలో కొత్తగా హరీష్ చంద్రారెడ్డి ని నియమించారు.

## విద్యార్థుల జీవితాలతో చెలగాటం వద్దు.

**- ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు తక్షణమే చెల్లించాలి.**

**- లేదంటే భారీ ఎత్తున ఆందోళన చేపడతాం. - కందుకూరి రాజ్ కుమార్ డిమాండ్.**



లోకల్ గైడ్/ తాండూర్: విద్యార్థుల జీవితాలతో చెలగాటం వద్దని జాతీయ బీసీ సంఘం కార్యవర్గ సభ్యులు కందుకూరి రాజ్ కుమార్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు.రాష్ట్రవ్యాప్తంగా బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ విద్యార్థులు ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలను ప్రభుత్వం వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ... విద్యార్థుల ఫీజు బకాయిలు వేల కోట్ల వరకు పెండింగ్ లో ఉండటంతో, విద్యార్థులు చదువును కొనసాగించలేకపోతున్నారు అని అన్నారు.కళాశాల యాజమాన్యాలు కూడా తీవ్ర ఆర్థిక సంక్షోభంలో ఉన్నాయి. విద్యార్థుల ఫీజులు రాకపోవడంతో కళాశాలలో సరియైన వసతులు లేక విద్యార్థులు తీవ్రంగా నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం స్పందించకపోతే, విద్యార్థులు, బీసీ సంఘాలతో కలిసి రాష్ట్రవ్యాప్తంగా బీసీ జేఏసీ చైర్మన్ ఆర్.కృష్ణయ్య నేతృత్వంలో పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.ఒకవేళ ప్రభుత్వం తక్షణమే బకాయిలు చెల్లించకపోతే నవంబర్ 3న రాష్ట్రవ్యాప్తంగా విద్యాసంస్థల బంద్కు పిలుపు నిస్తామని తెలిపారు. ఇట్టి విషయాన్ని ప్రభుత్వం సీరియస్ గా తీసుకోవాలని అన్నారు.

## రైతులకు బోనస్ డబ్బులు వెంటనే చెల్లించాలి.

### - బీజేపీ నాయకుల డిమాండ్.

### - సబ్ కలెక్టర్ కు వినతి పత్రం అందజేత.




లోకల్ గైడ్/తాండూర్: రైతులకు రబీ సీజన్లో పండించిన సన్న వడ్ల బోనస్ డబ్బులను వెంటనే చెల్లించాలని బిజెపి నాయకులు పలువురు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం తాండూర్ సబ్ కలెక్టర్ ఉమాశంకర్ ప్రసాద్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి పటేల్ విజయ్ కుమార్ మాట్లాడుతూ...కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల ప్రభుత్వం అని రైతులని మోసం చేస్తుందని వ్యాఖ్యానించారు. రైతులు పండించిన సన్న రకం వడ్ల కు బోనస్ రూ. 500 ఇస్తామని ప్రకటించి ఇప్పటివరకు అందించలేదని అన్నారు. పేద రైతులు పండించిన సన్నారకం వడ్లకు వెంటనే బోనస్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా ఈ సంవత్సరంలో పండించిన వరి రైతులకు కూడా బోనస్ డబ్బులు ఇవ్వాలని.... లేదంటే ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు గోరేపల్లి సుదర్శన్, సాయి రెడ్డి, నాయకులు రామయ్య నాయక్ ,శివకుమార్, విజయ్ కుమార్ , తదితరులు పాల్గొన్నారు.

## యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహస్వామిని దర్శించిన -గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ డాక్టర్ అంజిరెడ్డి, గోదావరి



పఠాన్ చేరు, (లోకల్ గైడ్ ప్రతినిధి): యాదాద్రి గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ డాక్టర్ అంజిరెడ్డి కుటుంబ సమేతంగా యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారిని సోమవారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ అధికారులు, అర్చకులు పారంపర్య ఆలయ మర్యాదలతో ఘన స్వాగతం పలికారు. స్వామివారి గర్భగుడిలో ప్రత్యేక పూజ కార్యక్రమాలకు హాజరైన డాక్టర్ అంజిరెడ్డికి ఆలయ ప్రధాన అర్చకులు, ఉప ప్రధాన అర్చకులు స్వామివారి తీర్థప్రసాదాలు, పద్యాలు అందించడంతో పాటు ఆశీర్వచనాలు తెలియజేశారు. అనంతరం ఆలయ పరిసరాలను, యాదాద్రి పునర్నిర్మాణ పనులు, ఆర్కిటెక్చర్ వైభవాన్ని ఆయన కుటుంబ సభ్యులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా డాక్టర్ అంజిరెడ్డి మాట్లాడుతూ..తెలుగు ప్రజల ఆధ్యాత్మిక విశ్వాసానికి, భక్తి పరంపరకు నిలువెత్తు నిదర్శనం యాదాద్రి. ఇక్కడి దేవాలయ నిర్మాణం, కళా శిల్పాలు మన సంస్కృతి మహోన్నతత్వా న్ని ప్రపంచానికి పరిచయం చేస్తాయి. రాష్ట్ర ప్రజలు అందరూ ఆరోగ్యం, ఐశ్వర్యం, శాంతి సంపదలతో యోగక్షేమాలు పొందాలని స్వామివారిని కోరుకున్నాం అని పేర్కొన్నారు. ఈ ఆలయ దర్శనంలో ఎమ్మెల్సీ డాక్టర్ అంజిరెడ్డి కుటుంబ సభ్యులు, బీజేపీ సంగారెడ్డి జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి, ఆలయ ఈవో, దేవస్థాన సిబ్బంది, భక్తులు, తదితరులు పాల్గొన్నారు

## తెలంగాణ గ్రామీణ బ్యాంకు ఖాతాదారులు ఈ కేవైసీ తప్పనిసరిగా చేయించుకోవాలి

### వికారాబాద్ తెలంగాణ గ్రామీణ బ్యాంక్ మేనేజర్ విజయ్ సునీల్,



లోకల్ గైడ్, వికారాబాద్ జిల్లా: తెలంగాణ గ్రామీణ బ్యాంక్ కస్టమర్లను ఖాతాలను ఆక్టివేట్ చేయాలని, అంకులయిమేడ్ డిపాజిట్స్ క్లెయిమ్ చేసుకోవాలని, కేవైసీ వివరాలను న వీ క రి ం చ ు కో వా ల ని కోరుతోందితెలంగాణ గ్రామీణ బ్యాంక్ (టి.జి.బి), ప్రభుత్వ యాజమాన్యంలోని షెడ్యూల్డ్ బ్యాంక్, తన విలువైన కస్టమర్లను మరియు ప్రజలను కింది అంశాలపై దృష్టి సారించమని విజ్ఞప్తి చేస్తోంది అక్టివేట్ కాని ఖాతాలు (ఇనాపరేటివ్ అకౌంట్స్), క్లెయిమ్ చేయని డిపాజిట్లు (అంకులయిమేడ్ డిపాజిట్స్) మరియు రీఫ్రెష్ కేవైసీ (ఆర్ ఇ కేవైసీ ) చేసుకొమ్మని తెలియజేస్తున్నది.భారత రిజర్వ్ బ్యాంక్ ఆర్బిఐ మరియు భారత ప్రభుత్వ సూచనల ప్రకారం, టీ జి బి ఈ క్రింది అంశాలపై ప్రత్యేక కార్యక్రమాన్ని ప్రారంభించింది:అన్ని కస్టమర్లు తమ కేవైసీ యువర్ కస్టమర్ వివరాలు బ్యాంక్లో అప్డేట్ అయినట్లు నిర్ధారించుకోవాలి.దీనివల్ల ఖాతాలు సక్రియంగా ఉంటాయి. కస్టమర్లు సరైన గుర్తింపు పత్రం మరియు చిరునామా పత్రాలతో సమీప శాఖను సందర్శించి కేవైసీ అప్డేట్ చేయవచ్చు.అలాగే, కస్టమర్ సర్వీస్ పాయింట్లు ( సి ఎస్ పి పాయింట్స్) వద్ద కూడా కేవైసీ పత్రాలు సమర్పించవచ్చు.రెండు సంవత్సరాలు లేదా అంతకంటే ఎక్కువ కాలం కస్టమర్ లావాదేవీలు జరగని సేవింగ్స్ లేదా కరెంట్ ఖాతాలు ఉన్న కస్టమర్లు తమ శాఖలను సంప్రదించి, కేవైసీ పత్రాలు సమర్పించి ఖాతాలను తిరిగి సక్రియం చేసుకోవచ్చు.10 సంవత్సరాలకుపైగా క్లెయిమ్ చేయని నిక్షేపాలను బ్యాంక్, భారత రిజర్వ్ బ్యాంక్ నిర్వహించే డిపాజిటర్ ఎడ్యుకేషన్ అండ్ అవేర్నెస్ ( డి ఈ ఏ) ఫండ్కు బదిలీ చేసింది. డి ఈ ఏకస్టమర్లు లేదా మరణించిన డిపాజిటర్ల చట్టబద్ధ వారసులు అవసరమైన పత్రాలను సమర్పించి ఏ శాఖలోనైనా ఈ డిపాజిట్లను క్లెయిమ్ చేసుకోవచ్చు.ఇలాంటి క్లెయిమ్ చేయని డిపాజిట్ల వివరాలు బ్యాంక్ అధికారిక వెబ్సైట్లో అందుబాటులో ఉన్నాయి:“మా బ్యాంకు ఖాతాదారులు ముందుకు వచ్చి తమ కేవైసీ వివరాలను ( కేవైసీ డీటెయిల్స్) అప్డేట్ చేయించుకోవాలని, ఇనాపరేటివ్ ఖాతాలను తిరిగి యాక్టివేట్ చేసుకోవాలని, అలాగే తమకు లేదా కుటుంబ సభ్యులకు చెందిన అంకులయిమేడ్ డిపాజిట్స్ ఉన్నట్లయితే వాటిని క్లెయిమ్ చేసుకోవాలని మేము విజ్ఞప్తి చేస్తున్నాము.తెలంగాణ గ్రామీణ బ్యాంక్ తన వినియోగదారులకు పారదర్శకత, విశ్వసనీయత, మరియు సామర్థ్యంతో సేవలు అందించడానికి కట్టుబడి ఉంది. తెలిపారు,

## మద్యం సేవించి వాహనాలు నడపొద్దు - బంట్వారం ఎస్సై విమల హెచ్చరిక.



లోకల్ గైడ్/బంట్వారం: మద్యం సేవించి వాహనాలు నడపొద్దని బంట్వారం ఎస్సై విమల హెచ్చరించారు. మంగళవారం మద్యం సేవించి వాహనాలు నడిపిన పోలేపల్లి ఈసమోదిన్ కు వికారాబాద్ జిల్లా కోర్టు రెండు రోజుల జైలు శిక్షతో పాటు రూ.4 వేల, జరిమానా విధించింది.ఈ సందర్భంగా ఎస్సై విమల మాట్లాడుతూ... వాహనదారులు మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. అంతేకాకుండా రోడ్డు నియమాలు పాటిస్తూ డ్రైవింగ్ చేయాలని సూచించారు. ముఖ్యంగా ద్విచక్ర వాహనం పై వెళ్లే వాహన దారులు హెల్మెట్, ధరించాలని, కారులో వెళ్లే వారు తప్పకుండా సీట్ బెల్ట్, ధరించాలని ఆమె తెలిపారు.

## డిజిటల్ పేమెంట్లపై అవగాహన పెంచుకోవాలి....

## డీఐఈఓ ఆర్బీఐ ఈ-బాత్' లో 1930 పై విస్తృత ప్రచారం




హనుమకొండ జిల్లా ప్రతినిధి(లోకల్ గైడ్):రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో మంగళవారం ప్రభుత్వ జూనియర్ కళాశాల గీసుగొండ నందు ఈ-బాత్ (ఎలక్ట్రానిక్ బ్యాంకింగ్ అవేర్నెస్ అండ్ ట్రైనింగ్) కార్యక్రమం నిర్వహించారు. డిస్ట్రిక్ట్ మేనేజర్ రాజు పర్యవేక్షణలో "ఆన్ లైన్ పేమెంట్ పద్ధతులు, బ్యాంకింగ్ సెక్టర్ లో పలు నూతన అంశాలపై



విస్తృత అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మాధ్యమిక విద్యాధికారి డాక్టర్ శ్రీధర్ సుమన్ పాల్గొని విద్యార్థులకు పలు కీలక సూచనలు చేసారు. ఇంటర్నెట్ బ్యాంకింగ్, ఫోన్ బ్యాంకింగ్, యూపీఐ పేమెంట్ల పై విద్యార్థులు కూలంకశంగా నేర్చుకోవాలని అన్నారు. భవిష్యత్తులో పారదర్శక పాలనలో భాగంగా కరెన్సీ రహిత సమాజం రాబోతుందని అన్నారు. విద్యార్థులు వారి తల్లిదండ్రులు ఎట్టి పరిస్థితిలో కూడా యూసర్ ఐడీ, పాస్ వర్డ్, పిన్ నంబర్లను ఎవ్వరికి కూడా షేర్ చేయకూడదని సూచించారు. ఆర్బీఐ ప్రతినిధులు సత్యజిత్ ఘోష్, వెంకటరమణ మాట్లాడుతూ యూపీఐ పేమెంట్లలో క్యూ.ఆర్ కోడ్ (క్విక్ రెస్పాన్స్) చాలా ముఖ్యమైనదని, దీనిని అన్ని ఆన్ లైన్ మార్కెటింగ్ సంస్థలు (అమెజాన్, ఫ్లిప్ కార్ట్, బ్లింకిట్ తదితర) వాడుతున్నాయని అన్నారు. విద్యార్థులు తమ పేమెంట్లు, బ్యాంకు ఖాతా వివరాలను తరచూ చెక్ చేసుకోవడం ముఖ్యమని తెలుపుతూ, ఎటువంటి ఫిర్యాదులున్నా 1930 టోల్ ఫ్రీ నంబరుకు ఫోన్ చేసి తెలియజేయవచ్చని అన్నారు. ఈ రోజుల్లో పోలీసులని, బ్యాంకు అధికారులమని పరిచయం చేసుకుంటూ డిజిటల్ అరెస్ట్ కు గురి చేస్తున్నారని వారిపై సైబర్ క్రైమ్ పోలీసులకు వెంటనే ఫిర్యాదు చేయాలని వివరించారు.

## శ్రీ భద్రకాళి దేవస్థానం లో సామూహిక దీపోత్సవం



హనుమకొండ జిల్లా ప్రతినిధి(లోకల్ గైడ్):వరంగల్ మహానగరంలో చరిత్ర ప్రసిద్ధిగాంచిన



శ్రీ భద్రకాళి దేవస్థానంలో కార్తీక మాసోత్సవాలలో మంగళవారం కార్తీక దీపోత్సవం సందర్భంగా దేవాలయంలో భక్తులచే సామూహిక దీపోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ ధర్మకర్తలు తొనుపునూరి వీరన్న, గాదె శ్రవణ్ కుమార్ రెడ్డి, బింగి సతీష్, మోతుకూరి మయూరి రామేశ్వరరావు, అధిక సంఖ్య లో భక్తులు పాల్గొన్నారు.

## అట్టహాసంగా పంచకూట శివాలయంలో బ్రహ్మోత్సవాలు ప్రారంభం..

ఆలయ కమిటీ చైర్మన్ వంగాల బుచ్చిరెడ్డి వెల్లడి.



హనుమకొండ జిల్లా ప్రతినిధి(లోకల్ గైడ్):హనుమకొండ జిల్లా ఆత్మకూరు మండలంలోని ప్రాచీన పంచకూట శివాలయంలో పునః నిర్మాణం తర్వాత ప్రథమ వార్షిక బ్రహ్మోత్సవాలను అట్టహాసంగా నిర్వహించినట్లు ఆలయ కమిటీ చైర్మన్ వంగాల బుచ్చిరెడ్డి మీడియాకు తెలిపారు.అనంతరంఆలయ కమిటీ చైర్మన్ వంగాల బుచ్చిరెడ్డి మీడియాతో మాట్లాడుతూకార్తీకమాస మహోత్సవాన్ని పురస్కరించుకొని పంచకూట శివాలయంలో మంగళవారం బ్రహ్మోత్సవాలు వేద పండితుల సమక్షంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు.మొదటగా ఉదయం వినాయక పంచామృతాలతో అభిషేకాలు నిర్వహించి గోపూజ,ఏకాదశి రుద్రాభిషేకం,మహా మృత్యుంజయ హోమం,అనంతరం మధ్యాహ్నం భక్తులకు మహా అన్నదాన వితరణ కార్యక్రమం నిర్వహించారు. సాయంకాలం శివపార్వతుల కళ్యాణం అట్టహాసంగా నిర్వహించినట్లు చైర్మన్ వంగాల బుచ్చిరెడ్డి తెలిపారు.శివపార్వతుల కల్యాణ మహోత్సవాన్ని గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో శివాలయ పునర్నిర్మాణం కమిటీ చైర్మన్ వంగాల బుచ్చిరెడ్డి,ప్రధాన కార్యదర్శి రేవూరి తిరుపతిరెడ్డి,గౌరవ అధ్యక్షులు తోట రఘు, వెంకటేశ్వరరావు, ఉపాధ్యక్షులు సాగర్, దేవేందర్ రెడ్డి, సంపత్,కిషోర్ కుమార్,భగవాన్ రెడ్డి, రవీందర్ రెడ్డి,ఎర్ర తిరుపతిరెడ్డి,కార్యదర్శులు కుమారస్వామి, సత్యనారాయణ,మందల తిరుపతిరెడ్డి,వెంకటేశ్వర్లు,శ్రీనివాస్,సుదర్శన్,ప్రభాకర్, సహాయ కార్యదర్శులు జయపాల్ రెడ్డి,శివప్రసాద్, రాజేష్,రమేష్, సలహాదారులు రాఘవేందర్,సాంబ రెడ్డి, ఆదిరెడ్డి,రాజు,సుధాకర్ రెడ్డి, రాజు,మహిళా కమిటీ సభ్యులు మంజుల,రాణిశ్రీ,స్రవంతి,రూపదేవి, భారతి,అన్నపూర్ణ, ఊర్మిళాదేవి,ప్రధాన అర్చకులు శివ కిరణ్ శర్మ, అర్చకులు రవీందర్ శర్మ, శ్రావణ్ శర్మ,గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## చైన్ స్నాచర్ అరెస్ట్

## సొత్తు స్వాధీనం చేసుకున్న జీఆర్పీ పోలీసులు



కాజిపేట, ప్రతినిధి(లోకల్ గైడ్):గత నెల 18 వ తేదిన డోర్నకల్ కు చెందిన కోయిల విజయ కాజీపేట రైల్వే పోలీస్ స్టేషన్ లో తన బంగారు పుస్తెలతాడు లాక్కెళ్లారని ఫిర్యాదు చేశారు. తాను సింగరేణి ప్యాసింజర్ లో డోర్నకల్ నుండి కాజీపేట టౌన్ రైల్వే స్టేషన్ కు రాగానే ఇద్దరు గుర్తు తెలియని వ్యక్తులు తన మెడలో ఉన్న రెండు వరసల బంగారు పుస్తెల తాడు అందాజా 25 గ్రాములు లాక్కెల్లారని ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసిన కాజిపేట జీఆర్పీ పోలీసులు దర్యాప్తు లో భాగంగా సీసీ కెమెరాలు, టవర్ డేటా ఆధారంగా నేరస్తుడు కెసముద్రం మండలం కోమటిపల్లి గ్రామానికి చెందిన నామాల నవీన్(27) గా గుర్తించారు. మంగళవారం అతడు కాజీపేట రైల్వే స్టేషన్లో ఉన్నాడన్న పక్కా సమాచారంతో కాజీపేట జీఆర్పీ, ఆర్పీఎఫ్ సిబ్బంది నవీన్ ను అరెస్ట్ చేసి, విచారించగా అతను చేసిన నేరాన్ని అంగీకరించాడని కాజిపేట జీఆర్పీ సిఐ నరేష్ తెలిపారు. నవీన్ నుండి బంగారు పుస్తెలతాడు అందాజా 22 గ్రాములు (రూపాయలు 2,50,000 లక్షల విలువ), వివో స్మార్ట్ ఫోన్ ని స్వాధీనం చేసుకొని రిమాండ్కు తరలించామని పేర్కొన్నారు.ఈ కేసును చేదించిన కాజిపేట్ ఆర్పి ఎస్ఐ ఎం. అభినవ్, సిబ్బంది వి. వెంకటయ్య, రాజు, క్రాంతి, హరి, రాజ్ కుమార్, కోటేష్, స్రవంతి ఆర్పీఎఫ్ హెడ్ కానిస్టేబుల్ రమేష్ లను కాజిపేట్ జీఆర్పీ ఇన్స్పెక్టర్ నరేష్, ఆర్పీఎఫ్ ఇన్స్పెక్టర్ చటర్జీ, డిఎస్పీ కృపాకర్, ఎస్పీ చందన దీప్తి అభినందించారు

# ముఖ్యమంత్రిగా రాలేదు

# సినీ కార్మికుల కుటుంబ సభ్యునిగా వచ్చానులి సీఎం రేవంత్

**ఫిల్మ్ ఇండస్ట్రీకి ప్రత్యేకమైన చాప్టర్ మాట ఇవ్వనంతవరకే మాట ఇస్తే అమలు చేస్తా మీ పిల్లల చదువుకు పూర్తిగా నేనే బాధ్యత వహిసా సినిమా లాభాలలో కార్మికులకు 20 శాతం ఇవ్వాలి గవర్నమెంట్ నుంచి మీకు ఏ విధమైన సహాయ సహకారాలు కావాలో అన్ని కులం కుశంగా చర్చించి మీకు అండగా నిలబడతాకృష్ణానగర్ సినీ కార్మికులను అక్కున చేర్చుకుందిసినీ కార్మికులకు ముఖ్యమంత్రి రేవంత్ వరాల జల్లు**



హైదరాబాద్ అక్టోబర్ 28 : ( లోకల్ గైడ్ ప్రతినిధి ) సినీ కార్మికుల 24 క్రాఫ్ట్ వారు నిర్వహించినటువంటి అభినందన సభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూఒకనాడు తెలుగు సినీ పరిశ్రమని హైదరాబాదుకు తరలించాలనితెలుగు పరిశ్రమకి 400 సంవత్సరాలు చరిత్ర కలిగిన ఈ హైదరాబాద్ నగరానికి తరలించాలని, మిమ్మల్ని అందరిని అక్కున చేర్చుకోవాలని ఆనాటి ముఖ్యమంత్రి మర్రి జనార్దన్ రెడ్డి తీవ్రమైన కృషిచేసి, ఆనాటి సినిమా దిగజాలైన నందమూరి తారక రామారావు , అక్కినేని నాగేశ్వరరావు నటశేఖర కృష్ణ ని, ద సికింద్రాబాద్ని దాసరి నారాయణరావు ని, కార్మికులకు కన్న తండ్రిగా ఆనాటి కార్మికుల సమస్యలను తీర్చే దాసరి నారాయణరావు ని సంప్రదించి ఆనాడు హైదరాబాద్ నగరానికి తరలి రావడానికి ప్రయత్నించారు.డాక్టర్ ప్రభాకర్ కార్మికుల యొక్క



బంధువు చిత్రపురి కాలనీ కోసం పది ఎకరాల తన సొంత స్థలాన్ని కేటాయించారు, అదేవిధంగా అంజయ్య కోట్ల విజయభాస్కర్ రెడ్డి 65 ఎకరాల భూమిని సినీ కార్మికుల కోసం ఇవ్వడం జరిగింది. కార్మికులని వారి యొక్క ప్రతిభాని గుర్తించాలని 1960లో నంది అవార్డులను ప్రవేశ పెట్టడం జరిగింది.ఈ సందర్భంలో రేవంత్ రెడ్డి సినీ కార్మికులకు వారి యొక్క సమస్యల పరిష్కారానికై వారి యొక్క అభివృద్ధికై అన్ని శాఖలు మాదిరిగా ఫిల్మ్ ఇండస్ట్రీకి కూడా ప్రత్యేకమైన చాప్టర్ పెడతామన్నారు, ఈనాడు మనం నిర్మించుకుపోయే శంషాబాద్ విమానాశ్రయానికి కూత వేటు దూరంలో 30 వేల ఎకరాలలో భారత్ ఫీచర్ సిటీ నిర్మించుకోబోతున్నాం. అక్కడ మీకు అవసరమైన,మీ అవసరాలకు తగ్గట్టు మీరు ఉండే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. సినిమా కార్మికులు ప్రత్యేకమైన ఆరోగ్యకరమైన శ్రద్ధ తీసుకోవాలని ఒకవేళ వారు అనుకోకుండా ప్రథమ ప్రమాదవశాత్తు మరణిస్తే వారి కుటుంబాలను ఆదుకోవాలని, ఇది కాకుండా ఈ వేదిక నుండి ఇప్పుడే అధికారులకు ఆదేశాలు జారీ చేస్తున్న ఈ కృష్ణ నగర్ లో మూడు,నాలుగు ఎకరాల ప్రభుత్వ భూమిని గుర్తించాలనిసినీ కార్మికుల కోసం ప్రత్యేకమైన విద్యను అందిస్తానని అది కార్పొరేట్ స్థాయిలో ఉంటుందని ప్రతి ఒక్క సినీ కార్మికుల పిల్లలు నర్సరీ నుండి 12వ తరగతి వరకు చదివిస్తామని,వారికి ఉదయం టిఫిన్, మధ్యాహ్నం మంచి భోజనం ప్రతిరోజు అందిస్తానని వారి యొక్క బాగోగులు చూస్తామనీ, మీ యొక్క ఆరోగ్య సమస్యలకు చికిత్స ఉచితంగా చేస్తామన్నారు.ఇదేవిధంగా నిర్మాతలు టికెట్ల రేట్లును అదనంగా పెంచాలని ఇస్తున్నారు అలాంటివారికి సినిమాలో వచ్చే లాభాలలో 20 శాతం కార్మికులకు ఇవ్వాలని జీవో ఇవ్వడం జరుగుతుందన్నారు. ఇదేవిధంగా కార్మికుల కోసం ఇందుకు సంబంధించినటువంటి ఏ విధమైన అవకాశాలు ఉన్నాయో అన్ని కులంకుషంగా పరిశీలించి గవర్నమెంట్ నుంచి తగిన సహాయం అందిస్తామని చెప్పారు. అదేవిధంగా మీ అసోసియేషన్ కి భవన నిర్మాణం చేస్తామని అన్నారు, డాన్సర్స్ కి ఫైటర్స్ కి ప్రాక్టీస్ కోసం భారత్ ఫీచర్ సిటీలో ప్రత్యేకమైన స్థలం కేటాయిస్తామన్నారు.ఈనాడు ముఖ్యమంత్రిగా కాదు మీ కుటుంబ సభ్యుడిగా ఇక్కడికి వచ్చాను మీ యొక్క సమస్యలు తెలుసుకొని వారి పరిష్కారానికై గవర్నమెంట్ నుంచి వీలైనంత మేర చేస్తామని టాలీవుడ్ ని ప్రపంచ స్థాయిలో తీర్చిదిద్దుతామని హాలీవుడ్ లో వాళ్లు కూడా ఈ రామోజీటీలకు వచ్చి వాడుకునేలా ఉంచుతామని మీకు ప్రభుత్వం ప్రతి విషయంలో అండగా ఉంటుందని ప్రభుత్వం తరఫున నేను హామీ ఇస్తున్నాను అని అన్నారు ఈ కార్యక్రమంలో బిల్డింగ్ ఇండస్ట్రీ ఫీలింగ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ దిల్ రాజు, చిత్రపురి కాలనీ అనిల్, నిర్మాతలు, 24 క్రాప్ లకు సంబంధించిన సభ్యులు, కార్మికులు తదితరులు పాల్గొన్నారు

## దద్దరిల్లిన కొదమ సింహాం పొంగులేటి జన్మదిన వేడుకలు

**ఉమ్మడి ఖమ్మం జిల్లాను కాంగ్రెస్ కు కంచు కోటగా చక్రం తిప్పిన ఏకైక వీరుడు పొంగులేటి ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలి.ఎమ్మెల్యే రాందాస్ నాయక్**





జూలూరుపాడు : లోకల్ గైడ్ : జూలూరుపాడు మండలం కేంద్రం లో ఉన్న కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద అక్టోబర్ 28 మంగళవారం జరిగిన రెవెన్యూ గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి జన్మదిన వేడుకలు ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన జూలూరుపాడు మండలం కాంగ్రెస్ పార్టీ మండల కమిటీ. ముఖ్యఅతిథిగా వైరా శాసనసభ సభ్యులు మాలోతు రామదాసు నాయక్ పాల్గొన్నారు. కార్యక్రమం లో పాల్గొన్న పెద్దలు కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలుపుతూ కార్యక్రమంలో వైరా శాసనసభ్యులు మాలోతు రామదాసు నాయక్ మాట్లాడుతు 2014లో రాజకీయ రంగంలోకి ప్రవేశించి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నుంచి పోటీ చేసిన తెలంగాణ స్వార్థ రాజకీయం ఉన్న మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ కి ఒక సామాన్య కార్యకర్త ల పని చేసి తెలంగాణ రాష్ట్రంలో శ్రీనివాస రెడ్డి రాజకీయ రోల్ మోడల్ గా ఎదిగి నాటి టిఆర్ఎస్ పార్టీ ని ఎదిరించి ఒక శక్తిగా మారాడు ఆయన ఎదుగుదలను చూసిన మన కాంగ్రెస్ పార్టీ ఆనాటి తెలంగాణ పిసిసి అధ్యక్షులు ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి అధినేత రాహుల్ గాంధీ పార్టీ తెలంగాణ దక్షిణాది జిల్లాలకు బి ఆర్ ఎస్ పార్టీకి ధీటుగా నిలబడే వ్యక్తి పొంగులేటి శ్రీనన్న అన్న ఒకే ఒక నమ్మకంతో కాంగ్రెస్ పార్టీకి శ్రీనివాసరెడ్డి ఎంతో అవసరం ఉంది అని ఇచ్చిన మాటకే కట్టుబడి ఉన్న త్యాగశీలి ఆత్మ అభిమానం నమ్మకం ఉన్న శ్రీనన్న చూస్తే ఎంతటి శత్రువైన మిత్రుడుగా మారాల్సిందే అదే శక్తి అదే ఆత్మ విమానం కాంగ్రెస్ పార్టీ వైపు చూపి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నమ్మకాన్ని పొందిన నాయకుడుగా కాంగ్రెస్ పార్టీ అండదండలతో తెలంగాణ ప్రజలకు మహా నేతగా ఎదిగారు అని ఎమ్మెల్యే మాలోతు రామ దాస్ ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి ఖమ్మం జిల్లా సీనియర్ నాయకులు వెంకటరెడ్డి జూలూరుపాడు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మంగీ లాల్ ఓ బి సి జిల్లా అధ్యక్షులు అల్లాడి నరసింహారావు మండల కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు ప్రియాంక నాయక్ అన్ని గ్రామాల అధ్యక్షులు సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు. అంతటితో ఆగని సంబరాలు మండల పరిధిలో ఉన్న అన్ని గ్రామాలలో టపాసులు బాంబులతో ఊరు వాడ సంబరాల తో ప్రజలు జన్మదిన వేడుకలు జరుపుకున్నారు.

## కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ కు మద్దతుగా ప్రచారాన్ని వేగవంతం చేసేలా, ఎమ్మెల్యే నాగరాజు కార్యాచరణ..

ప్రతి 100 ఓట్లకు ఒక ఇంచార్జి ను ఏర్పాటు చేసుకొని పోలింగ్ రోజు ప్రతి ఓటరు పోలింగ్ కేంద్రానికి చేరుకొని ఓటు వేసేలా ప్రణాళిక సిద్ధం.

పోలింగ్ శాతాన్ని పెంచేలా ప్రజల్లో అవగాహన డివిజన్ లో భారీ మెజారిటీ వచ్చేలా, ప్రజల్లోకి వెళ్లి విస్తృత ప్రచారం నిర్వహించాలి...



హనుమకొండ జిల్లా ప్రతినిధి(లోకల్ గైడ్):జవహర్ నగర్ 212 లో బూత్ స్థాయి నాయకులు కార్యకర్తలతో సమావేశం నిర్వహించిన ఎమ్మెల్యే నాగరాజు,జూబ్లీహిల్స్ నియోజకవర్గం లోని వెంగళరావు



నగర్ డివిజన్ పరిధిలోని జవహర్ నగర్ 212 బూత్ స్థాయి సంబంధించి కాంగ్రెస్ పార్టీ నేతల కీలక సమావేశం నిర్వహించి అభ్యర్థి నవీన్ యాదవ్ ని భారీ మెజారిటీ గెలిపించే విధంగా నాయకులకు కార్యకర్తలకు సూచనలు సలహాలు చేసిన గౌరవ వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు..ఈ సమావేశంలో పాల్గొన బూత్ ఇంచార్జిలు ముఖ్య నాయకులు ఉప ఎన్నికల్లో జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ కు మద్దతుగా ప్రచారాన్ని మరింత వేగవంతం చేసేలా కార్యాచరణ, ముఖ్యమంత్రి రేవంత్ రోడ్ షో తో జోష్ నింపేలా కార్యాచరణ ప్రచారం ప్రతి కాలని లో డోర్ టూ డోర్ ప్రచారం చేస్తూ ప్రజా పాలన ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు వివరించాలని,లోకల్ క్యాడర్ లో జూబ్లీహిల్స్ లో కాంగ్రెస్ గెలుస్తుంది అని ఉత్సాహం నింపాలి. ప్రతి 100 ఓట్లకు ఒక ఇంచార్జి ను ఏర్పాటు చేసుకొని పోలింగ్ రోజు ప్రతి ఓటరు పోలింగ్ కేంద్రానికి చేరుకొని ఓటు వేసేలా కార్యాచరణ పోలింగ్ శాతాన్ని పెంచేలా ప్రజల్లో అవగాహన డివిజన్ లో భారీ మెజారిటీ వచ్చేలా కార్యాచరణ రూపొందించాలని కోరారు...ఈ సమావేశంలో డివిజన్ ఇన్చార్జిలు, బూత్ స్థాయి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు....

## నవంబర్ 8,9 తేదీలలో కవిత జాగృతి జనం బాట




హన్మకొండ జిల్లా లోకల్ గైడ్ ప్రతినిధి, అక్టోబర్ 28:తెలంగాణ జాగృతి జిల్లా అధ్యక్షులు శ్రీశైలం అధ్యక్షతన హన్మకొండ ప్రెస్ క్లబ్ లో మంగళవారం జరిగిన విలేఖరుల సమావేశంలో జాగృతి రాష్ట్ర మహిళ అధ్యక్షురాలు మారేపల్లి మాధవి మాట్లాడుతూ చారిత్రక నేపథ్యము గలిగిన వరంగల్ ఉమ్మడి జిల్లాలో నవంబర్ 8 ,9 తేదీలలో జాగృతి జనం బాట కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్టు తెలిపారు. పవిత్ర పుణ్యస్థలాలు ఖిలా వరంగల్, వేయి స్తంభాల గుడి, భద్రకాళి దేవాలయం ను జాగృతి చీఫ్ కల్వకుంట్ల కవిత సందర్శిస్తారని తెలిపారు. ఆదివాసి జాగృతి రాష్ట్ర అధ్యక్షులు లోకిని రాజు మాట్లాడుతూ జాగృతి జనం బాట కార్యక్రమంలో భాగంగా వరంగల్ జిల్లాలోని మేధావులు , ప్రొఫెసర్లు, న్యాయవాదులను , డాక్టర్లు, ఇంజనీర్లు, జర్నలిస్టులు, కుల, ప్రజా సంఘాల నేతలు జాగృతి జన బాట కార్యక్రమంలో మమేకం కావాలని కోరారు. సాధించుకున్న తెలంగాణ రాష్ట్రం ఏ దిశగా సాగాలని మేధావులు కోరుకుంటున్నారు అనే అంశాల తో పాటు సామాజిక తెలంగాణ సాధన దిశగా కవితతో చర్చ ఉండబోతుందని పేర్కొన్నారు.జాగృతి రాష్ట్ర అధికార ప్రతినిధి శ్రీకాంత్ గౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం



ఎన్నికల ముందు ఇచ్చిన హామీల్లో ఏ ఒక్కటి కూడా నెరవేర్చలేదని దుయ్యబట్టారు.బీసీలకు 42% రిజర్వేషన్ లను అమలు చేయటంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని ఆరోపించారు. హనుమకొండ వరంగల్ జిల్లాలో నవంబర్ 8,9 తేదీలలో జరిగే జాగృతి జనం బాటలో సబ్బండ వర్గాలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.అనంతరం జాగృతి జనం బాట వాల్ పోస్టర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో వరంగల్ మహిళా అధ్యక్షురాలు నూకల రాణి, కూతాడి కుమారస్వామి, ఓని సదానంద, కేమసారం రమేష్, శ్రుతిజ్, మల్లేష్, సంతోష్, భరత్, కిషోర్, మంజుల, స్వాతి, సన్నీ తదితరులు పాల్గొన్నారు

# సీఎం రేవంత్ కీలక నిర్ణయం.. డివిజన్ల వారీగా మంత్రులు రంగంలోకి



**హైదరాబాద్, :** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో విజయం సాధించేందుకు కాంగ్రెస్ పార్టీ వ్యూహాత్మకంగా ముందుకెళ్తోంది. ప్రతి డివిజన్ వారీగా మంత్రులకు ప్రత్యేక బాధ్యతలు అప్పగిస్తూ సీఎం రేవంత్‌రెడ్డి కీలక నిర్ణయం తీసుకున్నారు. ఉప ఎన్నికలో ప్రతి ఓటు కీలకమని భావించిన సీఎం, బలమైన మంత్రులను రంగంలోకి దింపారు. ఈ క్రమంలో రహమత్‌నగర్ డివిజన్‌కు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, పొంగులేటి శ్రీనివాసరెడ్డిలను నియమించారు. బోరబండ డివిజన్ బాధ్యతలు సీతక్క, మల్లు రవికి అప్పగించారు. వెంగళ్ రావునగర్ డివిజన్‌లో తుమ్మల నాగేశ్వరరావు, వాకిటి శ్రీహరి సమన్వయం చేస్తారు. సోమాజిగూడ డివిజన్ పర్యవేక్షణ బాధ్యతలు శ్రీధర్‌బాబు, అడ్లూరి లక్ష్మణ్ వహించనున్నారు. షేక్‌పేట డివిజన్ బాధ్యతలు కొండా సురేఖ, వివేక్ తీసుకుంటారు. ఎర్రగడ్డ డివిజన్‌ను దామోదర రాజనర్సింహ, జూపల్లి కృష్ణారావు చూసుకుంటారు. అలాగే యూసుఫ్‌గూడ డివిజన్ పర్యవేక్షణ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, పొన్నంలకు అప్పగించారు. ఉప ఎన్నికలో సమన్వయం, ప్రచార వ్యూహం, స్థానిక సమస్యల పరిష్కారం వంటి అంశాలను ప్రతి మంత్రి స్థాయిలో పర్యవేక్షించేందుకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో గెలుపు కాంగ్రెస్ ప్రతిష్టాత్మకంగా తీసుకుంటోందని పార్టీ వర్గాలు చెబుతున్నాయి.

# కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు గుడ్ న్యూస్.. 8వ వేతన సంఘానికి కేబినెట్ ఆమోదం



**న్యూఢిల్లీ,:** కేంద్ర ప్రభుత్వం ఉద్యోగులకు గుడ్ న్యూస్ చెప్పింది. తాజాగా కేంద్ర కేబినెట్ 8వ వేతన సంఘానికి ఆమోదం తెలిపింది. 8వ వేతన సంఘం అమలు కోసం ఇప్పటికే కేబినెట్ ఛైర్‌పర్సన్‌ను ఎంపిక చేసింది. దీనికి ఛైర్‌పర్సన్‌గా సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి రంజనా ప్రకాష్ దేశాయ్ నియమితులయ్యారు. అలాగే 8వ కేంద్ర వేతన సంఘం అన్ని నిబంధనలను మంత్రివర్గం ఆమోదించింది. ఈ వేతన సంఘం 18 నెలల్లోపు తన సిఫార్సులను కేబినెట్ ముందు పెట్టనుంది. దీని ఆధారంగా 8వ వేతన సంఘం అమలు చేస్తారు.

## జనవరి 1, 2026 నుంచి అమలు

8వ వేతన సంఘానికి సంబంధించి కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ మాట్లాడుతూ.. ఈ సిఫార్సులు జనవరి 1, 2026 నుంచి అమలు చేసే దిశగా ప్రయత్నాలు జరుగుతున్నాయి. దీనివల్ల 5 మిలియన్ల కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు, 6.9 మిలియన్ల పెన్షనర్లకు ప్రయోజనం చేకూరుతుందని చెప్పారు. 8వ కేంద్ర వేతన సంఘం తాత్కాలిక సంస్థగా ఉంటుంది. ఇందులో ఛైర్‌పర్సన్, పార్ట్‌టైమ్ సభ్యుడు, సభ్య-కార్యదర్శి ఉంటారు. కమిషన్ ఏర్పడిన తేదీ నుంచి 18 నెలల్లోపు తన నివేదిక, సిఫార్సులను కేబినెట్‌కు సమర్పిస్తుంది. ఈ సిఫార్సుల ఆధారంగా 8వ వేతన సంఘం దేశవ్యాప్తంగా అమలు చేస్తారు.

## వేతన సంఘం ఏం చేస్తుందంటే..

8వ కేంద్ర వేతన సంఘం తన నివేదికను సమర్పించేటప్పుడు అన్ని విషయాలపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటుంది. దేశ ఆర్థిక పరిస్థితి ఎలా ఉంటుంది, అభివృద్ధి వ్యయం, సంక్షేమ చర్యలకు తగిన వనరులు అందుబాటులో ఉన్నాయా, నాన్-కంట్రిబ్యూటరీ పెన్షన్ పథకాలకు నిధులు ఎన్ని ఖర్చు అవుతున్నాయి, కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థలు, ప్రైవేట్ ఉద్యోగులకు లభించే జీత భత్యాలు, ప్రయోజనాలు పని పరిస్థితులు వంటి అంశాలపై దృష్టి పెడుతుంది. ప్రస్తుతం దేశంలో 7వ వేతన సంఘం అమలులో ఉంది. దీని ఆధారంగా సంవత్సరానికి రెండుసార్లు కరువు భత్యం చెల్లిస్తున్నారు. కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు కరువు భత్యం ప్రస్తుతం 58 శాతంగా అమలులో ఉంది. సాధారణంగా వేతన కమిషన్ల సిఫార్సులు ప్రతి 10 ఏళ్లకు ఒకసారి అమలు చేస్తారు. అందువల్ల 8వ వేతన కమిషన్‌ను జనవరి 2026 నాటికి అమలు చేయవచ్చని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. జనవరి నాటికి సిఫార్సులు అమలు అవుతాయని కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ ఆశాభావం వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల జీతాలు, ఇతర ప్రయోజనాలలో అవసరమైన మార్పులను సమీక్షించి సిఫార్సు చేయడానికి ప్రభుత్వం 2025 జనవరిలో 8వ కేంద్ర వేతన కమిషన్ ఏర్పాటును ప్రకటించింది.

# మావోయిస్టులకు మరో దెబ్బ.. డీజీపీ ముందు లొంగిపోనున్న కీలక నేతలు



**న్యూఢిల్లీ,:** మావోయిస్టు ఉద్యమానికి మరోసారి తీవ్ర దెబ్బ తగలనుంది. కొద్దిసేపట్లో రాష్ట్ర డీజీపీ శివధర్ రెడ్డి ముందు ఇద్దరు ప్రముఖ మావోయిస్టు నాయకులు లొంగిపోనున్నట్లు సమాచారం. మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటీ సభ్యుడు పుల్లూరి ప్రసాద్ రావు అలియాస్ చంద్రన్న, మరో కీలక నాయకుడు బండి ప్రకాశ్ అధికారుల ముందుకు రానున్నారు. చంద్రన్న మావోయిస్టు పార్టీకి ఐడియాలజీని నిర్మించిన ప్రధాన వ్యూహకర్తగా, అనేక దశాబ్దాలుగా మావోయిస్టు ఉద్యమానికి కీలకమైన మార్గదర్శకుడిగా ఉన్నారు. ఆయన లొంగుబాటు మావోయిస్టు పార్టీకి కోలుకోలేని దెబ్బగా భావిస్తున్నారు. తెలంగాణ పోలీసుల నిరంతర చర్యలు, అభివృద్ధి కార్యక్రమాల ప్రభావంతో మావోయిస్టు ప్రభావం రాష్ట్రంలో గణనీయంగా తగ్గిపోగా, ఇప్పుడు ప్రముఖ నేతల లొంగుబాటు ఆ ప్రక్రియను మరింత వేగవంతం చేయనుందని అధికార వర్గాలు చెబుతున్నాయి.

# ముగ్గురు కొత్త జడ్జీల ప్రమాణ స్వీకారం



న్యూఢిల్లీ : ఢిల్లీ హైకోర్టులో మంగళవారం ముగ్గురు కొత్త జడ్జీలు జస్టిస్ దినేష్ మెహతా, జస్టిస్ అవనీష్ జింగాన్ మరియు జస్టిస్ చంద్రశేఖరన్ సుధలు ప్రమాణస్వీకారం చేశారు. ఢిల్లీ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి దేవేంద్ర కుమార్ ఉపాధ్యాయ వారితో ప్రమాణం చేయించారు. జస్టిస్ మెహతా, జస్టిస్ జింగాన్‌లు రాజస్థాన్ హైకోర్టు నుండి ఢిల్లీకి బదిలీ కాగా, జస్టిస్ సుధ కేరళ హైకోర్టు నుండి బదిలీ అయ్యారు. అంతకు ముందు, ఆరుగురు జడ్జీలు జస్టిస్ వి.కామేశ్వరరావు, జస్టిస్ నితిన్ వాసుదేవ్ సాంబ్రే, జస్టిస్ వివేక్ చౌదరి, జస్టిస్ ఓం ప్రకాష్ శుక్లా, జస్టిస్ అనిల్ క్షేత్రర్పాల్ మరియు జస్టిస్ అరుణ్‌కుమార్ మోంగాలు ఇతర రాష్ట్రాల హైకోర్టుల నుండి ఢిల్లీకి బదిలీ అయిన సంగతి తెలిసిందే.

# డిజైన్ లోపంతోనే మరణ మృదంగం

- స్లీపర్ బస్సు ప్రమాదాల్లో పెరుగుతున్న మృతుల సంఖ్య
- ఏఐఎస్ ప్రమాణాలు బేఖాతరు
- ఇష్టానుసారంగా బస్సుల బాడీ బిల్డింగ్
- కర్నూలు స్లీపర్ బస్సు ప్రమాదంతో మరోసారి బట్టబయలు
- చైనా, జర్మనీ తదితర దేశాల్లో స్లీపర్ బస్సులపై నిషేధం



అమరావతి : స్లీపర్ బస్సుల డిజైన్ లోపమే ప్రయాణికుల పాలిట మరణమృదంగం మోగిస్తోంది. దూర ప్రాంత ప్రయాణాలకు, ప్రధానంగా రాత్రి వేళల్లో ప్రయాణానికి స్లీపర్ బస్సుల డిజైన్ ఎంతమాత్రం అనుకూలం కాదని నిపుణులు స్పష్టం చేస్తున్నారు. బస్ ఆపరేటర్లు లాభాపేక్షతో ఏఐఎస్ ప్రమాణాలను బేఖాతరు చేస్తుండటం సామాన్య ప్రయాణికుల పాలిట యమపాశంగా మారుతోంది. కర్నూలు జిల్లాలో 19మంది సజీవ దహనమైన కావేరీ ట్రావెల్స్ బస్సు ప్రమాదం మరోసారి స్లీపర్ బస్సుల్లో భద్రతా లోపాలను వెలుగులోకి తెచ్చింది. కాగా చైనా, జర్మనీతోపాటు పలు యూరోపియన్ దేశాలు స్లీపర్ బస్సులను నిషేధించిన విషయాన్ని నిపుణులు ప్రధానంగా ప్రస్తావిస్తున్నారు.

## ట్యాంకు, బ్యాటరీ పక్క పక్కనే..

ఫ్యూయల్ ట్యాంకు, బ్యాటరీ కాంపోనెంట్ పక్కపక్కనే ఉండటం స్లీపర్ బస్సుల డిజైన్‌లో ప్రధానలోపం. దాంతో ఏదైనా ప్రమాదం సంభవిస్తే తక్షణం మంటలు చెలరేగి బస్సు కేవలం కొన్ని నిముషాల్లోనే దగ్ధమైపోతోంది. 2023లో తెలంగాణలోని మహబూబ్‌నగర్ జిల్లా పాలెంలో బస్సుప్రమాదం తీవ్రత పెరగడానికి అదే కారణమని దర్యాప్తులో వెల్లడైంది. కర్నూలు జిల్లాలో శుక్రవారం తెల్లవారు జామున సంభవించిన ప్రమాద తీవ్రతకు కూడా అదే కారణమై ఉంటుందని పోలీసువర్గాలు చెబుతున్నాయి.

## సీజీ లోపం.. బోల్తా కొడుతున్న బస్సులు

స్లీపర్ బస్సుల్లో సెంటర్ ఆఫ్ గ్రావిటీ(సీజీ) సక్రమంగా లేదని నిపుణులు స్పష్టం చేస్తున్నారు. బరువైన ఇంజిన్, చాసిస్ అట్టడుగున ఉండటంతో సీజీ తక్కువగా ఉంటోంది. అప్పర్ బెర్త్‌లపైకి ప్రయాణికులు చేరుకోగానే సీజీ పెరిగి బస్సు స్థిరత్వం తగ్గుతుంది. ఇక నిర్దేశిత ప్రమాణాల కంటే స్లీపర్ బస్సులు ఎత్తు ఎక్కువగా ఉంటున్నాయి. దాంతో కూడా సీజీ తగ్గుతోంది. బస్సు ఇరుకైన మలుపుల్లో తిరుగుతున్నప్పుడు, రోడ్డుపై ఏదైనా హఠాత్తుగా అడ్డం వస్తే బ్రేక్ వేయగానే బస్సు వెంటనే అదుపు తప్పి బోల్తా పడుతోంది.

## తప్పించుకునేందుకు ఐదు నిమిషాలే సమయం..

స్లీపర్ బస్సుల్లో అగ్ని ప్రమాదం సంభవిస్తే తప్పించుకునేందుకు గరిష్టంగా ఐదారు నిమిషాలే సమయం ఉంటుంది. ఆ అయిదు నిమిషాల్లో బస్సులో ఉండే 35 నుంచి 50 మంది ప్రయాణికులు తప్పించుకోవడం దాదాపు అసాధ్యం. బస్సుకు అగ్ని ప్రమాదం సంభవిస్తే వెంటనే తలుపులు లాక్ అయిపోతాయి. ప్రయాణికులు అందరూ వెనుక వైపు నుంచే బయటకు రావాల్సి ఉంటుంది. అయిదు నిముషాల్లో ప్రయాణికులు అందరూ బయటపడటం కష్టసాధ్యం.

## ఇరుకైన మార్గం

స్లీపర్ బస్సుల్లో ప్రయాణికులు అటూ ఇటూ వెళ్లేందుకు రెండు వైపులా ఉండే బెర్త్‌ల మధ్య దూరం చాలా తక్కువగా ఉంటుంది. ఓ వైపు రెండు బెర్త్‌లు మరో వైపు ఒక బెర్త్‌తో సీట్లు ఉంటాయి. సాధారణంగా ఒక స్లీపర్ బస్సులో 33 నుంచి 36 బెర్త్‌లు ఉంటాయి. మల్టీ యాక్సెల్ బస్సుల్లో 36 నుంచి 40 బెర్త్‌ల వరకు ఏర్పాటు చేస్తారు. ఆ బెర్త్‌ల మధ్య ఒక వ్యక్తి మాత్రమే అదీ నెమ్మదిగా నడిచేందుకు అవకాశం ఉంటుంది. సాధారణ పరిస్థితుల్లోనే ఒకేసారి ఇద్దరు మనుషులు నడిచేందుకు అవకాశం ఉండదు. అటువంటిది ఏదైనా ప్రమాదం సంభవిస్తే ప్రయాణికుల కంగారు, ఆందోళనతో ఒకేసారి బయటకు వెళ్లేందుకు ప్రయత్నించి ఒకరిపై ఒకరు పడి తొక్కిసలాటకు దారితీస్తుంది. దాంతో మృతుల సంఖ్య పెరుగుతుంది.

## డ్రైవర్లకు మగత...

స్లీపర్ బస్సులు ఉదయం వేళల్లో ప్రయాణానికి డిజైన్ చేసినవి. రాత్రి వేళల్లో ప్రయాణానికి ఉద్దేశించినవి కావు. రాత్రి వేళల్లో స్లీపర్ బస్సులు ప్రయాణిస్తున్నప్పుడు స్లీపర్‌బస్సుల్లో వాతావరణం చాలా నిశ్శబ్దంగా ఉంటుంది. దీనికి తోడు చుట్టూ చీకటి, బస్సు అత్యంత వేగంతో దూసుకుపోతుండటంతో డ్రైవర్లను మగత కమ్మేస్తుంది. ముఖ్యంగా రాత్రి 12 గంటల నుంచి ఉదయం 5 గంటల వరకు తమకు కొంత మగత కమ్ముతుందని 2018లో కేంద్ర రవాణాశాఖ నిర్వహించిన సర్వేలో కొందరు డ్రైవర్లు చెప్పడం గమనార్హం.

## చైనా, జర్మనీలలో నిషేధం

డిజైన్ లోపం కారణంగా స్లీపర్ బస్సులను పలు దేశాలు ఇప్పటికే నిషేధించాయి. చైనా 13 ఏళ్ల క్రితమే స్లీపర్ బస్సును నిషేధించడం గమనార్హం. 2009 నుంచి 2012 మధ్య చైనాలో స్లీపర్ బస్సుల ప్రమాదాల్లో ఏకంగా 252 మంది మరణించారు. అన్ని ప్రమాదాలూ తెల్లవారు జామున 2 గంటల నుంచి ఉదయం 5గంటల మధ్యే సంభవించాయి. స్లీపర్ బస్సులపై అధ్యయనంలో నిపుణులు వాటి డిజైన్ లోనే లోపం ఉందని గుర్తించారు. ఆ వెంటనే చైనా ప్రభుత్వం స్లీపర్ బస్సుల రిజిస్ట్రేషన్‌ను నిలిపివేసింది. జర్మనీ 2006లోనే స్లీపర్ బస్సులును నిషేధించింది. జర్మనీతోపాటు పలు యూరోపియన్ దేశాలు స్లీపర్ బస్సులను నిషేధించాయి.

## ఇష్టానుసారం మార్పులు

బస్ ఆపరేటర్ల లాభాపేక్ష కూడా ప్రమాదాలలను మరింత పెంచుతోంది. స్లీపర్ బస్సుల భద్రతా ప్రమాణాల కోసం 'ఆటోమోటివ్ ఇండస్ట్రీ స్టాండర్డ్స్%-%119 (ఏఐఎస్ 119) ప్రమాణాలను కేంద్ర ప్రభుత్వం నిర్దేశించింది. కానీ బస్ ఆపరేటర్లు ఆ ప్రమాణాలకు విరుద్ధంగా బస్సుల బాడీ బిల్డింగ్ చేస్తున్నారు. ప్రమాదం సంభవిస్తే ప్రయాణికులు వెంటనే తప్పించుకునేందుకు స్లీపర్ బస్సుల్లో కనీసం 4 అత్యవసర ద్వారాలు (ఎమర్జెన్సీ విండో) ఉండాలి. అందులో రెండు పైకప్పు నుంచి బయటకు వచ్చేందుకు వీలుగా ఉండాలి. కానీ బస్ ఆపరేటర్లు స్లీపర్ బస్సుల్లో ఒకట్రెండు ఎమర్జెన్సీ విండోలే ఏర్పాటు చేస్తున్నారు. పైకప్పు నుంచి బయటకు వచ్చేందుకు ఒక్క ఎమర్జెన్సీ ఎగ్జిట్ కూడా ఏర్పాటు చేయడం లేదు. బస్సులో కింది బెర్త్ కనీసం 350 ఎంఎం ఎత్తులో ఉండాలి. కానీ 150 ఎంఎం నుంచి 200 ఎంఎం ఎత్తులోనే కింది బెర్త్‌ను ఏర్పాటు చేస్తున్నారు. బస్సులో మండే స్వభావం అతి తక్కువగా ఉండే మెటీరియల్ మాత్రమే వాడాలి. ఈ నిబంధనను బస్సు ఆపరేటర్లు ఏమాత్రం పట్టించుకోవడం లేదు. బెర్త్ కవర్లు నుంచి కర్టెన్లు, ఇతర వస్తువులన్నీ త్వరగా మండే స్వభావం ఉన్న మెటీరియల్‌తోనే తయారు చేస్తున్నారు. దాంతో అగ్ని ప్రమాదం సంభవిస్తే అగ్ని కీలలు వేగంగా బస్సంతా వ్యాపిస్తున్నాయి. కర్నూలు జిల్లాలో శుక్రవారం తెల్లవారుజామున ప్రమాదానికి గురైన బస్సులో ఇనుప ఉచలు మినహా పూర్తిగా దగ్ధం కావడమే అందుకు ఉదాహరణ. ప్రమాదం సంభవిస్తే కిటికీ అద్దాలు పగులగొట్టేందుకు ప్రతి సీటు వద్దా ప్రమాణిక సుత్తి ఉండాలి. కానీ బస్ ఆపరేటర్లు వాటిని ఏర్పాటు చేయడం లేదు.

## ఇటీవల జరిగిన కొన్ని స్లీపర్ బస్సుల ప్రమాదాలు..

2022 అక్టోబరులో మహారాష్ట్రలో వరత్నాయి నుంచి ముంబాయి వెళుతున్న బస్సు అగ్ని ప్రమాదానికి గురైన ఘటనలో 12 మంది దుర్మరణం చెందారు. 2023, జులై 1న మహారాష్ట్రలో ఓ స్లీపర్ బస్సు హైవే డివైడర్‌ను ఢీకొట్టిన ప్రమాదంలో 25 మంది మృత్యువాత పడ్డారు. 2023లో రాజస్థాన్‌లోని జైపూర్ నుంచి ఢిల్లీ వెళ్తున్న బస్సు గురుగ్రాం వద్ద ప్రమాదానికి గురై 25 మంది మృతి చెందారు. 2023లో తెలంగాణలోని మహబూబ్‌నగర్ జిల్లా పాలెం వద్ద జరిగిన స్లీపర్ బస్సు ప్రమాదంలో 45 మంది దుర్మరణం చెందారు.

# సంరక్షణ.. సమస్యగా మారిన వేళ

భూ అయస్కాంత క్షేత్రం. రోదసీ నుంచి వేల కిలోమీటర్ల వేగంతో మనవైపు దూసుకొచ్చే సూక్షస్థాయి గ్రహశకలాలను మరింత వేగంగా లాగేసుకుని భూ వాతావరణంలో మండిపోయేలా చేసి వాటిని నాశనంచేసే అత్యంత శక్తివంతమైన వ్యవస్థగా భూ అయాస్కాంత క్షేత్రానికి పేరుంది. అంతరిక్ష ప్రమాదాల నుంచి భూమిని, పరోక్షంగా మానవాళిని కాపాడుతున్న రక్షణ ఛత్రమది. వాస్తవానికి ఈ అయస్కాంత క్షేత్రం మన కంటికి కనిపించదు. అదృశ్యంగా ఉంటూ అందర్నీ కాపాడే ఇదే అయస్కాంత క్షేత్రం ఇప్పుడు చాలా చాలా నెమ్మదిగా ప్రమాదకారిగా పరిణమిస్తోందని భౌతికశాస్త్రవేత్తల తాజా అధ్యయనంలో తేలింది. యురోపియన్ స్పేస్ ఏజెన్సీ వారి 'స్వార్మ్'కృత్రిమ ఉపగ్రహ కూటమి సేకరించిన డేటాను శాస్త్రవేత్తలు సమగ్రస్థాయిలో పరిశీలించారు. దీంతో భూ అయస్కాంత క్షేత్రం దక్షిణ అట్లాంటిక్ సముద్రంపై బలహీనపడుతోందని స్పష్టమైంది. 2014 ఏడాది నుంచి చూస్తే గత 11 ఏళ్లలో అక్కడ ఏకంగా యురప్ ఖండమంత పరిమాణంలో అయస్కాంత క్షేత్రం బలహీనపడిందని తేలింది. అంటే కృత్రిమ ఉపగ్రహాలు తమ కక్షలో తిరుగుతూనే ఈ ప్రాంతం మీదుగా ప్రయాణించినప్పుడు వాటికి అయాస్కాంత క్షేత్ర రక్షణ బాగా తగ్గిపోతుంది. అంటే అంతరిక్ష నుంచి వెలువడే రేడియోధార్మికత అనేది నేరుగా ఉపగ్రహాలపై పడుతుంది. దాంతో శాటిలైట్‌లోని భాగాలు వేడెక్కి, బాగా దెబ్బతింటాయి. వాటి సామర్థ్యం సైతం క్షీణిస్తుంది. అప్పటికే అవి సేకరించిన డేటా సైతం నాశనంకావచ్చు. శాటిలైట్లు పనికిరాకుండా పోయే ప్రమాదముంది. దీంతో శాటిలైట్లతో భూమికి అనుసంధానం తెగిపోవచ్చు.



## అసలు ఈ అయాస్కాంత క్షేత్రం ఎక్కడిది?

విశాలమైన రహదారి కింద పేద్ద డ్రైనేజీ కాలువ, అందులో వేగంగా మురుకు ప్రవహిస్తోందనకుందాం. ఆ మురుగు మనకు కనిపించకపోయినా కొన్ని మ్యాన్‌హోల్‌ల వద్ద వాసన ముక్కుపుటాలను అదరగొడుతుంది. అచ్చం అలాగే మన భూమిలోపల అంటే 3,000 కిలోమీటర్ల లోతులో మొత్తం భూమి అంతటా ద్రవరూప ఇనుము ప్రవహిస్తోంది. అయస్కాంతానికి ఇనుము అతుక్కున్నట్లే భూమి లోపలి ఈ ఇనుముకు సంబంధించిన అయాస్కాంత క్షేత్రం బయట గాలి ఆవరణలో పరుచుకుంది. ఈ అయస్కాంత క్షేత్రం దక్షిణ అట్లాంటిక్ సముద్ర ప్రాంతంలో క్షీణిస్తోంది. దీనినే సౌత్ అట్లాంటిక్ అనామలీ(ఎస్ఏఏ)గా పేర్కొంటారు. 19వ శతాబ్దంలో దక్షిణ అమెరికాలోని ఆగ్నేయ దిశలో దీనిని తొలిసారిగా శాస్త్రవేత్తలు గుర్తించారు. ఇది ఆఫ్రికా ఖండం దిశగా క్షీణిస్తూ వస్తోంది. భూమి ద్రవరూప బయటి పొరకు, శిలాద్రవం ఉన్న పొరకు మధ్య వైవిధ్యాల కారణంగా అయస్కాంత క్షేత్రం ఈ ప్రాంతంలో క్షీణిస్తోందని స్పష్టమైంది. సైబీరియా వద్ద అయస్కాంత క్షేత్రం బలంగా, కెనడా సమీపంలో బలహీనంగా మారుతోంది. ఉత్తర ధృవ అయస్కాంత క్షేత్ర నాభి నెమ్మదిగా సైబీరియా వైపునకు మారుతుండటమే ఈ మార్పులకు కారణం. రక్షణాత్మక క్షేత్రానికి ఏ స్థాయిలో బీటలు పడుతున్నాయని ఎప్పటికప్పుడు విశ్లేషించడం ద్వారా కృత్రిమ ఉపగ్రహాలను, వాటిపై ఆధారపడిన పౌర, సైనిక సేవల పునరుద్ధరణ చర్యలను చేపట్టవచ్చు.

# పాప భీతి.. దైవ ప్రీతి.. సంఘ నీతి




పాప భీతి, దేవప్రీతి, సంఘనీతి త్రయం. ఈ మూడే మన అంతరాత్మను వెలిగించే త్రివేణి సంగమం. అంతఃకరణసాక్షిత్వమే మనిషికి నిత్యమైన ధర్మం. ఈ ధర్మాన్ని నిలిపే త్రిశక్తులు: పాప భీతి, దైవ ప్రీతి, సంఘ నీతి. ఈ మూల విలువలు లోపించినప్పుడే వ్యక్తిగత జీవితంలో శాంతి నశించి, ప్రపంచం అపనమ్మకంతో నిండిపోతుంది. మనిషిని ధర్మబద్ధంగా నడిపించేవి ఈ మూడు: పాప భీతి (తప్పు పర్యవసానానికి భయం), దైవ ప్రీతి (విశ్వం పట్ల ప్రేమ), సంఘ నీతి (సామాజిక బాధ్యత). ఈ అంతర్గత విలువలు లోపించినప్పుడే, చట్టం చూడకపోయినా, ఎవరూ గమనించకపోయినా, మనిషి అవినీతికి, అన్యాయానికి పాల్పడతాడు. దీని పర్యవసానంగా, అంతఃకరణ శాంతి నశించి, ప్రపంచంలో నమ్మకం కొరవడుతుంది. పాప భీతి లేని ఒక వ్యా పారి, తక్షణ లాభం కోసం అక్రమాలకు, పన్ను ఎగవేతకు పాల్పడతాడు. చట్టం నుండి తప్పించుకోవచ్చు అనే ధైర్యంతో, ధర్మాన్ని పక్కన పెడతాడు. ఈ స్వార్థపూరిత చర్యలు ఆర్థిక వ్యవస్థపై తీవ్ర ప్రతికూల ప్రభావం చూపుతాయి. ఒక ఆటో డ్రైవర్, ప్రయాణికుడు మరచిపోయిన డబ్బు సంచిని తిరిగి అప్పగిస్తాడు. ఈ పాప భీతితో కూడిన నిజాయితీ వల్ల, అతను తిరిగి ఇచ్చిన డబ్బు కంటే, ఎక్కువ గౌరవాన్ని, నమ్మకాన్ని సంపాదించుకుని, తన కుటుంబానికి గొప్ప కీర్తిని అందిస్తాడు. ఈ మూడు విలువల కారణంగానే ఒక ఇంజనీర్ ప్రాజెక్టును అత్యంత నాణ్యతతో నిర్మిస్తాడు. ఇది కేవలం పని మాత్రమే కాదు, ప్రజల జీవితాలకు భద్రత కల్పించే తన ధర్మం అని నమ్ముతాడు. ఈ నిజాయితీ అతనికి శాశ్వత కీర్తిని, క్లయింట్లలో అ పారమైన నమ్మకాన్ని ఇస్తుంది. దీనికి విరుద్ధంగా, అదే ఇంజనీర్ నాణ్యత తగ్గించి డబ్బు సంపాదిస్తే, తాత్కాలికంగా ధనం వచ్చినా, ఆ ప్రాజెక్టు పతనం అయినప్పుడు ఆ వ్యక్తి ఆత్మశాంతిని పూర్తిగా కోల్పోతాడు. ఈ విలువల వల్ల మీ జీవితంలో/వృత్తిలో మీకు శాశ్వత కీర్తి, తిరుగులేని నమ్మకం లభిస్తాయి. ఒత్తిడి ఎదురైనా, దైవ ప్రీతి వల్ల మనసుకు మానసిక స్థైర్యం లభిస్తుంది. ఈ విలువలు లేకపోతే, మీరు ఎంత డబ్బు సంపాదించినా అంతరాత్మ ప్రశాంతత నశించి, అభద్రతా భావం పెరుగుతుంది. కుటుంబంలోనూ ఈ ప్రభావం మరీ లోతుగా ఉంటుంది. మీ నిజాయితీ మీ పిల్లలకు గొప్ప ఆస్తి. మీరు విలువలు నిర్లక్ష్యం చేస్తే, ఇంట్లో అశాంతి, అపనమ్మకం పెరుగుతాయి. పిల్లలు మాటలకంటే ఎక్కువగా, చేతలనే చూస్తారుబీ తల్లిదండ్రులకు పాప భీతి లోపిస్తే, పిల్లలూ నిజాయితీని కోల్పోతారు. పాప భీతి మనల్ని తప్పుల నుండి కా పాడే కఠినమైన గురువుగా రక్షిస్తుంది. దైవ ప్రీతి మనల్ని ప్రేమతో నడిపించే తల్లిగా ప్రేరణనిస్తుంది. సంఘ నీతి మనల్ని బాధ్యతాయుత పౌరులుగా మార్చే బంధం. పాప భీతిని ఆచరించండి, దైవ ప్రీతిని పెంచుకోండి, సంఘనీతిని పాటించండి. ఈ మూడింటిని హృదయపూర్వకంగా ధరించినప్పుడే, మన వ్యక్తిగత ప్రశాంతత పెరుగుతుంది, ప్రపంచం నమ్మకం, మానవత్వంతో నిండిపోతుంది. ప్రతి జీవిలోనూ దైవత్వం ఉందనే నమ్మకం లేనప్పుడు, మనిషిలో కరుణ, సహానుభూతి తగ్గిపోతాయి. ఫలితంగా, అతను కేవలం తన స్వార్థం గురించి మాత్రమే ఆలోచించి, ఇతరుల బాధను, కష్టాన్ని విస్మరిస్తాడు. దైవ ప్రీతి లోపం ఉన్న ఓ పరిశ్రమ యజమాని, తక్షణ లాభం కోసం, నదుల్లో కాలుష్యాన్ని విచ్చలవిడిగా వదిలివేస్తాడు.

లోకల్ గైడ్ తెలంగాణ

బుధవారం - 29 - అక్టోబర్ - 2025

# చరిత్ర సృష్టించిన శుభ్‌మన్ గిల్

టీమిండియా టెస్ట్, వన్డే జట్టు కెప్టెన్ శుభ్‌మన్ గిల్ చరిత్ర సృష్టించాడు. భారత కెప్టెన్‌గా మూడు ఫార్మాట్లలో తొలి విజయాన్ని విదేశాల్లో నమోదు చేసిన ఆటగాడిగా రికార్డుల్లోకెక్కాడు. భారత కెప్టెన్‌గా టీ20ల్లో తన తొలి విజయాన్ని (తాత్కాలిక కెప్టెన్‌గా) జింబాబ్వేలో నమోదు చేసిన గిల్.. టెస్ట్‌ల్లో తొలి విజయాన్ని ఇంగ్లండ్‌లో, వన్డేల్లో తొలి విజయాన్ని ఆస్ట్రేలియా గడ్డపై సాధించాడు. తాజాగా ఆస్ట్రేలియాతో జరిగిన మూడో వన్డేలో విజయం అనంతరం గిల్ ఖాతాలో ఈ అల్టిమేట్ రికార్డు చేరింది. ఈ మ్యాచ్ గెలవడంతో భారత్ క్లీన్ స్వీప్ పరాభవాన్ని కూడా తప్పించుకుంది. తొలి రెండు వన్డేల్లో గెలిచిన ఆతిథ్య ఆసీస్ 2-1 తేడాతో సిరీస్‌ను కైవసం చేసుకుంది. చివరి వన్డేలో రోహిత్ శర్మ అద్భుతమైన శతకంతో భారత్‌ను గెలిపించాడు. అతనికి విరాట్ కోహ్లి సహకరించాడు.



### కోహ్లి సరసన

ఇదే సిరీస్‌లో గిల్ కెప్టెన్‌గా ఓ చెత్త రికార్డును కూడా మూటగట్టుకున్నాడు. తొలి వన్డేతో ఈ ఫార్మాట్‌లో కెప్టెన్సీ అరంగేట్రం చేసిన గిల్.. ఆ మ్యాచ్‌లో ఓటమి తర్వాత మూడు ఫార్మాట్లలో తొలి మ్యాచ్ ఓడిన రెండో భారత కెప్టెన్‌గా విరాట్ కోహ్లి సరసన చేరాడు. గిల్ టీ20 కెప్టెన్‌గా తన తొలి మ్యాచ్‌లో జింబాబ్వే చేతిలో ఓడాడు. టెస్ట్ కెప్టెన్‌గా తొలి మ్యాచ్‌లో ఇంగ్లండ్ చేతిలో పరాజయం ఎదుర్కొన్నాడు. తాజాగా వన్డే కెప్టెన్‌గా తొలి మ్యాచ్‌లో ఆసీస్ చేతిలో భంగపడ్డాడు. మొత్తంగా గిల్‌కు భారత కెప్టెన్‌గా మిశ్రమ అనుభవాలు ఎదురయ్యాయి. తాత్కాలిక కెప్టెన్‌గా టీ20ల్లో తొలి మ్యాచ్‌లో ఓడినప్పటికీ.. జింబాబ్వేతో జరిగిన ఆ సిరీస్‌ను భారత్ 4-1 తేడాతో గెలుచుకుంది. టెస్ట్‌ల్లో భారత కెప్టెన్‌గా తొలి మ్యాచ్‌లో? ఇంగ్లండ్ చేతిలో ఓటమి ఎదురైనప్పటికీ.. ఆ తర్వాత అనూహ్యంగా పుంజుకొని, 5 మ్యాచ్‌ల ఆ సిరీస్‌ను 2-2తో డ్రా చేసుకున్నాడు. తాజాగా ఆస్ట్రేలియాతో మూడు మ్యాచ్‌ల సిరీస్‌ను ఓటమితో ప్రారంభించినప్పటికీ.. గెలుపుతో ముగించి వైట్‌వాష్ పరాభవం నుంచి తప్పించుకున్నాడు. గిల్.. రేపటి నుంచి (అక్టోబర్ 29) సాధారణ ఆటగాడిగా ఆస్ట్రేలియాతో జరుగబోయే 5 మ్యాచ్‌ల టీ20 సిరీస్‌లో తన అదృష్టాన్ని పరీక్షించుకోనున్నాడు. ఈ మ్యాచ్ కాన్‌బెర్రా వేదికగా భారతకాలమానం ప్రకారం రేపు మధ్యాహ్నం 1:45 గంటలకు ప్రారంభమవుతుంది.

# టీమిండియాలో ఏకంగా '8' మంది!




టీమిండియా ఆస్ట్రేలియాతో ఐదు టీ20 మ్యాచ్‌లకు సిద్ధమైంది. అక్టోబరు 29- నవంబరు 8 వరకు ఈ సిరీస్ నిర్వహణకు షెడ్యూల్ ఖరారైంది. ఈ నేపథ్యంలో భారత జట్టును పరిశీలిస్తే ఇందులో ఏకంగా ఎనిమిది మంది ఎడమచేతి వాటం గల ఆటగాళ్లు ఉన్నారు. మరి లెఫ్టాండర్ల వల్ల జట్టుకు అదనపు ప్రయోజనాలు ఏమైనా ఉంటాయా? వీరిని ఎక్కువగా తుదిజట్టులోకి తీసుకోవడం వల్లే కలిగే లాభాలు ఏమిటో తెలుసుకుందాం! బ్రియన్ లారా మారథాన్ ఇన్నింగ్స్ నుంచి ఆడం గిల్‌క్రిస్ట్ విధ్వంసకర ఇన్నింగ్స్, సౌరవ్ గంగూలీ మెరుపులు .. ఎడమచేతి వాటం బ్యాటర్ల అద్భుత ప్రదర్శనలకు ఇవి నిదర్శనాలు.

### అడ్వాంటేజ్ ఏంటి?

క్రికెట్‌లో కుడిచేతి వాటం బ్యాటర్లే ఎక్కువ. కాబట్టి బౌలర్లు కూడా అందుకు తగ్గట్లుగానే శిక్షణలో ఎక్కువగా రైట్ హ్యాండ్ బ్యాటర్లకే బౌల్ చేస్తూ ఉంటారు. కాబట్టి లెఫ్టాండర్లు బరిలో ఉన్నపుడు వారి లైన్ అండ్ లెంగ్త్ మార్చుకోవాల్సి ఉంటుంది. ఒకవేళ క్రీజులో లెఫ్ట్- రైట్ బ్యాటర్లు జోడీగా ఉన్నారంటే బౌలర్లకు వారిని విడదీయడం మరింత కష్టతరంగా మారుతుంది. ముఖ్యంగా స్ట్రైక్ రొటేట్ చేసుకుంటూ ఇద్దరూ దంచికొడుతున్నారంటే.. బౌలర్ల రిథమ్ దెబ్బ తింటుంది. ఫీల్డింగ్‌లోనూ మార్పులు చేయడం బౌలింగ్ చేస్తున్న కెప్టెన్‌కు తలనొప్పిగా మారుతుంది. తరచూ ఫీల్డర్లను మార్చడం కూడా మైనస్‌గా మారుతుంది.

### డేటా ఏం చెబుతోంది?

తమ రైట్ హ్యాండ్ కౌంటర్‌పార్ట్స్ కంటే లెఫ్టాండర్లు మూడు ఫార్మాట్లలోనూ రాణించిన దాఖలాలు ఎన్నో ఉన్నాయి. టెస్టు క్రికెట్‌లో లెఫ్టాండర్లు విండీస్ లెజెండ్ బ్రియన్ లారా, శ్రీలంక దిగ్గజం కుమార్ సంగక్కర వేల కొద్దీ పరుగులు రాబట్టారు. సంగక్కర టెస్టుల్లో 12,400 పరుగులు సాధిస్తే.. లారా 11,953 పరుగులు స్కోరు చేశాడు. ఇక వన్డేల్లో సౌరవ్ గంగూలీ, శిఖర్ ధావన్ టీమిండియా తరఫున అద్భుత ప్రదర్శనలు కనబరిచారు. గంగూలీ 311 వన్డేల్లో 11363 పరుగులు స్కోరు చేస్తే.. 167 వన్డేలు ఆడి 6793 రన్స్ రాబట్టాడు. అదే విధంగా టీ20 ఫార్మాట్లో డేవిడ్ వార్నర్ అద్భుతంగా రాణించగా.. ప్రస్తుతం టీమిండియాలో ఉన్న అభిషేక్ శర్మ, తిలక్ వర్మ ఆకాశమే హద్దుగా చెలరేగుతున్న విషయం తెలిసిందే.

### మ్యాచ్ స్వరూపాన్ని మలుపు తిప్పగలరు!

లెఫ్టాండ్ బ్యాటర్లు ఆఫ్ స్పిన్నర్లను సమర్థవంతంగా ఎదుర్కోగలరు. స్పిన్నర్ల బౌలింగ్‌లో వీరికి షాట్ సెలక్షన్ సులభంగా ఉంటుంది. పవర్ ప్లే, డెత్ ఓవర్లలోనూ వీరి సంప్రదాయ విరుద్ధ బ్యాటింగ్ కారణంగా ప్రత్యర్థి బౌలర్లు, ఫీల్డర్లను మార్పు చేసే క్రమంలో గందరగోళానికి గురయ్యే అవకాశం ఉంటుంది. ఇలాంటి కీలక సమయాల్లో వ్యూహాలు మార్చుకోవాల్సి రావడం విజయావకాశాలను దెబ్బ తీస్తుంది.

### సైకలాజికల్ ఎడ్జ్

కుడిచేతి వాటం బౌలర్లు లెఫ్టాండర్ బ్యాటర్లను ఎదుర్కొనేటపుడు సవాళ్లు ఎదుర్కొంటారు. ప్రతిసారి లైన్ అండ్ లెంగ్త్ మార్చడం వారికి కఠినతరంగా మారుతుంది. ఫీల్డింగ్ ప్లేస్‌మెంట్లను తరచూ మార్చాల్సి రావడం వల్ల బ్యాటర్లకు పరుగులు స్కోరు చేసే అవకాశాలు పెరుగుతాయి.

### లెజెండరీ లెఫ్టాండ్ బ్యాటర్లు

బ్రియన్ లారా టెస్టుల్లో క్వాడ్రపుల్ (400లి) సెంచరీ చేసి ఇప్పటికీ తన పేరిటే ఆ రికార్డును పదిలం చేసుకున్నాడు. ఆస్ట్రేలియా దిగ్గజం ఆడం గిల్‌క్రిస్ట్ వన్డే, టెస్టుల్లో తనదైన ముద్ర వేశాడు. ఇక క్రిస్ గేల్, యువరాజ్ సింగ్‌ల గురించి త్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. భారత యువ సంచలనం వైభవ్ సూర్యవంశీ కూడా లెఫ్టాండ్ బ్యాటరే. ఇప్పటికే యూత్ వన్డే, యూత్ టెస్టులలో వైభవ్ ఇరగదీస్తున్నాడు.

### భారత ప్రస్తుత టీ20 జట్టులో ఎనిమిది మంది

ఆస్ట్రేలియా పర్యటనలో ఉన్న ప్రస్తుత భారత టీ20 జట్టులో ఏకంగా ఎనిమిది మంది ఎడమచేతి వాటం ఆటగాళ్లు ఉన్నారు. టాపార్డర్‌లో విధ్వంసకర ఓపెనర్ అభిషేక్ శర్మ.. వన్‌డౌన్‌లో తిలక్‌వర్మ అందుబాటులో ఉన్నారు. వీరిద్దరు స్పిన్ బౌలింగ్ కూడా చేయగలరు. ఇక పేస్ బౌలింగ్ ఆల్‌రౌండర్ శివం దూబేతో పాటు నయా ఫినిషర్ రింకూ సింగ్ కూడా లెఫ్టాండరే. వీరితో పాటు స్పిన్ బౌలింగ్ ఆల్‌రౌండర్లు అక్షర్ పటేల్, వాషింగ్టన్ సుందర్ కూడా ఎడమచేతి వాటం గల ప్లేయర్లే. స్పిన్ కోటాలో కుల్దీప్ యాదవ్, పేసర్ల కోటాలో అర్షదీప్ సింగ్ లెఫ్టాండర్ల జాబితాలో ఉన్నారు.



# శతక్కొట్టిన సీఎస్‌కే చిచ్చరపిడుగు

రంజీ ట్రోఫీ 2025-26 ఎడిషన్‌లో భాగంగా బెంగాల్‌తో జరుగుతున్న మ్యాచ్‌లో గుజరాత్ ఆటగాడు ఉర్విల్ పటేల్ విధ్వంసకర శతకం బాదాడు. 327 పరుగుల భారీ లక్ష్య ఛేదనలో కేవలం 96 బంతుల్లోనే 16 ఫోర్ల సాయంతో సెంచరీ చేశాడు. వన్‌డౌన్‌లో బ్యాటింగ్‌కు వచ్చిన ఉర్విల్.. టీమిండియా పేసర్లు మహ్మద్ షమీ, ఆకాశ్‌దీప్‌ను సమర్దవంతంగా ఎదుర్కొని శతక్కొట్టాడు. 34 ఓవర్ల అనంతరం గుజరాత్ 3 వికెట్లు కోల్పోయి 150 పరుగులు చేసింది. ఇప్పటివరకే వచ్చిన జట్టు స్కోర్‌లో ఉర్విల్‌దే సింహభాగం. అతనికి జతగా జైమీత్ పటేల్ (34) క్రీజ్‌లో ఉన్నాడు. ఈ మ్యాచ్‌లో గుజరాత్ గెలవాలంటే మరో 177 పరుగులు చేయాలి. చివరి రోజు ఆటలో రెండో సెషన్ కొనసాగుతుంది. ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన బెంగాల్.. సుదీప్ ఘరామీ (56), ఇషాన్ పోరెల్ (51), సుమంత గుప్తా (63) అర్ధ సెంచరీలతో రాణించడంతో తొలి ఇన్నింగ్స్‌లో 279 పరుగులు చేసింది. సిద్ధార్థ్ దేశాయ్ 4 వికెట్లతో సత్తా చాటాడు. అనంతరం బరిలోకి దిగిన గుజరాత్.. షాబాజ్ అహ్మద్ (19-5-34-6) చెలరేగడంతో 167 పరుగులకే ఆలౌటైంది. కెప్టెన్ మనన్ హింగ్రాజియా (80 నాటౌట్) ఒక్కడే అర్ధ సెంచరీతో రాణించాడు. బెంగాల్ బౌలర్లలో షాబాజ్‌తో పాటు మహ్మద్ షమీ (18.3-6-44-3) కూడా సత్తా చాటాడు. 112 పరుగుల కీలక ఆధిక్యంతో రెండో ఇన్నింగ్స్ ప్రారంభించిన బెంగాల్.. 8 వికెట్ల నష్టానికి 214 పరుగులు చేసి ఇన్నింగ్స్‌ను డిక్లేర్ చేసింది. సుదీప్ ఘరామీ (54), అనుస్తుప్ మజుందార్ (58) అర్ధ సెంచరీలతో రాణించారు. సిద్ధార్థ్ దేశాయ్ 5 వికెట్లతో సత్తా చాటాడు. 27 ఏళ్ల ఉర్విల్ పటేల్ గత ఐపీఎల్ సీజన్ మధ్యలో వన్ష్ బేడీ స్థానంలో సీఎస్‌కేలో చేరాడు. 3 మ్యాచ్‌ల్లో అద్భుతమైన స్ట్రయిక్‌రేట్‌తో (212.50) 68 పరుగులు చేశాడు. ఉర్విల్‌కు భారత టీ20 క్రికెట్ చరిత్రలో అత్యంత వేగవంతమైన సెంచరీ చేసిన బ్యాటర్‌గా రికార్డు ఉంది. 2024 సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీలో త్రిపురపై అతను 28 బంతుల్లోనే శతక్కొట్టాడు.



# ఫైబర్ వల్ల మన శరీరానికి కలిగే ఉపయోగాలు ఏమిటి..? రోజుకు ఎంత ఫైబర్ అవసరం.. ఏమేం తినాలి..?



మనల్ని ఆరోగ్యంగా ఉంచేందుకు గాను అనేక రకాల పోషక పదార్థాలు సహాయం చేస్తాయి. వాటిల్ల ఫైబర్ కూడా ఒకటి. దీన్నే పీచు పదార్థం అని కూడా పిలుస్తారు. ఫైబర్ సాధారణంగా రెండు రకాలుగా ఉంటుంది. ఒకటి సాల్యుబుల్ ఫైబర్ కాగా రెండోది ఇన్ సాల్యుబుల్ ఫైబర్. ఇవి రెండూ మనకు పలు ఆహారాల్లో లభిస్తాయి. సాల్యుబుల్ ఫైబర్ నీటిలో కరుగుతుంది. ఇది పండ్లు, బీన్స్, చిరు ధాన్యాలు, గింజలు, కూరగాయల్లో అధికంగా ఉంటుంది. అలాగే ఇన్ సాల్యుబుల్ ఫైబర్ అంత త్వరగా నీటిలో కరగదు. కాస్త సమయం పడుతుంది. ఈ రకం ఫైబర్ మనకు ఎక్కువగా పండ్లు, గింజలు, కూరగాయలు, తృణ ధాన్యాల ద్వారా లభిస్తుంది. అయితే ఈ రెండు రకాల ఫైబర్‌లు మనకు ఎంతో మేలు చేస్తాయి. ఫైబర్ ఉండే ఆహారాలను రోజూ తింటుండం వల్ల అనేక లాభాలు కలుగుతాయి.

### ఫైబర్ వల్ల కలిగే లాభాలు..

ఫైబర్ వల్ల మనకు ఎంతో మేలు జరుగుతుంది. ఫైబర్ ఉండే ఆహారాలను తింటుంటే అధిక బరువు తగ్గుతారు. బరువు నియంత్రణలో ఉంటుంది. జీర్ణ వ్యవస్థ పనితీరు మెరుగు పడుతుంది. గ్యాస్, అసిడిటీ, కడుపు ఉబ్బరం, మలబద్దకం, పొట్టలో అసౌకర్యం తగ్గుతాయి. కొలెస్ట్రాల్, బీపీ నియంత్రణలో ఉంటాయి. ఇలా ఫైబర్ మనకు ఎంతో మేలు చేస్తుంది. అధికంగా బరువు ఉన్నవారు రోజూ ఫైబర్ ఉండే ఆహారాలను తింటుంటే ఎంతో మేలు జరుగుతుంది. ఫైబర్ వల్ల జీర్ణాశయం నిండుగా ఉన్న భావన కలుగుతుంది. ఎక్కువ సేపు ఉన్నా ఆకలి వేయదు. దీంతో ఆహారం తక్కువగా తింటారు. ఇది బరువు తగ్గేందుకు సహాయం చేస్తుంది. కనుక ఫైబర్ ఉన్న ఆహారాలను తింటుండం వల్ల సులభంగా బరువును తగ్గించుకోవచ్చు.

### షుగర్ ఉన్నవారికి, జీర్ణ వ్యవస్థకు..

ఫైబర్ ఉన్న ఆహారాలను రోజూ తింటే షుగర్ లెవల్స్ నియంత్రణలో ఉంటాయి. రక్తంలో చక్కెర స్థాయిలు నెమ్మదిగా పెరుగుతాయి. దీని వల్ల షుగర్ అదుపులో ఉంటుంది. డయాబెటిస్ ఉన్నవారికి మేలు జరుగుతుంది. మధుమేహం ఉన్నవారు రోజూ ఫైబర్ ఉండే ఆహారాలను తింటుంటే ఎంతగానో ఉపయోగం ఉంటుంది. అదేవిధంగా ఫైబర్ వల్ల మన జీర్ణ వ్యవస్థలో ఉండే మంచి బ్యాక్టీరియా వృద్ధి చెంది ఆరోగ్యంగా ఉంటుంది. ఇది జీర్ణ వ్యవస్థను ఆరోగ్యంగా ఉండేలా చేస్తుంది. జీర్ణక్రియను మెరుగు పరుస్తుంది. దీని వల్ల ఆహారం సులభంగా జీర్ణం అవుతుంది. అజీర్తి ఉండదు. అలాగే గ్యాస్ ఏర్పడకుండా ఉంటుంది. ఫైబర్ ఉన్న ఆహారాలను తింటుంటే శరీరంలో రక్త సరఫరా మెరుగు పడుతుంది. బీపీ తగ్గుతుంది. కొలెస్ట్రాల్ స్థాయిలు నియంత్రణలో ఉంటాయి. దీని వల్ల గుండె పనితీరు మెరుగు పడుతుంది. హార్ట్ ఎటాక్ రాకుండా చూసుకోవచ్చు.

### ఫైబర్ ఎంత అవసరం, ఏమేం తినాలి..?

సాధారణంగా ఫైబర్ నీటిలో కరుగుతుంది. కనుక ఇది మన శరీరంలో నిల్వ ఉండదు. కనుక ఫైబర్ ఉండే ఆహారాలను రోజూ కచ్చితంగా తినాల్సి ఉంటుంది. ఇక ఫైబర్ పురుషులకు అయితే రోజుకు 30 గ్రాములు, స్త్రీలకు 25 గ్రాముల వరకు అవసరం అవుతుంది. 2 నుంచి 5 ఏళ్ల వయస్సు ఉన్న పిల్లలకు 15 గ్రాములు, 5 నుంచి 11 ఏళ్లు ఉన్నవారికి 20 గ్రాముల వరకు రోజూ ఫైబర్ కావాలి. ఫైబర్ ఎక్కువగా మనకు ఓట్స్, బార్లీ, యాపిల్ పండ్లు, సిట్రస్ జాతికి చెందిన నారింజ, నిమ్మ, గ్రేప్ ఫ్రూట్ పండ్లు, అరటి, పియర్స్, బెర్రీ పండ్లు, క్యారెట్లు, మొలకలు, చియా విత్తనాలు, అవిసె గింజలు, బ్రౌన్ రైస్, కినోవా, మొక్కజొన్న, బాదంపప్పు, వాల్ నట్స్, గుమ్మడి విత్తనాలు, కాలిఫ్లవర్, క్యాబేజీ, పచ్చి బఠానీ, కొత్తిమీర, పాలకూర, పుదీనా, తోటకూర, జామ పండ్లు, నల్ల శనగలు వంటి అనేక ఆహారాల్లో లభిస్తుంది. కనుక వీటిని రోజూ తింటుంటే ఫైబర్‌ను పొందవచ్చు. ఆరోగ్యంగా ఉండవచ్చు.

# ఏఐ యుగంలో ఏం నేర్చుకుంటే సేఫ్?




**ఏఐ యుగంలో ఈ సంసిద్ధత ఎంతో ఆవశ్యకం**

**ఐక్యూతోపాటు ఈక్యూను కూడా పెంచుకోవాలి**

**ప్రముఖ కార్పొరేట్ హెచ్‌ఆర్ నిపుణులు, విప్రో మాజీ సీఎల్‌వో, మైక్రోసాఫ్ట్ హెచ్‌ఆర్ మాజీ హెడ్ అభిజిత్ భాదురి**

'మారుతున్న కాలంతోపాటు.. అన్ని రంగాల్లో కొత్త టెక్నాలజీలు ఆవిష్కృతం అవడం సహజం. దీన్ని అందిపుచ్చుకోవడానికి, సవాళ్లను ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉండాలే తప్ప.. కొత్త సాంకేతికతలతో కెరీర్ మనుగడ ప్రశ్నార్థకం అనే ఆందోళన చెందడం సరికాదు. ముఖ్యంగా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ యుగంలో ఎంట్రీ లెవల్ నుంచి సీనియర్ ఎక్జిక్యూటివ్స్ వరకు నిరంతర అధ్యయనం అలవర్చుకోవాలి.' అంటున్నారు.. ప్రముఖ కార్పొరేట్ హ్యూమన్ రిసోర్స్ నిపుణులు, విప్రో టెక్నాలజీస్ మాజీ చీఫ్ లెర్నింగ్ ఆఫీసర్, మైక్రోసాఫ్ట్ ఇండియా హెచ్‌ఆర్ మాజీ జీఎం అభిజిత్ భాదురి. ఆయన తన శిక్షణతో ఎందరో మేనేజర్లను తీర్చిదిద్దడమే కాకుండా.. అంతర్జాతీయంగా బెస్ట్ రిక్రూటింగ్ కన్సల్టెంట్స్ జాబితాలో రెండో స్థానంలో నిలిచారు. ప్రపంచ ప్రఖ్యాత యూనివర్సిటీ ఆఫ్ పెన్సిల్వేనియా అందిస్తున్న చీఫ్ లెర్నింగ్ ఆఫీసర్స్ ప్రోగ్రామ్ అడ్వయిజరీ బోర్డ్ మెంబర్‌గా విధులు నిర్వర్తించారు. అంతేకాకుండా ఆధునిక యుగంలో కొలువుల్లో సాంకేతికపై 'డిజిటల్ సునామీ' పేరుతో పుస్తకాన్ని కూడా రాశారు. బెస్ట్ మేనేజ్‌మెంట్ కన్సల్టెంట్‌గా, ఆథర్‌గా, బెస్ట్ రిక్రూటర్‌గా గుర్తింపు పొందిన అభిజిత్ భాదురితో ఈ వారం ఇంటర్వ్యూ.

ప్రస్తుత పరిస్థితుల్లో ఉద్యోగార్థులు ఆందోళనలేకుండా ఎలా సంసిద్ధంగా ఉండాలి?

ఆధునిక ప్రపంచంలో.. ఏఐ యుగంలో.. పోటీ వాతావరణంలో యువత అకడమిక్స్‌లోనైనా, కెరీర్ పరంగానైనా సవాళ్లను స్వీకరించేందుకు సిద్ధంగా ఉండాలి. అప్పుడే సక్సెస్ సొంతమవుతుంది. సమస్య తీవ్రత చూసి ఆందోళన చెందకూడదు. ఎంతటి సమస్యకైనా పరిష్కారం ఉంటుందని గమనించాలి. దానికి మార్గాలు ఏంటి? అని ఆత్మ విశ్లేషణ చేసుకుంటే ఆందోళన వీడుతుంది. ముఖ్యంగా ఏఐతో ఉద్యోగాలు పోతాయనే భయాందోళనను వీడి.. ఆ టెక్నాలజీ ద్వారా లభించే కొత్త ఉద్యోగాలు, ప్రొఫైల్స్‌ను అందుకునే ప్రయత్నం చేయాలి.

జాబ్‌మార్కెట్‌లో కుదురుకునేందుకు విద్యార్థులు అకడమిక్‌గా ఏయే అంశాలపై దృష్టిసారించాలి?

ఇంజనీరింగ్, మేనేజ్‌మెంట్ వంటి ప్రొఫెషనల్ ప్రోగ్రామ్స్‌లో అడుగు పెట్టిన తర్వాత విద్యార్థులు సెల్ఫ్ లెర్నింగ్ దృక్పథం అలవర్చుకోవాల్సిందే. స్కూల్ లెవల్‌లో ఉన్నట్లు స్పూన్ ఫీడింగ్ ఉంటుందని భావించొద్దు. నేటితరం విద్యార్థులకు ఏ రంగానికి సంబంధించైనా చిటికెలో విస్తృత సమాచారం లభిస్తోంది. దీన్ని అనుకూలంగా మార్చుకోవాలి. అయితే ఇదే సమయంలో కనిపించిన ప్రతి అంశాన్ని చదివితే సమయం వృథా. అందుకే సెల్ఫ్ లెర్నింగ్ ట్రిక్స్ ఫాలో అవ్వాలి. లెర్నింగ్ లేదా సెల్ఫ్ లెర్నింగ్ అంటే.. ఏదైనా ఒక అంశం గురించి క్లాస్ రూంలో బోధిస్తున్నప్పుడు సరైన ప్రశ్న అడగడం లేదా అందుబాటులో ఉన్న సమాచారంలో సరైన అంశాన్ని గుర్తించడమే. ఇప్పటికీ చాలా మంది విద్యార్థులు నిర్దిష్టంగా ఒక అంశాన్ని క్లాస్ రూంలో వినకపోవడం వల్ల సందేహాలు నివృత్తి చేసుకోలేకపోతున్నారు. ఇది అంతిమంగా వారి కెరీర్‌పై ప్రభావం చూపుతోంది.

ఉద్యోగార్థులు అకడమిక్స్‌తోపాటు దృష్టి సారించాల్సిన అంశాలేవి?

ప్రస్తుతం వ్యాపార రంగం విభిన్న నైపుణ్యాలున్న స్పెషలిస్ట్‌ల కోసం అన్వేషిస్తోంది. కాబట్టి విద్యార్థులు తమ ఆసక్తులను విస్తృతం చేసుకోవాలి. ఎంచుకున్న స్పెషలైజేషన్ లేదా ప్రోగ్రామ్‌కే పరిమితం కాకుండా విభిన్న డిసిప్లెన్స్ అభ్యసించాలి. ప్రతి ఏటా కొత్త నైపుణ్యాలు పొందేలా తమను తాము మలచుకోవాలి. అంతేకాకుండా కెరీర్‌లో ప్రతి దశలోనూ మంచి మెంటార్స్ ఉండేలా చూసుకోవాలి. ఫలితంగా సుదీర్ఘ కాలం సుస్థిరత లభిస్తుంది.

విద్యార్థులు కొంచెం ప్రతికూల పరిస్థితులు ఎదురైనా కుంగుబాటుకు గురవుతున్నారు? దీనికి మీరు సూచించే పరిష్కారం?

యువత ఆసక్తిని పెంచుకోవడంతోపాటు.. శరవేగంగా మారుతున్న పరిస్థితులు, అవసరాలకు అనుగుణంగా నైపుణ్యాలు పెంచుకోవాలి. ఇక ఉద్యోగం, కెరీర్ ఎంపికలో తమ బలాలు, బలహీనతలు గుర్తించి తమ సామర్థ్యాలకు సరితూగే సంస్థలు/ఉద్యోగం పొందేందుకు కృషి చేయాలి. ఒక అవకాశం చేజారినా నిరుత్సాహం చెందకూడదు. అది ఎందుకు చేజారిందనే ఆత్మవిశ్లేషణ చేసుకుని ఆ సమస్య పునరావృతం కాకుండా చూసుకుంటే అంతా సవ్యంగా సాగుతుంది.

యువత మానసికంగా దృఢంగా ఉండటానికి ఏ లక్షణాలను అలవర్చుకోవాలి?

విద్యార్థులు ఐక్యూ లెవల్స్‌ను పెంచుకోవడంతోపాటు.. ఎమోషనల్ కోషియంట్ - ఈక్యూ (భావోద్వేగ ప్రజ్ఞ) లెవల్స్‌ను పెంచుకునేలా కృషి చేయాలి. ముఖ్యంగా పోటీ ప్రపంచంలో.. కెరీర్ లక్ష్యాలు చేరుకునే క్రమంలో.. విధుల్లో ఉన్నత స్థానాలు అధిగమించే క్రమంలో మానసిక ఉద్విగ్నతలను సమతూకంలో ఉంచుకోవడం ఎంతో ముఖ్యం. దీనికి ప్రధాన సాధనం ఈక్యూ. కెరీర్‌లో విజయాలు సాధించాలంటే ఎమోషనల్ కోషియంట్‌దే ప్రధాన పాత్ర అని పలు సందర్భాల్లో రుజువైందని తెలుసుకోవాలి.

ప్రస్తుత జాబ్‌మార్కెట్‌కు అనుగుణంగా కరిక్యులం ఉందా?

ప్రస్తుత పరిస్థితుల్లో ఇండస్ట్రీ కార్యకలాపాలు ఆరేడు నెలలకోసారి.. కొత్త పుంతల్లో వెళుతున్నాయి. దీనికి అనుగుణంగా క్లాస్ రూంలో బోధన కుదరట్లేదు. కాబట్టి ఇంజనీరింగ్, టెక్నాలజీ, మేనేజ్‌మెంట్ తదితర ప్రొఫెషనల్ ప్రోగ్రామ్స్‌లో కరిక్యులం మార్పులు చేయాలి. పూర్తి స్థాయిలో ఇది క్లిష్టమైతే ఇండస్ట్రీ వర్గాల భాగస్వామ్యంతో క్లాస్ రూమ్ టీచింగ్ ఏర్పాట్లు చేయాలి. విద్యార్థులకు ఇండస్ట్రీ వాస్తవ పరిస్థితులపై అవగాహనతోపాటు.. రియల్‌టైమ్ నైపుణ్యాలు పెంచుకునే అవకాశం ఏర్పడుతుంది.

నియామక పద్ధతుల్లోని మార్పులపై మీ అభిప్రాయం ఏంటి?

ప్రస్తుతం లేటెస్ట్ టెక్నాలజీలకు అనుగుణంగా.. వాటిలో పట్టు ఉన్న వారిని గుర్తించడం, హైరింగ్ చేసుకోవడం హెచ్‌ఆర్ నిపుణులకు కూడా కష్టంగానే మారుతోంది. ఇదే కారణంగా ఇంటర్వ్యూలలో టెక్నికల్ రౌండ్స్ క్రమేణా పెరుగుతున్నాయి. టెక్నికల్ టీమ్ మదింపు ఆధారంగా హెచ్‌ఆర్ టీమ్ ఆఫర్స్ ఖరారు చేస్తున్నాయి. అయితే ఈ విషయంలోనూ ఏఐ ప్రమేయాన్ని మనం చూడొచ్చు. ఇప్పటికే విదేశాల్లో ఏఐ ఆధారిత ఇంటర్వ్యూలు జరుగుతున్నాయి మన దేశంలోనూ త్వరలోనే ఇది కార్యరూపం దాల్చే అవకాశం ఉంది. దీన్ని దృష్టిలో పెట్టుకుని విద్యార్థులు, జాబ్ సీకర్స్ ఏఐ ఆధారిత ఇంటర్వ్యూల సరళిపై ఇప్పటి నుంచే అవగాహన ఏర్పరచుకోవాలి.

ఏఐ కారణంగా ఫ్రెషర్స్‌కు అవకాశాలు తగ్గుతాయా?

ఏఐ విప్లవం నేపథ్యంలో ఫ్రెషర్స్ నియామకాలు తక్కువగా ఉంటాయి.. క్యాంపస్ డ్రైవ్స్ ఉండవు అనే మాటను అంగీకరించను. ఎందుకంటే.. కంపెనీలకు ఫ్రెష్ మైండ్స్ దొరికేది క్యాంపస్‌లలోనే. ఫ్రెషర్స్‌ను రిక్రూట్ చేసుకుంటే తమ ప్రణాళికలు, తమ కార్యకలాపాలకు అనుగుణంగా తీర్చిదిద్దుకోవచ్చనే భావన ఇప్పటికీ కార్పొరేట్ వర్గాల్లో సజీవంగా ఉంది. అందువల్ల విద్యార్థులు క్యాంపస్ డ్రైవ్స్‌లో రాణించేలా.. లేటెస్ట్ టెక్నాలజీస్, మార్పులపై అవగాహన ఏర్పరచుకుని.. క్యాంపస్ ఇంటర్వ్యూలకు సన్నద్ధం కావాలి. మరోవైపు విద్యార్థులు క్లాస్‌లో టాపర్స్‌తో పోల్చుకోకుండా తమకున్న టాలెంట్‌కు సరితూగే సంస్థలను ఎంపిక చేసుకోవాలి. అప్పుడు కెరీర్‌లో నిరాశకు గురికాకుండా.. తప్పనిసరిగా సక్సెస్ అవుతారు.

Edited, Printed, Published & Owned by CH.RAM REDDY Published from CRR publications, D.No.1-144/1, Near Apple Hospital Mothinagar, Balanagar Mandal, Ranga Reddy Dist.Telangana State and printed at Gayatri Printers, near Apple Hospital Mothinagar, Balanagar Mandal, Rangareddy Dist,Telangana state.RNI NO:APBIL/2013/50718 Editor CH.RAM REDDY EMAIL: Localguide9999@gmail.com eb:www.localguidenews.com,contact:8977761499\